# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, డిసెంబరు 16, 2005

12 వ శా. స. V స. వాల్యూం -- IX నంబరు --5

శక సంవత్సరము - 1927, అగ్రహాయణం - 25

## FRIDAY, THE 16th DECEMBER, 2005

**12 L.A. V S. VOL-- IX No. - 5**

25 **- Agrahayan , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీమతి కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. అశోక్‌రావు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)

## ( ఐదవ సమావేశము : పదకొండవరోజు )

## శుక్రవారము, డిసెంబరు 16, 2005

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. సభా కార్యక్రమము
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
4. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
5. ప్రభుత్వ బిల్లు

    2005, ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ, క్రమబద్ధీకరణ) (సవరణ )బిల్లు

(ప్రతిపాదించబడినది)

6. సభా కార్యక్రమము

7. 74వ నియమము క్రింద అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల అంశం

చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం, కాశిపెంట్ల గ్రామంలో హెరిటేజ్‌ఫుడ్స్ కాలుష్యం వల్ల జరిగిన మరణాల గురించి

8. ప్రకటన

---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Today, I have received six adjournment motion notices. The adjournment motion notice given by Sri K. Kala Venkata Rao and others regarding non-conducting of D.S.C., in particular and also non-filling up of vacancies in the state has been disallowed. The adjournment motion notice given by Dr. G. Vijaya Rama Rao and others regarding violatiion of Presidential Order and Six Point Formula has been disallowed. The third adjournment motion notice given by Sri Nomula Narasimhaiah and others regarding agitation among the ryots dependent on ground water due to failure of electric transformers on account of over load in the upland areas of the state has also been disallowed. The adjournment motion notice given by Sri Chada Venkat Reddy and others regarding agitation among the ryots dependent on ground water due to failure of electric transformers on account of over load in the upland areas of the state has been disallowed. The adjournment motion notice given

by Sri G. Kishan Reddy regarding the steps to be taken for immediate submission of the enquiry report on alienation of endowment lands worth crores of rupees has been disallowed. The adjournment motion notice given by Sri Komireddi Ramulu regarding providing free treatment to poor heart patients and also revamping R.M.P. and P.M.P., Doctors for rural health care has also been disallowed.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు, సి. పి. ఐ. పార్టీ సభ్యులు, సి. పి. ఎం. పార్టీ సభ్యులు మరియు తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి నినాదాలు రాసివున్న ప్లకార్డులను తమ చేతపట్టి సభలో ప్రదర్శించారు.)

The agenda for the day is too exhaustive. I request the Members to cooperate.

(INTERRUPTIONS FROM DR. G. VIJAYARAMA RAO)

The issue raised by you is already listed in today's agenda. You may take it up when it comes up for discussion.

DR. G. VIJAYARAMA RAO (Station Ghanpur): But it will not come up for discussion.

MR. SPEAKER: Since your subject is listed in the agenda, we will take it up for discussion.

(INTERRUPTIONS FROM SRI NOMULA NARASIMHAIAH)

You can meet the concerned Minister and sort out the issue.

(INTERRUPTIONS)

You cooperate with the Chair so that it will come up for discussion. I gave you couple of options, you can utilise them.

DR. G. VIJAYARAMA RAO: There is no possibility of utilizing those options.

MR. SPEAKER: (Addressing Sri E. Dayakar Rao) You give me notice under different rule and I will look into it.

(INTERRUPTIONS)

Every thing is important. Today, is the last day of the week, please cooperate. We have to complete the listed agenda. ఈ రోజు అజెండా ఎక్కువగా వుంది. దానిని పూర్తి చేసుకోవాలి కాబట్టిYou will have to cooperate. కాబట్టి మీరందరూ సహకరిస్తేనే ఈ రోజు అజెండా పూర్తి చేయగలుగుతాము. కాబట్టి అందరూ కో ఆపరేట్ చేయాలని కోరుతున్నాను.Today, we have non-official business also. In addition, we have short discussion

also. కాబట్టి మీరందరూ సహకరిస్తేనే ఇవన్నీ పూర్తవుతాయి. దయచేసి అందరూ సహకరించండి ఈ రోజు అజెండా పూర్తి చేసుకుందాము. Otherwise you will be losing the time. Please resume your seats.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): సార్ ట్రాన్స్‌కో వాళ్లు మార్వాడీల్లాగా వ్యవహరిస్తున్నారు. వాళ్లను కట్టడి చేయాల్సిన అవసరముంది సార్.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): ట్రాన్స్‌కో వాళ్ల నిర్వాకం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సార్. వాళ్ల విషయంలో తగిన చర్య తీసుకొమ్మని ప్రభుత్వానికి చెప్పండి.

మిస్టర్ స్పీకర్: ఇది చిన్న సమస్య మినిస్టర్ గారితో మాట్లాడి సార్టవుట్ చేసుకోవచ్చు. కావాలంటే I will tell the Minister and arrange a meeting.

(At this stage, the Hon'ble Members belonging to C.P.I. (M) AND C.P.I., resumed their seats)

(INTERRUPTIONS FROM DR. G. VIJAYARAMA RAO)

The matter is already listed in today's agenda. Yesterday, I have suggested you. According to that it will come up for discussion. మీరంతా సహకరిస్తే అది ఈ రోజు చర్చకు వస్తుంది.
Now, please take your seats.

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBERS BELONGING TO T.D.P.)

Dayakar Rao garu, you give me notice under different rule, I will examine it. మీరు డిఫరెంట్ రూల్ క్రింద నోటీస్ ఇస్తే ఎగ్జామిన్ చేస్తాను.

(INTERRUPTIONS)

We have already lost ten minutes. Now, nothing more on this.

DR. G. VIJAYARAMA RAO: We do not waste the time of the House. We were not the party in wasting the time.

MR. SPEAKER: It is already listed in today's agenda. What more do you want?
ఉ.8.40

మిస్టర్ స్పీకర్: మీరు అడుగుతున్న ఇష్యూ ఈ రోజు ఎజెండాలో ఉంది.

డా. విజయరామారావు: చర్చకు రాకుండా ఎజెండాలో ఉంది. దీనిని ప్రధానంగా చర్చకు తీసుకుంటే తప్పు రాదు.

మిస్టర్ స్పీకర్:ఇలా సమయం అంతా వృధా చేస్తే ఎప్పటికీ రాదు. Dayakar Rao garu, you give me notice, I will examine it. ఏ విధంగా చర్చకు రావాలో నేను చెబుతాను. ప్లీజ్ టేక్ యువర్ సీట్ నౌ. ఈ రోజు క్వశ్చన్ అవర్‌లో మొదటి ప్రశ్న మీదే ఉంది. ఎజెండా ఇంపార్టెంట్ కాదా? రెండింటిలో ఏది ముఖ్యం .

శ్రీ ఇ.దయాకర్ రావు (వర్ధన్నపేట): ఎన్ని ఉద్యోగాలో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: ఏ రూల్ కింద రావాలో చెబుతాను నన్ను కలవండి.

DR. G. VIJAYARAMA RAO: Unless you treat our issue as an urgent matter, it will not come up for discussion.

MR. SPEAKER: Because of its importance, I have included the subject matter in the agenda. దీనిని సీరియస్ ఇష్యూగా టేకప్ చేయాలని అన్నారు. ఆ విధంగా టేకప్ చేసి ఎజండాలో పెట్టాము. ఎజెండా షుడ్ బి కంప్లీటెడ్. ఈ విధంగా మాట్లాడితే ఎలా అవుతుంది.

DR. G. VIJAYARAMA RAO: Our item is listed at the end of the agenda and it may not come up for discussion during this entire session.

MR. SPEAKER: I will clear your apprehensions. The subjects listed in the agenda will have to be completed. ఆ విధంగా ఉండదు. డిస్కస్ చేయడానికే కదా, ఎజెండాలో లిస్ట్ చేస్తాము. మీరు లేవనెత్తిన ఇష్యూను ఎలా టేకప్ చేయాలో I have given you options.

శ్రీ ఇ. దయాకర్ రావు: మీరు హామీ ఇవ్వండి కూర్చుంటాము.

మిస్టర్ స్పీకర్: మీరు నా ఛాంబర్సులో కలవండి. I will find a way out. ఏ రూలు కింద, ఏ ప్రొవిజన్ కింద ఎప్పుడు టేకప్ అవుతుందో చెబుతాను.

(టిడిపి సభ్యులు తమ తమ సీట్లలో కూర్చున్నారు.)

డా.విజయ రామారావు: శీతాకాల సమావేశాలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అయినా, అందరికీ సంబంధించిన అంశం అయినా ఈ సమావేశాల సందర్భంగా మా అంశం చర్చకు వచ్చేలా లేదు. దీనిని అత్యవసర సమస్యగా, సీరియస్ ఇష్యూగా ట్రీట్ చేయకపోవడం వల్ల మా అంశం ఎజెండాలో చివరికి పెట్టారు.

మిస్టర్ స్పీకర్: రెండు, మూడు ఇష్యూస్ ఎజెండాలో ఉన్నాయి. ప్రశ్నోత్తరాలున్నాయి. మీరు చెప్పిన అంశం ఎజెండాలో ఉంది. Kindly cooperate with the Chair, it will come up for discussion. We cannot afford to lose time like this.

డా.విజయ రామారావు: క్వశ్చన్ అవర్ తరువాత ఇది పెట్టండి.

మిస్టర్ స్పీకర్: రూల్సు, ప్రొసిజర్స్ బిఎసిలో నిర్ణయం చేశాము . We are going as per the rules, procedures and also as per the B.A.C., decision.

DR. G. VIJAYARAMA RAO: There is no scope at all to discuss this issue during the entire sessions.

MR. SPEAKER: I have given you couple of options.

DR. G. VIJAYARAMA RAO: We have used all the options and today is the last day of the week.

మిస్టర్ స్పీకర్‌ః మీకు నిన్న కూడా చెప్పాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్)ః వన్ సబ్‌మిషన్ స్పీకర్ సర్............

MR. SPEAKER: I don't allow any submissions. క్వశ్చన్ అవర్ అయిన తరువాత -- you meet me in my chambers.

DR. G. VIJAYARAMA RAO: Unless and until you treat the issue as an important one, it will not come up for discussion during this entire session.

MR. SPEAKER: Once the adjournment motion has been disallowed, nothing will go on record. కాదండీ, మీరు వినండి. I made it very clear. మీరు నిన్న నన్ను ఆఫీసులో కలిసినప్పుడు చెప్పాను. It is the responsibility of every one to ensure that the agenda is completed. ప్రతి ఎజెండాలో ప్రతి ఒక అంశానికి కొంత సమయం ఉంటుంది. మీరు సమయం వృథా చేస్తే ఎలా వస్తుంది. Each party has their own priority. ఫిక్స్ చేసుకొని వెళ్లాలి. We have an option of taking it up.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాదు)ః ఈ సెషన్‌లో మా ఇష్యూ ఒక్కటి కూడా రావడం లేదు.
ఉ. 8.50

మిస్టర్ స్పీకర్ః సమయం పాటించాలి. క్వశ్చన్ అవర్‌లో మీ ప్రశ్న ఉంది. There are two issues. ఎనిమిది అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. If everybody come and want to raise their issue, what can I do? మాకు సమయం రావడం లేదంటే ఎలా వస్తుంది? The House has to be conducted in accordance with the norms and procedures.

డా.విజయ రామారావుః పెద్ద పార్టీ ఇది. ఏ నిబంధన క్రింద, దేని కింద మా ఇష్యూ కవర్ కాకపోతే మేమున్నది ఎందుకు?

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్‌లో మీ ఇష్యూ ఉంది. ప్రతి రోజు 10 నిమిషాలు హౌస్‌ను స్టాల్ చేస్తున్నారు. ఈ రోజు వరకు 20 నిమిషాలు అయిపోయింది. ఐ హావ్ టోల్డ్ యు . మీరు లేవనెత్తిన అంశం ఎజెండాలో ఉందని చెప్పాను. I have already told you. I once again reiterate it. You meet me in my chambers, I will find a way out.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, నాకు ప్రైమరీ స్కూల్ రోజులు గుర్తుకు వస్తున్నాయి. బెంచి మీద నిలబెట్టడం, కూర్చో బెట్టడం గుర్తుకు వస్తుంది. నేను మా త్రం తప్పు చేయలేదు.

డా.విజయ రామారావుః మీరు మాకు చెబుతున్నారు. కాని ఎజెండాలో రావడం లేదు. మాది ఒక్క అంశం కూడా రాకుంటే ఎలా?

DR. G. VIJAYARAMA RAO: Every day we are meeting you in your chambers and you have also assured us.

మిస్టర్ స్పీకర్: ప్రతి రోజు 10, 15 నిమిషాలు ఇలా చేస్తుంటే ఎలా వస్తుంది. What can I do? This is not proper.

శ్రీ కె. లింగయ్య (నేరేళ్ల ): అధ్యక్షా, మొన్న కూడా మీట్ మి ఇన్ ది ఛాంబర్ అన్నారు. ఆ రోజు చెప్పారు ఇప్పటి వరకు రాలేదు.

DR. G. VIJAYARAMA RAO: Every day the Ruling Party and Opposition Parties are wasting the time of the House.

MR. SPEAKER: We have already 20 minutes lost. This is not proper. Everybody has to be serious about Question Hour. Every day we are losing time. టైమ్ వేస్ట్ అయింది మాకు సమయం ఇవ్వాలంటే ఎలా? This is not proper.

శ్రీ పి. శశిధర్ రెడ్డి: ఫస్టు 610 జి.ఒ. తీసుకుంటామంటే కూర్చుంటాము.

MR. SPEAKER: I have already suggested to Dr. Vijayarama Rao. I have already come to your rescue in the form of suggestion. I have already suggested.

DR. G. VIJAYARAMA RAO: If that is correct, it would have appeared in the Agenda as a first item.

MR. SPEAKER: You are a senior Legislator. మొదలు మాదే తీసుకోవాలంటే ఎలా?

DR. G. VIJAYARAMA RAO: On your advice only we have been waiting all these days.

MR. SPEAKER: It will come as per Agenda. అది ఆ విధంగా జరిగింది. రెండు ఆప్షన్స్ ఇచ్చాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి: ఇది చాలా ఇంపార్టెంట్ సర్..

మిస్టర్ స్పీకర్: ఈ ఇష్యూ టేకప్ చేస్తాము. ఈ రోజు రాకపోయినా రేపు ఏ విధంగా చేయాలో మీకు చెప్పాను.

శ్రీ కె. లింగయ్య: అసెంబ్లీ మంగళవారం అయిపోతుంది. బుధవారం టేకప్ చేస్తారా?

మిస్టర్ స్పీకర్: డెయిలీ ఒక పొలిటికల్ పార్టీ హౌస్‌ను స్టాల్ చేస్తే ఎలా?

(INTERRUPTIONS)

You have to take seats. This is not proper. I have already suggested. I gave you options. Please co-operate. You come with all your Party Members. I will explain to you.

(INTERRUPTIONS)

MR. SPEAKER: After Question Hour, you meet me in my Chambers. క్వశ్చన్ అవర్ కానివ్వండి. క్వశ్చన్ అవర్ తరువాత నా ఛాంబర్సులో కలవండి.

## సభా కార్యక్రమము

/ఈ దశలో టిఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు./

మిస్టర్ స్పీకర్ః మీరు ఈ విధంగా ప్రవర్తించడం మంచిది కాదు. When the matter is already listed in the Agendy, as a responsible Political Party you should not have behaved like this.

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 08.55 AM)

## ( సభ తిరిగి ఉదయం 9. 08 గం.లకు సమావేశమైనది.)
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

**( స్పీకరు పోడియం వద్ద టి.ఆర్.ఎస్. పక్షాలకు చెందిన గౌరవ సభ్యులు ఉన్నారు)**

### సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్: ఈ ఇష్యూని under .......

డా.జి . విజయరామరావు: మా అంశాలను మీరు టేకప్ చేస్తారా లేదా?

MR. SPEAKER: My advice .....

డా.జి . విజయరామరావు: ఈ సమావేశాలో మా ఇష్యూ చర్చకు వచ్చే అవకాశం లేనట్లు అనిపిస్తుంది.

మిస్టర్ స్పీకర్: మీరు లెవనెత్తిన ఇష్యూ ఈరోజు ఎజెండాలో ఫిక్స్ అయి ఉంది. ఈరోజు రాకపోయినా మండే డెఫినెట్‌గా టేకప్ చేద్దాము. I will try to ensure that it will come up.

Dr. G. VIJAYARAMA RAO: If you seriously assure us we will yield. Otherwise if you make a casual promise, it will not come up.

Mr. SPEAKER: You should also make a serious effort to see that the Agenda is completed. I will try to see that the Agenda is finished today. If we are not able to finish Agenda today, I will see that it is taken up on Monday.

I request the Hon'ble Members to take their seats.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ సభ్యులు తమతమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

ఉ.9.10

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
### దేవాదుల ప్రాజెక్టు మొదటి దశ

ప్రశ్న . నెం . 91(4290)

సర్వశ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్), ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట), వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), ఎస్. మారుతి (చొప్పదండి)– గౌ.భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ)రెండు సంవత్సరాలలో దేవాదుల ప్రాజెక్టు మొదటి దశ పని పూర్తవుతుందని ప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమేనా?
(ఆ) సదరు ప్రాజెక్టు కింద మొత్తం ఎన్ని ఎకరాల ఆయకట్టు ఉంది, వర్తించే ప్రాంతాలు ఏవి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య ):**

(అ) అవునండీ.
(ఆ)మొత్తం 6.47 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రాంతం వారీగా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

| | |
|---|---|
| 1. వరంగల్ జిల్లా | 4,44,512 ఎకరాలు |
| 2. కరీంనగర్ జిల్లా | 14,833 ఎకరాలు |
| 3. నల్గొండ జిల్లా | 1,40,458 ఎకరాలు |
| 4. మెదక్ జిల్లా | 36,197 ఎకరాలు |
| | 6,47,000 ఎకరాలు లేదా 6.47 లక్షల ఎకరాలు |

Mr.Speaker : We have already lost 15 minutes today in the form of Adjournment Motions.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్‌సార్, నాలుగు జిల్లాలకు బెనిఫట్ అయ్యే ప్రాజెక్టు ఇది. మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టు వర్క్స్ కూడా స్టార్ట్ చేయడం జరిగింది. వారు వచ్చిన తరువాత కూడా దానిని కంటిన్యూ చేసి, రెండు సంవత్సరాల లోపల పూర్తి చేసే ప్రాజెక్టుల లిస్టులో దానిని పెట్టారు. కాని ఈ ప్రాజెక్టు పనుల ప్రోగ్రెస్‌ను ఒకసారి చూస్తే, ఇంతవరకు 35 శాతం పనులు కూడా జరగలేదు. 135 కి.మీ. పైప్‌లైన్ల లేయింగ్ జరగవలసి ఉండగా, 53 కి.మీ. కూడా సరిగా జరగలేదు. అదే విధంగా పనులు లోపభూయిష్టంగా జరుగుతున్నాయంటూ నాణ్యత విషయంలో అనేక ఆరోపణలు వస్తున్నాయి. పైప్‌లైన్లను కూడా సరిగా టెస్టు చేయకుండా వేస్తున్నారని పత్రికల్లోనూ , అదే విధంగా ముఖ్యమంత్రిగారి పర్యటన సందర్భంగా కూడా ప్రస్తావనకు వచ్చింది. అదే విధంగా మినిస్టర్‌గారిని అడుగుతున్నాను--50 టిఎంసిల నీటిని అందించే విధంగా మొదట్లో దీనిని ప్లాన్ చేయడం జరిగింది. ఆ విధంగా ఫేజ్ 1, ఫేజ్ 2 తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఇప్పుడు ఫేజ్ 1 వర్క్స్ మాత్రమే జరుపుతున్నారు. ఫేజ్ 2 వర్క్స్‌ను మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఫేజ్ 1, ఫేజ్2 మొత్తం కలుపుకుని పదుకొండున్నర టిఎంసిలకే నీటిని కుదిస్తున్నారు. ఆ విధంగా 50 టిఎంసిల నీటిని మీరు కుదించడం జరుగుతున్నది. ఒరిజినల్ కన్సీవ్ చేసినట్లుగా 50 టిఎంసిల కంటే ఎందుకు కుదిస్తున్నారు? అక్కడ నీరు పుష్కలంగా ఉంది. మరో 50 టిఎంసిల నీటిని కూడా తీసుకునే అవకాశం ఉంది. అంటే 100 టిఎంసిల నీటిని తీసుకునే లొకేషన్ అది. కాబట్టి 50 టిఎంసిల నీటిని తీసుకోవడానికి మీరు కన్‌ఫైన్ అయి ఉన్నారా? తగ్గిస్తే ఏ కారణం చేత తగ్గిస్తున్నారు? జరుగుతున్న పనుల్లో కూడా నాణ్యత విషయమై ఆరోపణలున్నాయి. టైమ్ లేదు కాబట్టి నేను ఆ డిటేల్స్‌లోకి పోవడం లెదు. టెక్నికల్ డిటేల్స్ చాలా అందులో ఉన్నాయి. వాటి మీద ఏమి చర్యలు తీసుకుంటునారు? ప్రాజెక్టును అనుకున్న విధంగా as it is గా రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేయడానికి మీరు ఇంకా ఏమి చర్యలు తీసుకోబుతున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాల ప్రాజెక్టుల లిస్టులో one of the eight గా దీనిని నిర్మిస్తున్నాము. వచ్చే జూలై నాటికి నీరు అందివ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాము. ఇందులో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. ఇది 18 మాసాల కాలంలో పూర్తి చేయవలసిన ప్రాజెక్టు. కాని మరో సంవత్సరం అగ్రిమెంటును పొడిగించుకోవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఏర్పడింది. 2001 జూన్ 16వ తేదీన దీనికి ఫౌండేషన్ స్టోన్ వేశారు. కాని దీనికి by that time tenders were called. 2004, జూన్ 8 నాటికే అగ్రిమెంట్లు అయిపోయాయి. అప్పటి నుండి 7-7-2005 కల్లా పూర్తి కావలసి ఉంది అధ్యక్షా. ఫౌండేషన్ వేసిన నాటి నుండి, అగ్రిమెంట్ కుదుర్చుకుని, వర్క్స్ స్టార్ట్ అయ్యేసరికే మూడున్నర సంవత్సరాలయిపోయింది. సరే ఏది ఏమైనా, ఆ తరువాత తీసుకున్నాము. ఇందులో రిజర్వు ఫారెస్టు క్లియరెన్స్ రావడంలో కొంత ఆలస్యం జరిగింది. అయినా ఇప్పటికే 54 కి.మీ. పని పూర్తయి, పైప్‌లైన్స్ తయారయి రెడీగా ఉన్నాయి. ఈ మధ్యనే ప్రాజెక్టుకు కావలసిన అన్ని క్లియరెన్సులు వచ్చాయి. ఇప్పుడు పనులు మరో రెండు మూడు నెలల్లో చాలా వేగవంతంగా జరుగుతాయి. నెలకు దాదాపు 12 నుండి 15 కి.మీ. పొడవు గల పైపులైన్ వేయడానికి ఆస్కారం ఏర్పడింది. భూసేకరణ విషయంలో కూడా ప్రభుత్వ, ప్రభుత్వేతర భూముల సేకరణ,ఫారెస్టు భూముల సేకరణలో ఏర్పడిన వివాదాల వల్ల కొంత ఆలస్యం జరిగింది. అవన్నీ సార్టవుట్ అయ్యాయి. వచ్చే జూలై నాటికి నీటిని విడుదల చేసే అవకాశం తప్పనిసరిగా ఉంది. We are committed for that. We are working towards that end.

తరువాత సెకండ్ ఫేజ్ గురించి అడిగారు. సెకండ్ ఫేజ్ వర్క్స్ కూడా ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. 4-4-2005వ తేదీన అగ్రిమెంట్ అయింది. 30-10-2007 నాటికి ఈ పని పూర్తి చేయడానికి ఒప్పందాలు ఏర్పరచుకున్నాము. ఇప్పటికే అదనంగా రెండు పైపుల తయారీ ఫ్యాక్టరీలు నష్కల్, జనగామలో ప్రారంభమయ్యాయి. నేను ఆ సైట్స్ కూడా చూశాను. వారితో చర్చించి, పైపుల నిర్మాణాన్ని కూడా నేను సమీక్షించాను. తరువాత క్వాలిటీ విషయమై వారు చెప్పారు. క్వాలిటీ విషయంలో ఐఎస్ఐ ఇంటర్‌ప్రిటేషన్ ఇచ్చిన తరువాత, a group of Chief Engineersతో ఒక కమిటీ వేసి, దానిని స్ట్రీమ్‌లైన్ చేశాము. ఇప్పుడు క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా, నాణ్యతా విషయంలో ఎలాంటి అడ్డు రాకుండా ఒప్పందాల మేరకు పనులు చేయమని ఆదేశాలిచ్చాము. అదే విధంగా 50 టిఎంసిలు అని వారు చెపుతున్నారు. గోదావరి నీటిని దేవాదుల దగ్గర ఏ రకంగా తీసుకోవాలనే విషయాన్ని అధ్యయనం చేయడానికి ప్రభుత్వ సంస్థ అయినా వ్యాప్‌కోస్ అనే సంస్థకు అధ్యయనం కొరకు ఇచ్చాము. వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం 50 టిఎంసిలు కాకుండా 34 టిఎంసిల నీటిని మాత్రమే తీసుకునే విధంగా ఆ అధ్యయన రిపోర్టులో చెప్పడం జరిగింది. దానికనుగుణంగానే ఈ ప్రభుత్వం ఆ కార్యక్రమాలు చేస్తున్నది. 34 టిఎంసిల నీటితో 6.47 లక్షల ఎకరాలకు నీటిని అందించే విధంగా అయిదు పైపులైన్ల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం సంకల్పించింది.

శ్రీ ఇ. దయాకర్‌రావు : సార్, ఇప్పుడు మంత్రిగారు జవాబులో గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 50 టిఎంసిల నీటిని అందించాలని సంకల్పిస్తే, ఈరోజు తగ్గిస్తున్నామని వారే ఒప్పుకున్నారు. మరి నీరు లేక తగ్గిస్తున్నారా? ఏ కారణం వల్ల తగ్గిస్తున్నారు? ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన జవాబులో గతంలో టిడిపి గవర్నమెంట్ ప్రపోజ్ చేసిన ఏరియా మొత్తం అలాగే ఉంది. నాలుగు జిల్లాలకు ఈ ప్రాజెక్టును విస్తరింప చేస్తున్నట్లు, జిల్లాల వారీగా డిటేల్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఏరియా తగ్గించలేదని చెపుతున్నారు. ఏరియా తగ్గించనపుడు, 50 టిఎంసిల నీటిని ఇప్పుడు ఎందుకు తగ్గిస్తున్నారు? నీటిని తగ్గిస్తున్నప్పుడు ఏరియా కూడా తగ్గాలి కదా ! కాబట్టి దేని వల్ల నీటిని తగ్గిస్తున్నారు?

ఇంకొక విషయం అధ్యక్షా, ఆ రోజున మేము 1800 కోట్ల రూ.లతో ఎస్టిమేట్ వేస్తే, చాలా ఎక్కువ వేశారని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ విమర్శించింది. ఏ కంట్రాక్టరుతో కుమ్మక్కు అయ్యారని లేవదీశారు. అయితే ఈరోజున ఆ 1800 కోట్ల ఎస్టిమేట్‌ను 4000 కోట్లకు, 6000 కోట్ల రూ.లకు పెంచే ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. ఈ విధంగా చేయడం వల్ల మరి ఏ కంట్రాక్టరుకు లాభం జరుగుతుంది? ఎవరికి లాభం జరుగుతుంటో మంత్రిగారు దయచేసి చెప్పాలి.

మరొక విషయం అధ్యక్షా, మేము గతంలో ఆరు పైపులైన్ల కొరకు ప్రారంభోత్సవం చేయడమయింది. ఆ విధంగానే టెండర్లు పిలవడం జరిగింది. దానిని ఇప్పుడు 5 పైపులైన్లకు తగ్గించారు. ఆ విధంగా తగ్గిస్తే, ఎస్టిమేట్ కాస్ట్ కూడా తగ్గాలి కదా ! తెలంగాణాలో కరవుకు గురయ్యే కరీంనగర్, వరంగల్, మెదక్, నల్గొండ జిల్లాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు ఇది. అటువంటి ప్రాంతాలకు అందించే నీటిని తగ్గిస్తున్నారు. ముఖ్యంగా వరంగల్ జిల్లాకు సంబంధించి చేర్యాల, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట నియోజకవర్గాలకు ఉపయోగపడే ప్రాజెక్టు ఇది. నీటి పరిమాణాన్ని తగ్గించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నప్పుడు, ప్రాజెక్టు మొత్తం కుంటుపడే పరిస్థితి వస్తుంది. దయచేసి నీటిని ఎందుకు తగ్గిస్తున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.
ఉ. 9.20

శ్రీ వి. నరేందర్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణా జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి దేవాదుల ప్రాజెక్టును ప్లాన్ చేయడం జరిగింది. వాస్తవంగా దీనికి యాభై టి.యం.సిలు అలకేట్ చేయడం జరిగింది. ఫస్ట్ ఫేజ్‌కి, సెకెండ్ ఫేజ్‌కి రెండింటికి పన్నెండున్నర టి.యం.సిలు ప్లాన్ చేయడం జరిగింది. ఆరు లక్షల నలభై వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే పరిస్థితులలో ఉన్నప్పుడు ఈ పన్నెండున్న టి.యం.సిలు ఏ విధంగా సాధ్యం అవుతుంది? రెండవది మేజర్‌గా గంగారం దగ్గర 115 టి.యం.సిల అవైలబిలిటీ ఉంది. ఇంకొక లింక్ కూడా ఉంది. వరంగల్, నల్గొండ జిల్లాలకు సంబంధించి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజ్.2 క్రింద ఉన్న ఆయకట్టు స్థిరీకరించడానికి దేవాదుల లోపల అడిషనల్ పైప్‌లైన్స్ వేస్తే నల్గొండ, వరంగల్ జిల్లాలలో క్రింద ఉన్న ఏడు లక్షల ఆయకట్టు స్థిరీకరించడానికి అవకాశం ఉంటుది. వాటర్ అవైలబిలిటీ గంగారం దగ్గర ఉంది. పైప్‌లైన్ల పనులు, 2 ఇయర్స్ అని వన్ అండ్ హాఫ్‌లో చేసారు. 30 శాతం వర్క్స్ కూడా జరగలేదు. ఆ వర్క్స్‌లో నాణ్యత లోపించిందని అందరూ అంటున్నారు. మేజర్‌గా ఈ 5 పైప్‌లైన్స్ కంప్లీట్ చేసుకోవడంతోపాటు ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్.2 ని కాపాడడానికి ఇంకా అడిషనల్ పైప్‌లైన్స్ వేసి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలవను, కాకతీయ కెనాల్ లోకి కలపాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

డా.కె.నగేష్ (ఆలేరు):: అధ్యక్షా, ఈ ప్రాజెక్టు 18 నెలల్లో పూర్తి చేస్తామని శంఖుస్థాపన చేసారు. రిజర్వాయర్ లేకుండా 50 టి.యం.సిల నీళ్లు పంపిస్తాము, సాగునీరు అందజేస్తామని ప్లాన్ చేసారు. అదే విధంగా ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో ఒక టి.యం.సితో ఇరవై అయిదువేల ఎకరాలు ఆయకట్టుకు అందిస్తామని పెట్టారు. అదే ఆంధ్రా ఏరియాలో ఒక టి.యం.సితో 5 వేల ఎకరాలు ఆయకట్టుకు అందిస్తామని పెట్టారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులను సవరిస్తే తప్ప ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ రాదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. నల్గొండ జిల్లాలో ఆలేరు నియోజకవర్గానికి కృష్ణా, గోదావరి జలాలు వచ్చే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి గారికి లెటర్ ఇచ్చి మేము అడిగిన తరువాత దాదాపు లక్ష ఎకరాలకు ఇస్తామని హామి ఇచ్చారు. ఇందులో అధికారులు కొంత చొరవ తీసుకోవాలి. ధర్మసాగర్ నుండి స్టేషన్‌ఘన్‌పూర్ నుండి గ్రావటీ ద్వారా నీళ్లు వస్తాయి. ఆలేరుకి మాత్రం 5500 ఎకరాలకు మాత్రామే వస్తున్నాయి. దీనికి లిఫ్ట్ అవసరం లేదు. గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయి కాబట్టి ...

(మైక్ కట్ చేసారు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, దయాకర్ రావు గారు మాట్లాడుతూ, ఆరు పైప్‌లైన్స్ ప్లాన్ చేసినట్లు, యాభై టి.యం.సిలు వాళ్లు ప్లాన్ చేస్తే మేము తగ్గించినట్లు, 15 వందల కోట్లకే అంచనాలు వేస్తే మీరు చాలా పెంచారు, ఎవరి కోసం పెంచారు అని ఇలా చాలా చాలా విషయాలు అడిగారు. ఒక విషయం ఏమిటంటే, ఈ సభలో జరిగేదంతా ప్రజలు చూస్తున్నారు. అందరూ చూస్తున్నప్పుడు మనం మాట్లాడే మాటలు ఏ మేరకు నిజమో ఒకసారి ఆలోచించుకుంటే బాగుంటుంది. మేము వివాదాలలోకి పోదలచుకోలేదు. ఈ మంచి సభా సమయాన్ని, అవకాశాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. వాస్తవానికి విరుద్ధంగా ప్రశ్నలు అడిగితే మేమేమి సమాధానం చెప్పాలి? ఆరు పైప్‌లైన్స్ అంటున్నారు. ఒరిజినల్‌గా 5 పైప్‌లైన్స్. యాభై టి.యం.సిలు మేము పెంచాము, మీరు తగ్గిస్తున్నారు అంటున్నారు, ఇది ఎక్కడి న్యాయం? ఈ రిపోర్ట్ మేము చేసింది కాదు. ఇందులో 36.95

టి.యం.సిల నీళ్లు వాడుకోడానికి అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక. దీంట్లో ఇప్పటివరకు ప్లాన్‌చేసింది 36.9 టి.యం.సిలు అయితే 34.18 టి.యం.సిలకి ఇప్పుడు పైన లైన్ ద్వారా నీళ్లు తీసుకున్నాము. యాభై టి.యం.సిలు వాళ్లు ప్రపోజ్ చేసినట్లు, మేము తగ్గించినట్లు చెప్పడం ఏమి న్యాయం? అనుకునట్లుగా పెడితే ఈ రెండు టి.యం.సిలు కూడా తగ్గేది కాదు. మొదటి పైప్‌లైన్ ఏ నిర్ణయంతో రెండున్నర మీటర్లు పెట్టారో అర్థం కావడం లేదు. అదే కనుక మూడు మీటర్ల పైప్‌లైన్ అయితే 36.98 టి.యం.సిల నీళ్లు వచ్చేవి. మొదట తప్పు చేసింది వాళ్లు తరువాత దానిని మేము సరిదిద్ది మూడు మీటర్లు వేసి 34.18 టి.యం.సిల నీళ్లకు ప్రపోజ్ చేసాము. 15 వందల కోట్లతో మేము చేసామంటున్నారు, ఎక్కడుందో ఒకసారి చూపిస్తే బాగుంటుంది. ఫస్ట్ ఫేజ్ లిఫ్ట్‌కి 30.7.2003న 783 కోట్ల రూపాయలకు టెక్నికల్ శాంక్షన్ ఇస్తే 844 కోట్ల రూపాయలకు టెంటర్లు 7.8 పర్సెంట్ అధికంగా ఇచ్చి చేసారు. ఇవన్నీ సాంకేతికపరమైన విషయాలు. వారు తగ్గించి, మేము పెంచాము అనడం బాగాలేదు. రెండవది, నరేందర్ రెడ్డి గారు కూడా అదే మాట అన్నారు. It is not correct. ఇప్పుడున్న రెండు ఫేజులలో పన్నెండున్నర టి.యం.సిలు వచ్చేది వాస్తవం. మూడు పైప్‌లైన్లు పూర్తి చేసిన తరువాత మొత్తం ముప్పై నాలుగు టి.యం.సిలు వస్తాయి. అడిషనల్ పైప్‌లైన్‌తో స్టేజ్.2కి సప్లిమెంటేషన్ చెయ్యమని అంటున్నారు. ఇదేమో లిఫ్టెడ్ వాటర్. దీనిని సమగ్రంగా అధ్యయనం చెయ్యవలసిన అవసరం ఉంది. ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ఇవన్నీ ఉన్నాయి కాబట్టి దీనిని సమగ్రంగా తీసుకొని ఫేజ్.2కి నీటిసరఫరాలో అంతరాయం రాకుండా చివరి ఆయకట్టుకు కూడా ఇచ్చేవిధంగా ఒక కాంప్రిహెన్సీవ్ వ్యూ ప్రభుత్వం తీసుకుంటుంది. దానిగురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. నగేష్ గారు ఒక టి.యం.సికి ఇక్కడ ఎక్కువని, ఆంధ్రాప్రాంతంలో తక్కువని ఆలేరులో 5500 ఎకరాలకు మాత్రమే వస్తుందని అంటున్నారు. గ్రావిటీ ద్వారా ఆలేరుకు నీళ్లు వస్తున్నాయి. ప్రస్తుత అలైన్‌మెంట్ ప్రకారం ఆలేరు నియోజకవర్గంలో కేవలం 5500 ఎకరాలకు మాత్రమే వచ్చేది వాస్తవం. దీనికి అధనపు ఆయకట్టు తీసుకురావాలంటే గ్రావిటీ ద్వారా వచ్చే నీటిని మళ్లీ లిఫ్ట్ చేస్తే తప్ప సాధ్యం కాదు. దీనిని దృష్టిలో పెట్టుకొని పరిశీలన చేస్తాము, అంతకంటే ఈ సందర్భంగా చెప్పవలసిన అవసరం లేదు.

డా.జి .విజయరామారావు: అధ్యక్షా, సమాధానంలో ఈ ప్రాజెక్టు క్రింద సాగుకు రాగలిగిన ఆయకట్టు ఏరియా విస్తీర్ణం ఆరు లక్షల నలభై ఏడు వేల ఎకరాలుగా చెప్పబడింది. అక్కడ నుండి పంపు చేయగలిగిన నీటి సామర్థ్యం 34 టి.యం.సిలు అని మంత్రివర్యుల సమాధానం. 34 టి.యం.సిల నీటిని ఆరు లక్షల నలభై ఏడు వేల ఎకరాలకు ఇస్తామని చెబుతున్నారు. ఇతర రాష్ట్రాలలో ఇతర ఎత్తిపోతల పథకాల క్రింద ఒక టి.యం.సికి పదివేల ఎకరాలకు ప్రతిపాదనలు చూపించారు. ఆ లెక్క ప్రకారం శాంక్షన్ జరిగింది. అక్కడ మాత్రం 34 టి.యం.సిల నీళ్లను ఆరు లక్షల 47 వేల ఎకరాలకు ఇస్తామని, ఇక్కడ ఒక టి.యం.సి ఇరవై వేల ఎకరాలకంటే ఏమవుతుంది? సమాధానంలోనే కాంట్రడిక్షన్ ఉంది. ప్రభుత్వం ఆనాడు ఉద్యమం చూసి, దేవాదుల ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసారు. యాభై టి.యం.సిల నీళ్లను ఎత్తిపోతల పథకం ద్వారా తెలంగాణా ప్రాంతానికి ఇవ్వబోతున్నామని ప్రతిపాదించారు. బ్యారేజ్ కట్టకుండా, బ్యారేజ్ లేకుండా సహజసిద్ధమైన నీటి మడుగు నుండి 50 టి.యం.సిల నీళ్లను ఎత్తిపోయడం సాధ్యమవ్వదని ఆ రోజు చెప్పడం జరిగింది. ఒక సంస్థ అధ్యయనం చేసి 34 టి.యం.సిలకు తగ్గించింది. గోదావరి నది పైన బ్యారేజ్ కట్టకుండా సహజసిద్ధమైన మడుగు నుండి 34 టి.యం.సిల నీళ్లను ఎత్తిపోసే అవకాశం ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.9.30

శ్రీ ఇ. దయాకర్‌రావు : సార్, తెలుగుదేశం ప్రభుత్వం 50 టిఎంసిలకు ప్రపోజ్ చేయలేదు, 34 టిఎంసిలకే చేసిందని మంత్రిగారు చెపుతున్నారు. ఇప్పటి వరకు మంత్రిగారికి ఇరిగేషన్ మీద అవగాహన ఉందనుకున్నాను. కాని వారి జిల్లాకు సంబంధించి కూడా అవగాహన లేకుండాపోతున్నది. మరి వారు ఎవరి భయానికి ఆ విధంగా జవాబు చెపుతున్నారో నాకు అర్థం కావడం లేదు. మంత్రిగారు, మన స్వంత జిల్లాకు సంబంధించింది ఇది. గతంలో వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చెప్పడం జరిగింది తెలుగుదేశం ప్రభుత్వం 50 టిఎంసిలకు ప్రపోజ్ చేసింది, టెండర్లు పిలిచారు, నిధులు కేటాయించారు, మా ప్రాంతానికి

కూడా నీరు రావాలని చెప్పారు. కాని ఈ రోజు 34 టిఎంసిలు అని మాత్రమే చెపుతున్నారు. నేను ఒకటే మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను, ఒకవేళ తెలుగుదేశం ప్రభుత్వం 50 టిఎంసిల కొరకు ప్రపోజ్ చేయలేదని వారు నిరూపించగల్గితే, మీ దగ్గర ఫైల్స్ పెట్టమనండి. దానిని మేము ఋజువు చేస్తాము.

MR. SPEAKER : Anything more to add Minister Garu ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, విజయరామారావుగారు మాట్లాడుతూ, బ్యారేజ్ లేకుండా ఇది సాధ్యమా అనే మాట అడిగారు. Run of the river Scheme కాబట్టి దీనికి సాంకేతికంగా ఇబ్బందులు లేవని, కాబట్టి నీరు ఉన్నన్ని రోజులు లిఫ్ట్ చేయడానికి ఆస్కారం ఉండే విధంగా డిజైన్ చేయడం జరిగింది. తరువాత దీని మీద ఎన్ని ఎకరాలు సాధ్యమవుతుందనే మాట అన్నారు. ఈ ప్రాజెక్టు రూపకల్పన చేసినపుడు, అధ్యయనం తరువాత Sprinkler Drip Irrigation పెడితే తప్ప ఎకనామికల్‌గా వయబుల్ కాదనే ప్రతిపాదన గత ప్రభుత్వంలోనే వచ్చింది. మొదటి ఫేజ్‌లో స్టేజ్ 1లో 5.18 టిఎంసిల నీటితో 1.23 లక్షల ఎకరాలకు నీరు అందించాలని ప్రతిపాదించడం జరిగింది. ఆ రిపోర్టులో ఉన్న వాస్తవాల్ని సభ దృష్టికి తీసుకుని వస్తున్నాము. అయితే ఈ మధ్య కాలంలో నిర్మించబడుతున్న అనేక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల్లో ఈ వ్యత్యాసం కనపడుతున్నది కాబట్టి దీనికి ఒక సమగ్ర విధానం ఉంటే మంచిదనే ఉద్దేశ్యంతో we have appointed a Committee to go into the details. That Committee will shortly submit its Report. Necessary changes as required according to the local conditions will be made as far as the irrigation facilities are concerned. The other thing is 50 టిఎంసిలు, 50 టిఎంసిలు అని చెప్పి ప్రజల్ని మరోసారి నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లు గతంలో ఏమి చెప్పారో ఆ విషయాల్లోకి నేను పోదలచుకోలేదు, నాకు తెలియదు. ఆ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన సర్వే రిపోర్టు ప్రకారమే మేము చేస్తున్నాము. ఆ సర్వే రిపోర్టులో మొదటి దశలో మీరు అనుకున్న స్థాయి వరకు నీటిని లిఫ్టు చేసే విధంగా మీరు టెండర్లు పిలవడం గాని, అగ్రిమెంట్లు కుదుర్చుకోవడం కాని జరగలేదు. కాబట్టి అనుకున్న దాని కన్నా రెండు టిఎంసిల నీరు తగ్గడానికి కారణం మీరు మొదట చేసిన ప్రయత్నమే తప్ప , మేము ఏ మాత్రం తగ్గించలేదని చాలా స్పష్టంగా చెపుతున్నాను.

MR. SPEAKER : Question No.4270, Minister for Home and Housing.I will take up when the Minister comes. Now, Question No. 4348, Minister for Municipal Administration and Urban Development.

## రోడ్లు వేయుటకు హడ్కో నిధులు

ప్రశ్న నెం. 93(4348)

సర్వశ్రీ /శ్రీమతి పడాల అరుణ (గజపతినగరం), ఇ.దయాకరరావు, కె. కళా వెంకట్రావు (ఉణుకూరు), జి.ఎస్.ఎస్.శివాజి (సోంపేట), పి. కేశవ్ (ఉరవకొండ) – గౌ.మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేస్తారాః

(అ) రాష్ట్రంలో రోడ్లు వేయడానికి, రోడ్ల మరమ్మతులకు హడ్కో ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఎంత మొత్తం నిధులను కేటాయించారు. రాష్ట్రంలోని శాసనసభ నియోజకవర్గాలలో సదరు నిధులను ఏ విధంగా పంపిణీ చేశారు?

(ఇ) పనులు చేపట్టడం కోసం నియోజకవర్గాలకు సదరు నిధులను పూర్తిగా విడుదల చేయడం జరిగిందా?

(ఈ ) అయితే, వాటి వివరాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు ):**

(అ) లేదండీ.
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు
(ఇ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు
(ఈ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీమతి పి. అరుణ : సార్, మేము ఈ క్వశ్చన్‌ను పంచాయితీరాజ్ శాఖామాత్యులకు వేశాము. కాని మున్సిపల్ శాఖ మంత్రిగారి దగ్గరకు వెళ్లడం జరిగింది. నేను నా క్వశ్చన్‌లో స్పెసిఫిక్‌గా చెప్పాను. అయినా రాంగ్ పోస్టింగ్ జరిగింది. నేను నా ప్రశ్నలో నియోజకవర్గాల వారీగా ఎంతెంత నిధులు మంజూరు చేశారు, ఎక్కడెక్కడ రోడ్లు వేశారు అని కూడా అడిగాను. కాబట్టి దయచేసి ఈ క్వశ్చన్‌ను పంచాయితీరాజ్ మినిస్టర్‌గారికి రీపోస్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను. నియోజకవర్గాల వారీగా వివరాలు కూడా అడిగాము. కాని ఆ విధంగా సమాధానం కూడా రాలేదు. కాబట్టి రీపోస్ట్ చేసి, ఈ సెషన్‌లోపలే వచ్చేటట్లు చేయమని కోరుతున్నాను.

MR. SPEAKER : You ask questions.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

Let him answer. Let the Minister reply what he has to say.

(అంతరాయం )

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌ.సభ్యురాలు అడిగిన ప్రశ్న వాస్తవానికి పంచాయితీరాజ్ శాఖకు సంబంధించినదే. నేను కూడా మా డిపార్టుమెంట్‌ను అడిగాను. కాని మన ఆఫీసు నుండి ఈ క్వశ్చన్ మాకు పోస్ట్ అయింది.....

MR. SPEAKER : Let me sort it out. You have some apprehensions. I will postpone this question and I will examine. Question No.4270, Minister for Home and Housing.

## గృహ నిర్మాణ మండలికి భూమి లభ్యత

ప్రశ్న నెం. 92 (4270 )

శ్రీ పి. జనార్దన రెడ్డి (ఖైరతాబాద్) – గౌ.హోమ్, గృహనిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) ఖైరతాబాదు అసెంబ్లీ నియోజకవర్గంలోని కుకట్‌పల్లిలోను, రాష్ట్రం ఇతర ప్రాంతాలలోను గృహనిర్మాణ మండలికి చెందిన ఏదేని భూమి లభ్యంగా ఉన్నదా?
(ఆ) ఈ భూమిలో ఏవేని గృహాల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందా?
(ఇ) అయితే, అవి ఎప్పటిలోగా పూర్తవుతాయి?

**హోమ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి ):**

(అ) అవునండీ. ఖైరతాబాద్‌కు చెందిన కుకట్‌పల్లిలోను, రాష్ట్రంలోని ఇతర ప్రదేశాలలో ఎపిహెచ్‌బికి చెందిన భూమి లభ్యంగా ఉంది.

(ఆ) అవునండీ. గృహనిర్మాణ పథకాలు, ప్రాజెక్టులను దశల వారీగా చేపట్టడం జరుగుతున్నది.

(ఇ) ప్రారంభమైన తేదీ నుండి నిర్మాణం పూర్తవడానికి సాధారణంగా 18 నుండి 24 నెలలు పడుతుంది.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, కుకట్‌పల్లి హౌజింగ్ బోర్డు ప్రాంతంలో హౌజింగ్ బోర్డుకు 1363 ఎకరాల స్థలం ఉంది. 1968లో ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా, బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హౌజింగ్ బోర్డు కొరకు ఆ స్థలాన్ని సేకరించడమయింది. బలహీనవర్గాలకు, మధ్య తరగతి మరియు హెచ్ఐజి వారికి ఇళ్లు కట్టించి ఇవ్వడానికి ఆ స్థలాన్ని సేకరించడమయింది. 1968లో కొన్న ఆ స్థలాన్ని ఇప్పటివరకు దశల వారీగా లాటరీపద్ధతిలో స్థలాల్ని కేటాయించి, ఇళ్లు కట్టించి ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా ఒక్క కుకట్‌పల్లిలోనే కాకుండా, రాష్ట్రంలో నంద్యాల, పోచారం, విజయవాడలో కూడా హౌజింగ్‌బోర్డుకు స్థలాలు ఉన్నాయి. అయితే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మలేషియకు చెందిన ఐజిఎం అనే ప్రయివేటు సంస్థకు గజం 20 వేల రూ.లు విలువ చేసే స్థలాన్ని కేవలం రూ. 2200 లకే కేటాయించడం జరిగింది. అదే విధంగా పోచారంలోని స్థలాన్ని సింగపూర్‌కు చెందిన సంస్థకు ఇవ్వడం జరిగింది. అక్కడ కూడా చాలా తక్కువ రేటుకు ఇచ్చారు. తరువాత మధుకన్ సంస్థకు కూడా ఇలాగే తక్కువ ధరలకు స్థలాల్ని ఇవ్వడం జరిగింది. ఈ విధంగా వారు హౌజింగ్ బోర్డు స్థలాల్ని తక్కువ ధరలకు కేటాయించి, హౌజింగ్ బోర్డులో పనిచేసే ఎన్.ఎం.ఆర్.ల, వర్క్ ఇన్‌స్పెక్టర్ల, వాచ్‌మెన్‌ల పొట్టలు కొట్టి ఈరోజున వీధిపాలు చేశారు. ప్రయివేట్ సంస్థలకు అప్పగించడానికా ఆనాడు స్థలాన్ని కొనుగోలు చేసింది? కావున నేను మనవి చేసేదేమిటంటే
ఉ.9.40

ఈ ఐజిఎం వాళ్లు ఎన్నారైలను ఎట్రాక్ట్ చేయాలని పెద్ద పెద్ద మ్యాప్స్ వేయించి, ఎన్ఆర్ఐలను, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లను ఆకర్షించడానికి పెద్ద పెద్ద రోడ్సు వేశారు. 11 ఫ్లోర్లు కట్టడానికి అసలు పర్మిషను లేదు. హుడా వారు దీనిని అనాథరైజుడుగా కట్టారని చెప్పారు. ఐజిఎం మలేషియా వాళ్లు 10 ఫ్లోర్సు కట్టేరు. అందులో 5 ఫ్లోర్సుకే పర్మిషను ఉంది. గ్రౌండు ప్లస్ 5 ఫ్లోర్సుకి పర్మిషను ఉంది. 5 ఫ్లోర్లు అనాథరైజుడుగా కట్టేరు. 3వ బ్లాకులో 9 ఫ్లోర్సు కట్టడం జరిగింది. అందులో అక్కడ కూడా 1 ప్లస్ 5 పర్మిషను ఉంది. 4వ ఫ్లోరు అనాథరైజుడుగా కట్టేరు. అదే విధంగా 7వ బ్లాకు. 6వ ఫ్లోరు కట్టేరు. అన్నీ అనాథరైజుడుగా కట్టి, డబ్బులు వసూలు చేసి సరిగ్గా క్వాలిటీ కూడా లేకుండా కట్టి అక్కడ ఎవరైతే డబ్బులు చెల్లించారో వారికి సరైన కనస్ట్రక్షను ఇవ్వలేదు. అందువల్ల చుట్టుపక్కల వారికి ఇబ్బంది అవుతోంది. మీకు మనవి చేసేది, ఏ విధంగా హౌసింగ్ బోర్డు వారు ప్రైవేటు వారికి ఇంత తక్కువ రేటుకి ఇవ్వడం జరిగింది? ఇంకా ఎవరికి ఇచ్చారు?

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, జాయింట్ వెంచరులో ప్రైవేటు వాళ్లకు కుకట్‌పల్లిలో ఐజిఎంకి 34 ఎకరాలు ఇవ్వడం జరిగింది. గచ్చిబౌలిలో యూనివర్సల్ లిమిటెడ్‌కు, గచ్చిబౌలిలోనే ఎంబసీ యూనిట్ కనస్ట్రక్షనుకు, గచ్చిబౌలిలోనే రాంకీ కనస్ట్రక్షనుకు, గచ్చిబౌలిలోనే ఆంబియన్స్ ప్రాజెక్టుకి, కుకట్‌పల్లిలో ఎంబసీ వారికి, కుకట్‌పల్లిలో మధుకాన్ వారికి, ఖమ్మంలో ఐవిఆర్‌సిసి కన్‌స్ట్రక్షనుకు, షంషాబాద్‌లో హెచ్‌ఓపి కన్‌స్ట్రక్షనుకు, వట్లూరులో ఐఓఎ కార్పొరేషనుకు, నంద్యాలలో హిందు ప్రాజెక్టుకు, వరంగల్‌లో రాంకీకి ఇలా 12 చోట్ల ఇవ్వడం జరిగింది. యాక్టులో ఉన్న ఉద్దేశ్యం ఇళ్లు నిర్మాణం చేసి, ఈ సౌకర్యాన్ని కలిగించాలని ఏదైతే ఉందో ఆ ఉద్దేశ్యానికి ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా ప్రైవేటు వాళ్లతో 5 శాతం ఎల్ఐజి, ఇతర హౌసెస్‌ని తీసుకుని మళ్లీ ఎలాట్ చేసే విధంగా ఆక్షను పెట్టి హయ్యస్టు బిడ్డరుకు ఒక రేటుకు ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు ఆక్షను పెట్టామంటున్నారు. నేను చదివి వినిపిస్తాను. 34 ఎకరాల 71 కుంటలు. ఇది ఐజిఎం మలేషియా టౌన్‌షిప్‌కి రూ.2,200కి గజం చొప్పున ఇచ్చారు. ఆక్షను పెడితే రూ.20 వేలకు పోయింది గజం. లిస్టు తీయమనండి. ఆఫీసర్సును అడగండి. చట్టంలో ఏముందంటే, హౌసింగ్ బోర్డు ఇళ్లు కట్టాలి. కాంట్రాక్టరుకు

ఇవ్వాలి. వర్కర్సును ఎంకరేజ్ చేయాలి. ఎంప్లాయిమెంటు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. మిడిల్ క్లాసు వాళ్లకు ఇళ్లు కట్టడానికి ఇది పెట్టారు. ఆ రోజు ల్యాండ్ ఎక్విజిషను చేశారు.

రెండవది, హయ్యస్టు బిడ్ రూ.4 కోట్ల 45 లక్షలు ఎకరం. ఇది బాంబే నేషనల్ హైవే మీద ఉంది. అది రు.4 కోట్ల 45 లక్షలకు ఇవ్వడం జరిగింది మధుకాన్ వాళ్లకు. అది రూ.50 కోట్ల రేటు ఉంది. అంత తక్కువ రేటుకు బిడ్స్ ఎట్లా వచ్చాయి? హౌసింగ్ బోర్డులో బిడ్స్ పెట్టి ఆఫీసర్లు వాళ్లల్లో వాళ్లు పంచుకుంటే దీనికి కారకులు ఎవరు? ఆక్షను ఎక్కడ అయింది?

దయచేసి వినండి. హయ్యస్టు బిడ్ రూ. కోటీ 50 లక్షలు ఒక ఎకరం. హిందు అండ్ ఎంబిసీకి కుకట్‌పల్లిలో ఇవ్వడం జరిగింది. ఇపుడు రూ.50 వేలు గజం లెక్కన పోయిందని న్యూస్‌పేపర్లలో వచ్చింది. కోటీ 50 లక్షల రూపాయలు ఎక్కడ? అక్కడ రూ.2,500 గజం ఉంది. హిందు అండ్ ఎంబిసీ వాళ్లకు 65 ఎకరాలు ఇవ్వడం జరిగింది. వారి హయ్యస్టు బిడ్ రూ.45 లక్షలు ఎకరం. గచ్చిబౌలిలో హౌసింగ్ బోర్డు వారు ఇచ్చారు. ఒకసారి ఆలోచించండి. రూ.2 వేల కోట్లు హౌసింగ్ బోర్డుకు నష్టం వస్తోంది. ఆ కార్మికులకు గ్రాట్యుటీ ఇవ్వడం లేదు. హయ్యస్టు బిడ్ రూ.ఒక కోటీ 50 లక్షలకు ఎకరం. రూ.45 లక్షలకు ఎకరం చొప్పున గచ్చిబౌలిలో ఇవ్వడం జరిగింది. కోటీ ఒక లక్షకు రాంకీ వాళ్లకు ఇవ్వడం జరిగింది గచ్చిబౌలిలో.

అధ్యక్షా, ఎవరిచ్చినా వారి మీద చర్య తీసుకోవాలి. రూ.కోటీ 67 లక్షలకు ఎంబిసీ ప్రాపర్టీస్ అని ఉంది గచ్చిబౌలిలో. తర్వాత పోచారంలో రూ.50 లక్షలకు ఇచ్చారు. నంద్యాలలో రూ.2 లక్షలకు ఇవ్వడం జరిగింది ఎకరం. ఈ విధంగా 12 ఉన్నాయి. అజామాబాద్‌లో ఇండస్ట్రీస్ బంద్ అయిపోయాయి. కార్మికులకు గ్రాట్యుటీ రాలేదని వారు బాధపడుతూ వుంటే, అది కూడా ఆక్షను పెట్టి ప్రైవేటు వాళ్లకు ఇచ్చారు. కాబట్టి, నేను మనవి చేసేది, హౌస్ కమిటీని వేయండి. వేసినట్లయితే అన్నీ బయటకు వస్తాయి. తప్పులు జరిగితే ఏ అధికారిని అయినా శిక్షించాలి. చాలా అన్యాయాలు జరిగాయి.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఆ రోజున ఉన్న రేట్సును బట్టి ఆక్షను వేసినపుడు 2003లో, 04లో, 05లోను ఆ సమయంలో ఆక్షను పెట్టి, హయ్యస్టు బిడ్డర్సు వచ్చినవి సబబా, కాదా అని హైపవర్ కమిటీ నిర్ధారణ చేశాక ప్రభుత్వం యొక్క ఆమోదం అన్నీ అయినాక ఆక్షను వేయడం జరిగింది. ఉదాహరణకు 29-12-2004లో ఆక్షను హయ్యస్టు అఫ్‌సెట్ ప్రైస్ రూ.6,800 పెట్టుకుంటే హయ్యస్టు బిడ్ రూ.9,700 వచ్చింది. లోయెస్టు రూ.8,700 వచ్చింది. 19-1-2005న ఒక నెల తేడాలో పెడితే మళ్లీ అదే రేటు వచ్చింది. 15-3-2005న ఆక్షను పెడితే రూ.13 వేలు వచ్చింది. రూ.4 వేలు ఒక్క నెలలోనే పెరిగింది. మళ్లీ ఓపెన్ ప్లేస్‌లో 26-4-2005న పెడితే, రూ.20 వేలు హయ్యస్టు బిడ్ వచ్చింది. అంటే నెల రోజులలోనే రేట్సు జంప్ అయ్యి, హయ్యస్టు బిడ్ వచ్చిన మాట వాస్తవం. కాని ఆ రోజున వచ్చిన బిడ్‌లో ప్రాపర్‌గా పద్ధతి ప్రకారం ఓపెన్ ఆక్షను పెట్టి అందరినీ బిడ్‌లో పాల్గొనమని చెప్పి, వచ్చిన రేటు నిర్ణయించారు. దీనిలో అవకతవకలు ఏ మాత్రం లేవని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ 9 .50

( అంతరాయం )

స్పీకర్ః మీరు హౌస్‌కమిటీ అడిగారు . గవర్నమెంట్ ఒప్పుకోలేదు . ప్లీజ్ , కూర్చోండి .

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు తమస్థానాల నుండి లేచి నిలబడి హౌసింగ్ లూటీ అనే బ్యానర్ ప్రదర్శించసాగారు )

మిస్టర్ స్పీకర్ః జనార్థన రెడ్డిగారూ, మీరు హౌస్‌కమిటీకి డిమాండ్ పెట్టారు . గవర్నమెంట్ రిజెక్ట్ చేశారు .

(తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు పోడియం వద్దకు వెళ్లారు )

(At this juncture the Hon'ble Members of TDPwere raising the slogan of " we want House Committee".)

మిస్టర్ స్పీకర్ ః మీరు వెళ్లి కూర్చోండి . ప్లీజ్ . వారు అడుగుతున్నారు . మీరు వెళ్లి మీ స్థానాలలో కూర్చోండి .

శ్రీ పి. జనార్ధన రెడ్డి ః సార్, నేను అడిగినదానికి ఒక్కదానికి కూడా జవాబు రాలేదు . మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే ........

మిస్టర్ స్పీకర్ ః 9 . 30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ అడగాలి .

( అంతరాయం )

శ్రీ పి . జనార్ధన రెడ్డిః అమాయకులైన కార్మికులను తీసివేశారు . అసలు ఆక్షన్ పెట్టిన నెల రోజుల క్రింద ఏమి రేటు ఉందో చెప్పమనండి సార్ . హౌస్కమిటీ వేయమనండి . హౌసింగ్ బోర్డుకు ఇందువలన వేలకోట్ల నష్టం వస్తున్నది . 13 బిడ్స్ ఆక్షన్ పెటారు . దీనిపై రేట్లను హై పవర్ కమిటీ డిసైడ్ చేస్తుంది కదా సార్ . పూర్తిగా హౌసింగ్ బోర్డ్ ఆ నాలుగుగోడల మధ్య ఆక్షన్ చేసుంది . అందరికీ 4, 5, 6 ఎకరాల వంతున పంచి ఇచ్చారు . అక్కడ రింగ్ అయింది . వేల కోట్లకు రింగ్ అయింది . దీనికి ముందు ఐబిఎం అనే అనాథరైజ్డు కన్సల్టేషన్ వారికి టిడిపి టైంలో ఇచ్చారు . సింగపూర్ కంపెనీకి టిడిపి టైంలో ఇచ్చారు . వీటన్నింటిమీద హౌస్ కమిటీ వేయమనండి . దీనిమీద దానికంటే ముందు ఆక్షన్లో ఏ రేటు పోయింది . గచ్చిబౌలి హౌసింగ్లో ఎన్ని వేల కోట్లకు పోయింది ?

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు కొంత సమాచారం తెచ్చి అవకతవకలు జరిగాయని ఆరోపణ చేశారు . 2002, 3, 4, 5లలో ఇది కంటిన్యూగా జరిగింది . వీటన్నింటపై వారు కోరినట్లు హౌస్ కమిటీ వేయడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు . హౌస్కమిటీ వేస్తున్నాము.

## తిరుమలని టౌన్షిప్గా మార్చుట

ప్రశ్న నెం . 94(4077)

శ్రీ టి . వెంకట రావు (గుంటూరు 2) – గౌరవనీయులైన పంచాయతీరాజ్, దేవాదాయాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. తిరుపతిని టౌన్షిప్గా మార్చాలని ప్రభుత్వం ఉత్తరువు చేసిన విషయం వాస్తవమేనా ?

ఆ. పంచాయతీరాజ్ శాఖ ద్వారా నోటిఫికేషన్ను ఇప్పటికే ప్రచురించిన విషయం కూడా వాస్తవమేనా ?

ఇ. అయితే, ఈ విషయంలో పనులను ఎంత కాలంలో చేపట్టడం జరుగుతుంది ?

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జె . సి దివాకర రెడ్డి):**

అ. అవునండీ .

ఆ. అవునండీ .

ఇ. నోటిఫికేషన్‌ను జారీ చేయడంలో, తిరుపతిని మతపరమైన ప్రాముఖ్యత గల టౌన్‌షిప్‌గా ఏర్పాటుచేసే ప్రక్రియ పూర్తయింది . తిరుమల ప్రాంతాన్ని మతపరమైన టౌన్‌షిప్‌గా ప్రకటించిన పర్యవసానంగా ఏవేని ప్రత్యేక పనులను చేపట్టానికి సంబంధించి అనుమతిని ఇవ్వవలసిందిగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రభుత్వాన్ని కోరలేదు . తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ఏవేని ప్రతిపాదనలు అందినట్లయితే, వాటిని పరిశీలించి, సరైన సమయంలో తగిన ఉత్తరువులను జారీ చేయడమువుతుంది .

శ్రీ టి . వెంకటరావు ః అధ్యక్షా, అత్యంత పరమ పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రం 33 ఎకరాల చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఉంది . తిరుమల పుణ్యక్షేత్రాన్ని టౌన్‌షిప్‌గా ప్రకటించడం జరిగింది . ప్రభుత్వం నుండి ఉత్తరువులు జారీచేశారు గానీ , ప్రకటించిన తరువాత ప్రభుత్వం నుండి తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదు . అక్కడి శాంక్టిటీని కాపాడాలి . స్వల్పకాలిక, దీర్ఘకాలిక మెజర్స్ ఏమి తీసుకోవాలనేది నిర్ణయం తీసుకోలేదు . తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది టౌన్‌షిప్ శాంక్టిటీ కాపాడడానికి తీసుకున్న స్వల్ప, దీర్ఘరాలిక చర్యలను గురించి చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ జె . సి దివాకర రెడ్డి ః అధ్యక్షా, సెక్షన్ 5(1) ఎ . పి . యాక్ట్ ప్రకారం పంచాయతీ రాజ్‌లో వున్న పవర్స్‌ను ఇ . వోగారికి ఇచ్చాము . శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, రోడ్స్ వంటివాటిపై అక్క ఉన్న టిటిడి ఇ . వోగారు తగు జాగ్రత్తలు తీసుకుంటారు . అక్కడి ప్రజానీకానికి, యాత్రికులకు అన్ని సౌకర్యాలు కలుగజేస్తున్నారు కాబట్టి ప్రత్యేకంగా ప్రభుత్వం నుండి ఏమీ చేయవలసిన అవసరం లేదు . ఒకవేళ చేయాలని వారు అడిగితే తప్పకుండా చేయడం జరుగుతుంది .

శ్రీ టి. వెంకట రావు ః అధ్యక్షా, తిరుమల శాంక్టిటీ, కాపాడడానికి ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి మంచి మాస్టర్‌ప్లాన్ తీసుకుని, ప్రభుత్వం ద్వారా ఇనీషియేషన్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను .

శ్రీ జె . సి . దివాకర రెడ్డి ః పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో రాజకీయాలకు అతీతంగా ఉండాలనే ఉద్దేశ్యంతో , ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఆ పుణ్యకేత్రాన్ని కాపాడడానికి ప్రభుత్వం పూర్తిగా సహాయసహకారాలు అందిస్తుంది . రాబోయే రోజులలో ఇంకా ఏదన్నా కొత్తగా రూల్స్, రెగ్యులేషన్స్ చేయాల్సి ఉంటే ప్రభుత్వం సిద్ధంగా ఉంది .

## నిజాంసాగర్ ప్రాజెక్టు శిథిలావస్థ

ప్రశ్న నెం. 95 (4360)

శ్రీ టి . పద్మారావు (సికింద్రాబాద్) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా ః

అ. 75 సంవత్సరాల క్రితం నిర్మించబడిన నిజాంసాగర్ ప్రాజెక్టు శిధిలావస్థలో వున్న విషయం, అది పూడికతో నిండిపోయిన విషయం వాస్తవమేనా ?

ఆ. దానిని పునర్ నిర్మించి పూడికను తీసివేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ. లేదండీ, ఆ ప్రాజెక్టు శిధిలావస్థలో లేదు . చాలాకాలం గడిచిపోవడంతో, రిజర్వాయరు నిల్వసామర్థ్యం 29 .72 టిఎంసిల నుండి 11 . 80 టిఎంసిలకు తగ్గిపోయింది . అయితే, రు . 2300 .00 లక్షల వ్యయంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ఆధునీకరణ పథకం క్రింద ఎఫ్ ఆర్ ఎల్‌ను ఇ . ఎల్ ప్లస్ 1400 .50 అడుగుల నుండి ప్లస్ 1405 .00 అడుగులకు పెంచడం ద్వారా రిజర్వాయరు సామర్థ్యాన్ని 11 . 80 టిఎంసిల నుండి 17 .80 టిఎంసిలకు పెంచడమయింది.

ఆ. లేదండీ .

శ్రీ టి పద్మారావు : అధ్యక్షా, 1931వ సంవత్సరంలో నిజాంసాగర్ పూర్తి కాబడి 29 టిఎంసి నీటి సామర్థ్యంగా ఉంది . పూడిక నిండి ఆ సామర్థ్యం 11 టిఎంసిలకు పడిపోయింది . గత 10 సంవత్సరాల క్రితం డీసిల్టేషన్ చేసి దానిని 15, 16 టిఎంసిలకు పెంచారు . దీనివలన 2 లక్షల ఎకరాలకు పైన ఆయకట్టుకు సరిపోయే నీరు లభించ డంలేదు . నిజాంసాగర్‌లో గత 75 సంవత్సరాలుగా చేసిన మేటను తొలగించితే నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి ఆస్కారం ఉంటుంది . జంటనగరాలకు కృష్ణా వాటర్ పూర్తిస్థాయిలో రాగానే ప్రస్తుతం వాడుకుంటున్న 7 టిఎంసి మంజీర జలాలను మెదక్, నిజామాబాద్ జిల్లాలకు మళ్లించుతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు . అందువలన మంత్రిగారిని కోరేది ఈ డీసెల్టేషన్ చేసే కార్యక్రమం ఏమన్నా ప్రారంభించారా ? చెప్పాలని కోరుతున్నాను .

మిస్టర్ స్పీకర్ : పూర్తి ఆయకట్టుకు నీళ్లు అందించడానికి ప్రయత్నాలు ఏమి చేస్తున్నారు ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ ప్రాజెక్టు 1931 లో ప్రారంభమయింది . దీనికి 1976-80 లకు మధ్య ఇ . ఆర్ . ఎల్ పెంచి 5 అడుగుల ఎత్తు మేరకు కట్ట నిర్మించాము . ప్రస్తుతం దీని కెపాసిటీ 17 . 80 ఉంది . ఆయకట్టకు సింగూరు నుండి 8 . 35 టి . ఎం . సి నీటిని తరలించడానికి ఎలొకేషన్ ఉంది .

ఉ.10.00

అదే విధంగా ఇప్పుడు దిగువ ఆయకట్ట స్టెబిలైజేషన్ క్రింద ఆలీసాగర్‌లో 53,793 ఎకరాలకు, గుత్ప ఎత్తిపోతల పథకం క్రింద 38,792 ఎకరాలకు పనులు నిర్మాణంలో వున్నాయి. వచ్చే ఖరీఫ్ నాటికి నీటిని ఇవ్వడానికి ప్రభుత్వం సంకల్పించింది. అదే విధంగా 11 ఎత్తిపోతల పథకాల ద్వారా 23,415 ఎకరాలకు నీటిని అందించే కార్యక్రమం జరుగుతోంది. దానితో పాటుగా సప్లిమెంటేషన్ క్రింద 3000 ఎకరాలకు నవాబ్ ఎత్తిపోతల పథకం పేరు మీద డి-3 ఆఫ్ లక్ష్మీ కెనాల్ మీద ఎత్తిపోతల పథకం వుంది. ఈ రకంగా ఇది ఆయకట్టను స్థిరీకరించడం తోపాటుగా నీటి నిల్వ సామర్థ్యం15 టి.ఎం.సి.లకు పెంచడం తోపాటుగా కళ్యాణి, సింకీతం ఈ రెండింటి ద్వారా 2 టి.ఎం.సి.ల నీటిని సప్లిమెంట్ చేసే కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది.

ప్రస్తుతం ప్రభుత్వం ముందు నల్లమల వాగు ప్రాజక్ట్ పరిశీలనలో వుంది. దానివల్ల 1.5 టి.ఎం.సి.ల సప్లిమెంటేషన్ నీటిని తీసుకోవడానికి అవకాశం వుంది. అదే విధంగా ఈ సంవత్సరం రు.20.46 కోట్లతో మొట్టమొదటిసారిగా ఈ కాల్వల ఆధునికీకరణ కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతోంది, పనులు పురోగతిలో వున్నాయి. అదే విధంగా ఈ 27 సంవత్సరాల

నిజామ్‌సాగర్ చరిత్రలో మొట్టమొదటిసారిగా రబీలో 2 లక్షల ఎకరాలకు నీరందించే కార్యక్రమాన్ని గురించి ప్రభుత్వం ప్రకటించింది.

శ్రీ టి. పద్మారావు : ఈ పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇందులో నల్లవాగు ప్రపోజల్ పరిశీలనలో వుంది. అది కేవలం 1.5 టి.ఎం.సి.లకు సంబంధించింది. ఆధునికీకరణకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయింది, పనులు ప్రారంభం కాబోతున్నాయి. డీ–సిల్టింగ్‌కు సంబంధించిన ప్రతిపాదనలు లేవు. అది సాధ్యం కాదు కాబట్టే, అది ఎకనామికల్ కాదు కాబట్టే ఎక్కడా కూడా ఇప్పటి వరకూ డీ–సిల్టింగ్ ప్రపోజల్స్ తీసుకోలేదు. దానికి ఆల్టర్‌నేట్‌గానే కట్ట ఎత్తు పెంచడం, సప్లిమెంటేషన్ స్కీమ్ తీసుకోవడం ద్వారా నిజాం సాగర్ ప్రాజెక్ట్‌కు 2.31 లక్షల ఎకరాలకు సాగు నీరందించే కార్యక్రమాలు రూపొందించబడ్డాయి.

MR. SPEAKER: On desilting are there any proposals to clear the silt?

SRI PONNALA LAKSHMAIAH: There are no proposals for desilting.

MR. SPEAKER: Q.No. 4026. Minister for Major and Medium Irrigation. You have a lot of questions today. Major work for you today.

SRI PONNALA LAKSHMAIAH: I rather invite more questions.

## ఆస్ట్రియా ప్రైవేటు సంస్థలకు కాంట్రాక్టులు

ంపశ్న నెం .96(4026)

SriDevinenj Rajasekhar (Kankipadu) and K. Parthasarathy (Vuyyuru) - Minister for Major and Medium Irrigation be please to state:

a) Whet her it is a fact that crores of rupees worth contract works allocated to private firms of Austria on the basis of nomination;
b) Whether the G.Os pertaining to the said valuable work have been issued with the concurrence of the Finance Department;
c) If so, the details thereof?

**MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION (SRI P. LAKSHMAIAH ):**

a) Only two works were entrusted to M/s. Hydro Construct, Austria, and M/s. Verbandplan Engineering Consultants, Austria.

b) & c) (i) In GO Ms. No. 3, I & CAD (Maj. Irrgn.,I) Dept., dt. 11.1.2005 orders were issued providing administrative sanction to complete the balance works of spilway regulator, non-overflow dam, earth dam and dike etc., of Janjhavathi reservoir Project in Vizianagaram district. The work relating to raising of NOF dam, supply and erection of Rubber dam at a cost of EUR 650000 was entrusted to M/s. Hydro Construct, Austria by Government.

(ii) In GO Ms. No. 10, I & CAD (MAJ. IRRGN.III) Dept., dt. 19.1.2005 orders were issued providing administrative sanction to conduct detailed project report & preparation of tender docudments etc., in respect of Dummugudem Hydro Electric works. The work was entrusted to

M/s. Verbundplan Engineering Consultants, Austria on the recommendation of APET by Government.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, ఆస్ట్రియా దేశానికి చెందిన ఒక ప్రైవేటు సంస్థకు నామినేషన్ బేసిస్ మీద ఇచ్చిన కాంట్రాక్ట్ పనులకు రాష్ట్ర ఆర్థిక శాఖ అభ్యంతర పెట్టిన విషయం వాస్తవమేనా ? అసలు ఈ పనులకు సంబంధించిన జి.ఒ.లకు ఆర్థిక శాఖ యొక్క అనుమతిని తీసుకున్నారా లేదా అనేది మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపునకు పే అండ్ అకౌంట్స్ శాఖ నిరాకరిస్తున్న మాట వాస్తవమేనా ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇందులో 2 పనులున్నాయి. రబ్బర్ డ్యామ్ నిర్మాణాన్ని మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కొనసాగించి దాదాపు 2 దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో వున్న ఒరిస్సా ఆంధ్ర రాష్ట్రాల మధ్య జంఝావతి మీద ప్రయోగాత్మకంగా ఒక పైలట్ ప్రాజక్ట్‌గా మంచి రబ్బర్ డ్యామ్‌ను ఏర్పాటు చేసేందుకు గాను, అందుకు సంబంధించిన కంపెనీలను ఆస్ట్రియా దేశం నుంచి తీసుకోవడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటికే రబ్బర్ డ్యామ్ ఫిక్సింగ్ అయిపోయింది, ట్రయల్ రన్స్ అవుతున్నాయి. దీనికి సంబధించిన జి.ఒ. This order issues with the concurrence of the Finance Department dated 27.2.2004. దీనికి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ కాన్‌కరెన్స్ వుంది.

రెండోది, దుమ్ముగూడెం హైడ్రో పవర్ ప్రాజక్ట్‌కు సంబంధించి ఆప్టిమైజేషన్ ప్రాజక్ట్ క్రింద, గతంలో ఆస్ట్రియా ప్రభుత్వంతో ఏర్పరచుకున్న అవగాహన మేరకు సింగారెడ్డిపల్లి హైడ్రో పవర్‌కు కాని, దుమ్ముగూడెం హైడ్రో పవర్‌కు కాని, ఒకవేళ ఈ ప్రాజక్ట్ నిర్మాణం వారికి చెందినట్లయితే ఈ 2 ప్రాజక్ట్‌ల యొక్క ప్రాజక్ట్ రిపోర్టుల ఖర్చులు ఫ్రీగా ఇస్తామని చెప్పిన నేపద్యంలో కుదుర్చుకున్న ఒప్పందం కాబట్టి ఇప్పటి వరకూ పేమెంట్ ఏమీ లేదు. దాని మీద ఇన్‌వాయిస్ కూడా రెయిజ్ చేయబడలేదు. ఒకవేళ అభ్యంతరం వుండి, ఇది గ్రాంట్‌గా కాకుండా ప్రభుత్వమే భరించవలసి వుంటే ఫైనాన్స్ కాన్‌కరెన్స్ తీసుకుని చేస్తాము. As far as Rubber dam is concerned payments were made and there was no problem.

శ్రీ దేవినేని రాజశేఖర్ : ఈ రెండు ప్రాజక్ట్‌లేనా, ఇంకా ఏమైనా ఇతర ప్రాజక్ట్‌లకు కాంట్రాక్ట్‌లు ఇస్తున్నారా ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ రెండు ప్రాజక్ట్‌లకు సంబంధించి మాత్రమే చెప్పడం జరిగింది, ఇంకా ఏమైనా వున్నాయా అనే దానికి ప్రస్తుతం సమాచారం లేదు.

## వక్ఫ్ ఆస్తులపై సభాసంఘం సిఫారసులు

ప్రశ్న నెం.97(4191)

సర్వశ్రీ ఎం.ఎ.గఫూర్(కర్నూలు) , నోముల నరసింహయ్య (నకిరేకల్), టి.వీరభద్రం(ఖమ్మం), పాటూరు రామయ్య(నిడుమోలు), సున్నం రాజయ్య (భద్రాచలం), జె.రంగారెడ్డి (మిర్యాలగూడ), కె.వెంకట నరసయ్య (మధిర), కె.లక్ష్మణ మూర్తి (నాగూరు), యం.నరసింహ(ఇబ్రహీంపట్నం) – గౌరవనీయులైన మైనారిటీల సంక్షేమం, వక్ఫ్, ఉర్దూ అకాడమీ, మత్స్య శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో ఆక్రమణకు గురవుతున్న వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు హౌజ్ కమిటీ చేసిన సిఫారుసులను అమలు చేయడం జరిగిందా ?

ఆ) అయినచో వాటి వివరములేమిటి ?

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

మైనారిటీల సంక్షేమం, వక్ఫ్, ఉర్దూ అకాడమీ, మత్స్య శాఖా మంత్రి( శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ ):

అ) అవునండీ, చాలా సిఫారసులు అమలు చేయడం జరిగింది

ఆ, ఇ) మొదటి మరియు రెండవ హౌజ్ కమిటీల నివేదికలో సాధారణ పరిశీలనలో చేసిన (26) సిఫారసులలో, (20) సిఫారసులపై చర్య తీసుకోవడం జరిగింది. మిగిలిన ఆరు సిఫారసులపై చర్య తీసుకోవడానికి వీలుపడదు.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. దయచేసి మీరు అనుమతించాలి. లేనట్లయితే మీరు పోస్ట్‌పోన్ చేసి రేపు అనుమతించినా పరవాలేదు. ఎందుకంటే ఆల్‌రెడీ ఒకసారి ఇదే హౌజ్‌లో చర్చించాము. ఈ హౌజ్‌లో ఒక కమిటీ వేస్తే, ఆ కమిటీ చాలా ఎలాబొరేట్‌గా రిపోర్టు ఇచ్చింది. అందులో అనేక సూచనలు ఇవ్వడం జరిగింది. అసలు మేము అడిగిన ప్రశ్నను ఒకసారి చూడండి, " రాష్ట్రంలో ఆక్రమణకు గురవుతున్న వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు హౌజ్ కమిటీ చేసిన సిఫారుసులను అమలు చేయడం జరిగిందా ? అయినచో వాటి వివరములేమిటి ? ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ? " అని మేము అడిగితే, వారు ఆ వివరాలను ఇవ్వలేదు.

కాని 26 సిఫార్సులను చేసారు, 20 అమలు చేసాము, 6 సాధ్యం కాదు అంటే, వీటిని వివరాలంటారా ? సర్, ఈ పుస్తకం ( పుస్తకాన్ని అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శిస్తూ ) లో 200 కు పైగా సిఫార్సులు వున్నాయి, మీరు కావాలంటే అసెంబ్లీ సెక్రటేరియట్‌లో కనుక్కోండి. 26 జనరల్ రికమండేషన్స్ వుండవచ్చు. ఈ 200 రికమండేషన్స్ గురించి చెప్పడానికి టైమ్ లేకపోతే, ఒక నోట్ ఇవ్వవచ్చు. ఫలానా రికమండేషన్‌ను ఇట్లా చేసామని చెప్పవచ్చు కదా . ఎ.టి.ఆర్.లైనా వుండాలి కదా. ఏమీ లేకుండా మేము చేసేసామని చెప్పేస్తే, మేము కూర్చోవాలా ? ఆ వివరాలను సభ్యులందరికీ ఎట్లా తెలియజేస్తారు ? తరువాత ఈ రాష్ట్రంలో 1.45 లక్షల ఎకరాల వక్ఫ్ ఆస్తులు వున్నాయి.

ఉ.10.10

ఒక లక్షా 45వేల వక్ఫ్ ఆస్థులు అర్బన్ ఏరియాల్లో ఉన్నాయి. మా ముస్లీమ్స్ పరిస్థితి ఎట్లా ఉందంటే, మసీదు, షాధిఖానా వంటి వాటికోసం డబ్బు నిమిత్తం ప్రభుత్వం చుట్టూ తిరగాల్సి వస్తోంది. వేలాది, కోట్లాది రూపాయల విలువగల ఆస్థులు అన్యాక్రాంతమవుతున్నాయి. ఆ రోజు ఉన్న ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొందో స్పష్టంగా తెలియదు. మంత్రి గారి జిల్లాలో 23,910 ఎకరాల ఆస్థులు ఉన్నాయి. కర్నూల్ జిల్లాలో 23,305 ఎకరాలు, మీ జిల్లాలో దాదాపు 5వేల ఎకరాలు, ముఖ్యమంత్రి గారి జిల్లాలో రెండు వేల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. ఇవి వక్ఫ్ బోర్డు చేతుల్లో లేవు.

మిస్టర్ స్పీకర్ :– ప్రశ్న అడగండి.

శ్రీ ఎమ్.ఏ.గఫూర్ :–వక్ఫ్ బోర్డు వారు ఇచ్చిన నివేదిక ప్రకారం ఆరు మాసాల్లో రికన్సీలియేషన్ చేయాలని, వక్ఫ్ బోర్డు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కలిసి రికన్సిలియేషన్ చేసుకొని, వివరాలు రిజిస్ట్రేషన్ శాఖకు ఇవ్వాలని, అలా ఇస్తే వారు భవిష్యత్తులో ఆ భూములను రిజిస్ట్రేషన్ చేయకుండా వీలు ఉంటుందని చెప్పారు. పోయిన సంవత్సరం ఇచ్చిన నివేదిక ప్రకారం రికన్సీలియేషన్‌కి సంబంధించి వారు ఇచ్చిన నివేదిక ప్రకారం ఒక లక్షా 22 వేల 915 ఎకరాలు రికన్సిలియేషన్ జరగలేదు. ఇలా పది సంవత్సరాలు అయిపోయింది. రీకన్సిలియేషన్ చేయాలనే ఉద్ధేశ్యం ఉంటే, పది సంవత్సరాలు ఎందుకు పడుతోంది.

మిస్టర్ స్పీకర్ :– మీరు క్వశ్చన్ వేయండి.

శ్రీ ఎమ్.ఏ.గఫూర్ :- ఇది ముఖ్యమైన విషయం. ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని గమనిస్తే మంచిది. ఇప్పటికి అన్యాక్రాంతమైన భూమి 81,591 ఎకరాలు. దీన్ని కాపాడాలనే చిత్త శుద్ధి వారికి( తెలుగుదేశం) లేకపోయింది. అందుకనే వారు అక్కడ (పాలకపక్షం) నుండి ఇక్కడకు (ప్రతిపక్షం)లోకి వచ్చారు. దాదాపు 200 రికమండేషన్స్ కమిటి చేసింది. స్పెసిఫిక్‌గా వారు ఏమి చెప్పారంటే, వక్ఫ్ బోర్డులో సిబ్బంది లేరు. ఒక లక్షా,45వేల ఎకరాల ఆస్థులు ఉన్నాయి. వీటిని కాపాడే శక్తి లేదు. డీసెంట్రలైజ్ చేయండి. ఒక్కో జిల్లాలోఅసిస్టెంట్ సెక్రెటరీ క్యాడరు అధికారిని వేయండి. హైదరాబాదు లో సి.ఇ.ఓ.గా ఐ.ఎ.ఎస్. అధికారని పెట్టండి, మూడు విభాగాలుగా వక్ఫ్ బోర్డుని విభజించి చర్యలు తీసుకోండి అని చెపితే మీరేమి చేశారో చెప్పండి.

శ్రీ ఫరీదుద్దీన్ మహమ్మద్ :- అధ్యక్షా, 26 రికమండేషన్స్ ఉన్నాయి. వాటిలో 20 రికమండేషన్స్ పైన చర్యలు తీసుకొని ఫుల్‌ఫిల్ చేశాము. మిగిలిన ఆరు రికమండేషన్స్ వీలు పడదని వివరాలు ఇవ్వదలచుకొన్నాను. ఇవన్నీ చెప్పలంటే చాలా పెద్ద సమాధానం అవుతుంది. కావాలంటే ఆ వివరాలు సభ్యునికి పంపిస్తాను. రికన్సిలియేషన్ గురించి అడిగారు నేను చెపుతాను. వక్ఫ్ ఆస్థులకు సంబంధించిన వివరాలు, చాలా వరకు రెవెన్యూ రికార్డుల్లో గవర్నమెంట్ భూమి, పట్టా భూమి అని ఉన్న కారణంగా సదరు వక్ఫ్ భూమిని వక్ఫ్ బోర్డుకి చెందిన భుమిగా నమోదు చేసే ప్రక్రియ చేపట్టాలనే సూచనను హౌజ్ కమిటి చేసింది. ఈ సిఫారసుపై చర్య తీసుకోవడం జరిగింది. సంబంధిత కలక్టర్లకు సూచనలు ఇవ్వడం జరిగింది. అందుకు సంబంధించి రికన్సిలియేషన్ వర్క్ చురుకుగా సాగుతోంది. రాష్ట్రంలో రెండవ వక్ఫ్ సర్వే పనులు త్వరితగతిన జరుగుతున్నాయి. దీంట్లో రికన్సిలియేషన్ వర్క్స్ టోటల్‌గా చేస్తాము. 17 జిల్లాలో కంప్లీట్ చేస్తున్నాము. ఆరు జిల్లాల్లో పనులు జరుగుతున్నాయి.

రెండవ రికమండేషన్, సెంట్రల్ వక్ఫ్ యాక్టు ప్రకారం 1995 ప్రకారం జిల్లా జడ్జి తో ప్రత్యేక వక్ఫ్ ట్రిబ్యూనల్ పెట్టి అన్ని కేసుల పరిష్కారం అయ్యేట్లు చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ సిఫార్సు అమలు చేయడం జరిగింది. వక్ఫ్ ట్రిబ్యూనల్ ఏర్పాటు చేయడం జరిగింది. వక్ఫ్ ఆస్థుల పరిరక్షణ ముస్లీమ్‌ల సంక్షేమం నిమిత్తం వక్ఫ్ బోర్డు అనుమతితో అడ్మినిస్ట్రేషన్ డెవలప్‌మెంట్, వెల్ఫేర్ విభాగంగా విభజన చేయాలి. ముగ్గురు జాయింట్ సెక్రెటరీలను నియమించాలి. ఈ సిఫార్సుని అమలు చేయడం జరిగింది. ఆర్థిక పరమైన కారణాల వల్ల ముగ్గురు జాయింట్ సెక్రెటరీలను నియమిరచడం లేదు. అడ్మినిస్ట్రేషన్ సైడ్ చూస్తే, ఎస్టాబ్లిష్‌మెంట్, అకౌంట్స్ సెక్షన్, బోర్డు సెక్షన్, కమిటి సెక్షన్, కంప్యూటర్ సెక్షన్. 1) Andhra and Rayalaseema , Protection Section, 2) Twin cities and Telangana. ఈ Development Section, Welfare Section is there. మూడు డిపార్ట్‌మెంట్స్‌గా విభజించడం జరిగింది. కాకపోతే, జాయింట్ సెక్రెటరీలను నియమించాలని అన్నారు. ఆర్థికపరమైన ఇబ్బంది ఉన్నందుకు అవి చేయలేకపోతున్నాము.

26 రికమండేషన్స్‌పై చదవమంటే చదువుతాను. కాపీలను సర్క్యులేట్ చేయమంటే చేస్తాను.

మిస్టర్ స్పీకర్ :- సభ్యునికి కాపీ సర్క్యులేట్ చేయండి.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ :- ఇన్ని సెక్షన్స్ పెట్టుకొని 81 వేల ఎకరాల ఆస్థులు దురాక్రమణలు జరుగుతుంటే ఏమి చేశారు? నేను గౌరవ ముఖ్యమంత్రి గార్ని అడిగేది ఏమంటే, మీ ప్రభుత్వం సహకరిస్తుందని, ముస్లిమ్స్ మీపై నమ్మకం పెట్టుకొని ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్నలు అడగండి. మిమ్మల్ని నేను మాట్లాడవద్దని అనడం లేదు. ప్రశ్న వేయండి.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ :-ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ వారు ఎండోమెంట్ ఆస్థులను కాపాడుతున్నారు. వారికి ఆ అధికారాలు ఇచ్చారు. ఈ ఎండోమెంట్ ఆస్థులు దురాక్రమణ చేస్తే అసిస్టెంట్ కమీషనర్ స్థాయి అధికారి ఆ దురాక్రమణలను తొలగించడానికి అధికారం ఉంది. వక్ఫ్ బోర్డు ఆస్థులు రెవెన్యూ అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నాయి. కాబట్టి, దురాక్రమణలు అవుతున్నాయి. కాబట్టి, వక్ఫ్ బోర్డుకి సమ్మరీ పవర్స్ ఇవ్వాలనే రికమండేషన్స్ ఉన్నాయి. మీరు ఎందుకు చేయరని అడుగుతున్నాను. వక్ఫ్ బోర్డు దగ్గర డబ్బు లేదు. కాబట్టి చేయడం లేదని అంటున్నారు. ఒక లక్షా, 45 వేల ఎకరాల భూమిని కాపాడాలంటే డబ్బు లేకుండా, సిబ్బంది లేకుండా ఎట్లా కాపాడతారు. కాబట్టి ఒక డిపార్ట్‌మెంట్‌ని క్రియేట్ చేయండి. మైనారిటీ వెల్ఫేర్ శాఖలో వక్ఫ్ డిపార్ట్‌మెంట్ పెడతారా. కమీషనరేట్ ఏర్పాటు చేస్తారా? దీనికి ప్రభుత్వం బాధ్యత తీసుకొని ఈ ఆస్థులను కాపాడుతుందనే క్లియర్ మెసేజ్ ఇవ్వండి. గవర్నమెంట్ ఆస్థుల దురాక్రమణలు ఔతున్నాయి.

శ్రీ ఫరీదుద్దీన్ అహమ్మద్ :- అధ్యక్షా, 86వేల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. అది ఇప్పుడు జరిగినవి కాదు. ఎప్పటి నుండో జరుగుతూ వస్తున్నాయి. కేవలం మా ప్రభుత్వం వచ్చిన తరువాత అన్యాక్రాంతమైనవి కావు. దీన్ని పరిరక్షించడానికి హౌజ్ కమిటి సూచనల ప్రకారంగా వక్ఫ్ కమీషనరేటు ఏర్పాటు చేయాలని చెప్పారు. దీన్ని చాలా మంది ముస్లీమ్ కమ్యునిటీ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. Wakf property is the property of God. ఇవి అల్లా ప్రాపర్టీ, కమీషనరేట్ ఏర్పాటు చేస్తే, టోటల్‌గా గవర్నమెంట్ ఆధీనంలోకి వస్తుంది. అలా చేయడానికి వీలు లేదు. ముస్లీంలు ప్రతిఘటిస్తున్నారు. అందుకని దీన్ని చేయలేకపోతున్నాము.

మిస్టర్ స్పీకర్ :- ఈ ఆస్థులను కాపాడడానికి ఇబ్బందేమైనా ఉందా అని సభ్యులు అడుగుతున్నారు. You can also examine if there is any possibility of strengthening your hands to protect the properties.

శ్రీ ఫరీదుద్దీన్ మహమ్మద్ :- అధ్యక్షా, సెకండ్ సర్వే పూర్తి అవుతోంది. 17 జిల్లాల్లో పూర్తి అయింది. మిగతా సర్వేలు అయిన తరువాత అక్కడ ఏ ప్రాపర్టీ ఉంది అన్న కరెక్ట్ పిక్చర్ వస్తుంది. తరువాత కమిటి సూచనలు ఉన్నాయి. బోర్డులో పెట్టాలని అన్నారు. ఇంకా డీసెంట్రలైజ్ చేయడానికి ప్రతి ఎమ్.ఆర్.ఓ. కార్యాలయంలో వక్ఫ్ ఆస్థుల ఎక్కడెక్కడ ఉన్నాయని తెలిపే బోర్డులను పెట్టడం జరుగుతుంది. దీని ద్వారా ఏ సర్వే నెంబరు దురాక్రమణలో ఉంది, ఏది లేదు అన్న వివరాలు ప్రజలకు తెలిసిపోతాయి. మా దగ్గర యాక్షన్ కమిటి పెట్టుకొన్నాము. దానికి కలెక్టర్ అధ్యక్షులుగా ఉంటారు. దీని ద్వారా ఎక్కడైతే ఆక్రమణలకు పాల్పడతారో వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.10.20

యాక్షన్ కమిటీ ఒకటి పెట్టాలని, దానికి వక్ఫ్ యాక్షన్ కమిటీకి కలెక్టరు అధ్యక్షులుగా చేసి, వారి ద్వారా మనం ఎక్కడైతే ఇలాంటి దురాక్రమణ చర్యలు జరుగుతున్నాయో వాటిని నివారించడానికె తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ : అధ్యక్షా, నేను ఆరోపిస్తున్నది, 10 సంవత్సరాల తర్వాత కూడా ఇంకా పరిస్థితి మెరుగు కాలేదు. 20 వేల ఎకరాల భూములు దురాక్రమణ ల పాలవుతున్నాయి. కలెక్టర్సుకు , రెవెన్యూ ఆఫీసర్సుకు వారికి రకరకాల డ్యూటీలు ఉంటాయి. వక్ఫ్ ప్రాపర్టీని కాపాడటం ఒక్కటే వారి డ్యూటీ కాదు. అందువల్ల మనం అనుకున్న విధంగా వారి నుండి సహాయం రావడం లేదు. అందువల్ల ఎండోమెంట్స్ వారికి ఉన్న పవర్సులాగా , పవర్సు వక్ఫ్ బోర్డు వారికి లేవు. కాబట్టి దీనిని కమీషనరుకు ఇవ్వకుండా, ఎండోమెంట్స్‌కు ఉన్న పవర్సులాగా వక్ఫ్ బోర్డుకు పవర్సు ఇవ్వండి.

షైత్రాయ్ హోటల్ వక్ఫ్ బోర్డు ప్రాపర్టీ. దానిని తొలగించడానికి , దానిని స్వాధీనం చేసుకునేందుకు మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? పంజగుట్టలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉండే భూమి వక్ఫ్ బోర్డు ప్రాపర్టీ. మరి దానిని దురాక్రమణల

నుండి కాపాడేందుకు ఏమి చర్యలు తీసుకున్నారు? బషీర్‌బాగ్‌లో కూడా వక్ఫ్ ప్రాపర్టీ ఉంది. ఆ విషయంలో ఏమి చర్యలు తీసుకున్నారు. హైదరాబాదులోని అత్తాపూర్ దర్గా వద్ద 488 ఎకరాల ప్రాపర్టీ ఉంది. అది ఆక్రమణకు గురయింది. మరి 10 సంవత్సరాల నుంచి జరుగుతున్నా వాటి విషయంలో మీరు ఏమిచర్యలు తీసుకున్నారు? దానిని ఏ విధంగా కాపాడతారు? మీ నుండి మాకు స్పెసిఫిక్ ఆన్సర్ కావాలి. ఈ విషయాలలో ఎప్పటిలోగా చర్యలు చేపడతారు? కనీసం మూడు నెలలో, ఆరు నెలలో సమయం తీసుకుని సంబంధిత వివరాలను మీరు సేకరించి ఆ రిపోర్టును హౌస్‌కు సబ్మిట్ చేయాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఫరిదుద్దీన్ మహమ్మద్ : అధ్యక్షా, ఇది హౌస్ కమిటీ రెకమెండేషన్సుకు సంబంధించిన ప్రశ్న. నేను జనరల్‌గా సమాధానం చెప్పాను. వారు స్పెసిఫిక్‌గా అడుగుతున్నారు. 170 ఎటిఆర్ రెకమెండేషన్సు ఉన్నాయి. వాటిని నేను సభ్యులకు పంపిస్తాను. వారడిగిన స్పెసిఫిక్ అంశాలు, దాని పైన చేపట్టబోతున్న చర్యల గురించి తెలియజేస్తాను.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ : వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఆస్తులను కాపాడాలని నేను వాటికి సంబంధించిన అంశాలను గూర్చి మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : గఫూర్ గారూ మీరు యాక్షన్ టేకెన్ రిపోర్టుకు సంబంధించి అడుగుతున్నారు.

శ్రీ ఫరిదుద్దీన్ మహమ్మద్ : వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ప్రాపర్టీస్‌కు సంబంధించి మనం ఏమీ చేయలేము. గతంలో తెలుగుదేశం హయాములో ఒక క్యాబినెట్ రిజల్యూషన్ చేశాము. అది చదివి వినిపిస్తాను. "General Administration (Cabinet) Department are informed that the above department's proposal has been examined in consultation with Law Department, Minorities Welfare Department, Government of India, Ministry of Home Affairs and after obtaining the orders in circulation through Principal Secretary, Minorities Welfare, Chief Secretary, R.& B., Chief Minister, it has been decided to drop the proposal to amend the A.P. Public Premises (Eviction and Unauthorised Occupation) Act, 1968 as the wakf property registered with the A.P.Wakf properties will not come under public premises." ఈ విధంగా మనకు కొన్ని అడ్డంకులు ఉన్నాయి. చట్టం పరిధిలో పని చేస్తున్నా చట్టం దీనికి అనుమతించడం లేదు. క్యాబినెట్ రిజల్యూషను చేసిన తర్వాత కూడా సెంట్రల్ గవర్నమెంటు దీనిని రిజెక్టు చేయడం జరిగింది. కాబట్టి దీనికి చట్టం చేయడానికి అవకాశం లేదు.

MR.SPEAKER: I have a suggestion. Gafoor Saab, you have lot of suggestions on this. We have a Committee on Welfare of Minorities. That Committee can take up the matter and discuss it. It can also make recommendations on that. The Hon'ble Minister came out with certain limitations. Anything beyond that, you please say.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : అధ్యక్షా, నేను కమిటీ రికమెండేషన్సు చేసిన దాని ప్రకారం మీరు వాటిని క్యాబినెట్‌లో క్లారిటీ ఇవ్వండి. ఎనభై వేల ఎకరాల ల్యాండు ఇది.

MR.SPEAKER: The Committee recommendations will be implemented and Action Taken Report submitted. దానిని సబ్మిట్ చేస్తామని అంటున్నారు. ప్రభుత్వం తరపున action taken report will be submitted. Once it is submitted, the Committee can examine it. If there are any more suggestions, they can be made to the Government.

## పూతలపట్టు – కాణిపాకం రోడ్డుపై ప్రమాదాలు

ప్రశ్న నెం. 98(4036)

శ్రీమతి  జి. కుతూహలమ్మ (వేపంజరి), శ్రీ పి. రామచంద్రా రెడ్డి (పీలేరు) – గౌరవనీయులైన హోం శాఖ  మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ. పుతల్‌పట్టు నుండి పలకూరు మీదుగా కాణిపాకం వెళ్లే రోడ్డు మార్గంలో అనేక ప్రమాదాలు  జరుగుతున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖా మంత్రి  ( శ్రీ కె. జానా రెడ్డి ):**

అ. 2005 వ సంవత్సరం నవంబరు నెల వరకూ రెండు రోడ్డు ప్రమాదాలు మాత్రమే జరుగగా నలుగురు  గాయపడినారు.

ఆ. ఎన్‌ఫోర్స్‌మెంటు పనిని  నిర్వహించడము వుతున్నది.  ఇంజనీరింగు లోపాలను  సరి చేయవలసిన చోట ఆర్ అండ్ బి ఇంజనీర్లు, రహ దారుల అధికారుల సహాయాన్ని తీసుకోవడం అవుతున్నది.  రోడ్డు భద్రతా వారోత్సవాన్ని,  అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అవుతున్నది.  ఈ రోడ్డు భాగంలో వాహనాల తనిఖీ కోసం ప్రత్యేక బృందాలను పంపడం అవుతున్నది.

డా. జి. కుతూహలమ్మ :  అధ్యక్షా, పూతలపట్టు  కాణిపాకం రోడ్లలో ప్రమాదాల గురించి వేసిన ప్రశ్న ఇది.  మంత్రి గారు రెండు ప్రమాదాలు మాత్రమే జరిగాయని జవాబు ఇచ్చారు.  మరి ఆ రెండు ఏ సంవత్సరలో జరిగాయి?  2005వ సంవత్సరంలో 2 ప్రమాదాలు అని చెప్పారు.  అవి అవాస్తవమని చెబుతున్నాను.  మంత్రి గారు ఏ సంవత్సరంలో జరిగాయో చెప్పలేదు.  2003వ సంవత్సరం ఏప్రిల్ మాసంలో పెద్ద యాక్సిడెంటు జరిగింది.  అప్పుడు మహిళా సంఘ అధ్యక్షురాలు శ్రీమతి శాంతమ్మ ఒక సంవత్సరం పాటు హాస్పిటల్లో ఉండేంత ప్రమాదానికి గురయ్యారు.  ఈ ప్రమాదం  కన్ను లొట్టపోయి ప్రాణాలు దక్కినట్లుగా ఆమెకు కాలు పోయి ప్రాణాలు దక్కడం జరిగింది.  ఈ విషయం ముఖ్యమంత్రి గారికి కూడా తెలుసు.  వారి సౌజన్యంలో సి.ఎం. రిలీఫ్ ఫండు నుంచి ఆమెకు ఆర్థిక సహాయం చేశారు.  అంతేకాకుండా చిన్న చిన్న ప్రమాదాలు రోడ్లు, రహదారులు  లేకపోవడంతో అక్కడ జరుగుతున్నాయి .  తిరుమల కొండకు వచ్చిన ప్రతి ఒక్క యాత్రికుడు కూడా కాణిపాకం గుడికి వస్తున్నారు.  దానిలో అనేకమంది మేధావులు, రాజకీయ నాయకులు, విఐపిలు, పసిపిల్లలు అందరూ కూడా ఈ రోడ్ల మీద ప్రమాదాలకు గురవుతున్నారు.  కాణిపాకం వచ్చి చంద్రగిరి నియోజకవర్గంలో అరుణ గారి నియోజకవర్గంలో, పూతలపట్టు నా నియోజకవర్గంలో ఉంది.  చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించిన రోడ్డు హోం మినిస్టరు గారికి సంబంధించి కాదు.  పంచాయతీ రాజ్ మినిస్టరు గారికి, ఆర్ అండ్‌బి మినిస్టరు గారికి సంబంధించింది.  దీనిలో కొంత ల్యాండ్ ప్రాబ్లెం ఉంది.  ఇది పురాతన కాలం నుంచి ఉంటున్న రోడ్డు.  కాబట్టి దీనిని వెడల్పు చేయడం కోసం  కొందరు ఇళ్లు కోల్పోవలసి వస్తుంది.  అందుకు వాళ్లు ఒప్పుకోవడం లేదు.  కొన్ని భూములు ఉన్నాయి.  నష్టపరిహారం వారికి ఇవ్వాలి. భూములకు ఇచ్చే నష్టపరిహం రెవిన్యూ శాఖకు వస్తుంది.  ఇళ్లు పడగొడితే హౌసింగు డిపార్టుమెంటుకు వస్తుంది.  కాబట్టి, ఇందులో 3,4 డిపార్టుమెంట్సుకు సంబంధించిన ఇష్యూస్ ఉన్నాయి.  వాటిని హోం మినిస్టరు గారు ఒక్కరే పరిష్కరించి చర్య తీసుకోలేరు.  అలాగే చంద్రగిరి నుండి నాబార్డు కింద రోడ్డు  వేస్తున్నారు.  రోడ్లు వేయాలంటే నిధుల కొరత ఉంది.  ఈ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే నిధులు ఎక్కువ కావాలి.  మంత్రులు అందరూ డిపార్టుమెంట్ల నుంచి తీసుకునే చర్యలను గురించి వివరించారు గానీ, ఇక్కడ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే రెండు మూడు శాఖలకు సంబంధించిన  వారు సహకరించాల్సి ఉంది.  గతంలో  ఇక్కడ పెద్ద ప్రమాదం జరిగింది.  ఆ ప్రమాదంలో  మా మహిళా సంఘ అధ్యక్షురాలు ప్రమాదం పాలు పడ్డారు.   అందువల్ల  పంచాయతీరాజ్‌శాఖ, రెవిన్యూ శాఖ , ఆర్‌అండ్ బి  శాఖ వారంతా పూనుకుని ఈ రోడ్లను వెడల్పు చేయడం, ప్రమాదాలను అరికట్టడం  చేయాలని  తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, 2003 సంవత్సరంలో రెండు ఇన్సిడెంట్సు జరిగాయి, అందులో చనిపోయిన వారు ఎవరూ లేరు. ముగ్గురు గాయపడ్డారు. 2004 వ సంవత్సరంలో మూడు ఇన్సిడెంట్సు జరిగాయి. అందులో ఇద్దరు చనిపోయారు. 2005 వ సంవత్సరంలో రెండు ఇన్సిడెంట్సు జరిగాయి. ఎవరూ చనిపోలేదు. నలుగురు గాయపడ్డారు. ఇప్పుడు సభ్యులు చెప్పినట్లుగా అరుణ గారి ఉద్దేశ్యం ఏమిటంటే ఆ రోడ్డును వెడల్పు చేయడంలో, అక్కడ వంపుతో కూడిన మలుపులు ఎక్కువగా ఉన్నాయి. దాని మూలంగా అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అందువల్ల అక్కడి వారు చాలా భయాందోళనలతో ఉన్నారు. ఇక్కడ బిటి రోడ్డు వేయడం, రోడ్డు వెడల్పు చేయాలని వారి భావం . సంబంధించిన మంత్రి గారు ఇక్కడే ఉన్నారు. వారు గమనిస్తూనే ఉన్నారు. వారికి నేను ఈ విషయమై తెలియజేస్తాను. రోడ్లను సక్రమంగా చేయడానికి సంబంధించిన విషయాలను సంబంధిత మంత్రులకు తెలియజేస్తాను.

ఉ.10.30

## ప్రకృతి వైపరీత్యాల బాధితులకు సహాయం

ప్రశ్న నెం . 99(4355)

శ్రీ జి.కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్) –గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రంలో ఈ సంవత్సరంలో సంభవించిన తీవ్ర అనావృష్టి, వరదలు, తుఫానులు వంటి ప్రకృతి విపత్తులకు గురైన బాధితులకు తోడ్పడడానికి సహాయ మందించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే ఈ విషయంలో ఇప్పటివరకు ప్రభుత్వం చేసిన కృషి ఏమిటి? అందిన నిధులు వివరాలేమిటి?

**రెవెన్యూ శాఖ మంత్రి (ధర్మాన ప్రసాదరావు)ః**

అ మరియు ఆ) సమాధానం సభా సమక్షంలో ఉంచడమయినది (అనుబంధము – 1)

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్రంలో గత సంవత్సరం పెద్ద ఎత్తున కరువు పరిస్థితిని మనం ఎదుర్కొవడం జరిగింది. మొత్తం 1128 మండలాలలో 816 మండలాలను కరువు మండలాలుగా మనం ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం క్రాప్ నష్టపోయింది. ఆ పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం సహాయం కోసం 1200 కోట్ల రూపాయలు, అదేవిధంగా 22.50 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం అడిగాము. అంత క్లియర్‌గా చెప్పలేదు నోట్‌లో లేదు, అది ఎంత ఇచ్చారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా వరదలు వచ్చినప్పుడు మనం అడిగింది ఎంత? వారు ఇచ్చింది ఎంత? సెప్టెంబరులో వచ్చిన వరదలు కారణంగా మనం కేంద్ర ప్రభుత్వాన్ని చాలా అడిగాము. ఒక్క అగ్రికల్చర్ డిపార్టుమెంటుకి 939 కోట్ల రూపాయలు నష్ట పోయిందని చెప్పారు. ఇరిగేషన్ డిపార్టుమెంటు 859 కోట్ల రూపాయలు నష్ట పోయిందని చెప్పారు. డ్రింకింగ్ వాటర్ కు సంబంధించి 183 కోట్ల రూపాయలు నష్ట పోయిందని చెప్పారు. 2698 కోట్ల రూపాయలు ఫస్టుఫేజ్‌లో నష్ట పోయిన పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వాన్ని ఎంత అడిగాము, కేంద్ర ప్రభుత్వం ఎంత ఇచ్చింది అనే విషయాన్ని మీ ద్వారా తెలియచేస్తున్నాను. మంత్రిగారు ఇచ్చిన నోట్‌లోక్లారిటీ లేదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, 23-9-05 న ప్రధానమంత్రికి సమర్పించిన నివేదికలో 2,470 కోట్ల రూపాయలు సహాయన్ని అర్థించడం జరిగింది. అలానే 12.74 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కోరడం జరిగింది. దాని మేరకు మళ్లీ వచ్చిన 17.10.05 విపత్తు మేరకు 500 కోట్ల రూపాయల మొత్తాన్ని 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కోరడం జరిగింది. కేంద్ర

ప్రభుత్వం ఎన్‌సిసిఎఫ్ నుంచి 100 కోట్లరూపాయల నగదు సహాయాన్ని, ఎస్.జిఆర్.పై క్రింద 150 కోట్ల రూపాయల విలువ గల 1.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. జాతీయ విపత్తుల అగంతుక నిధి నుండి 100 కోట్ల రూపాయలు కేంద్ర సహాయం విడుదల చేసింది. ఇది గాక రాష్ట్రంలో ఇదే పద్దు క్రింద ఇలాంటి అవసరాలు తీరుతున్నాయా లేదా అంటే ఇంకో కార్యక్రమం కూడా ఈ రాష్ట్రంలో జరుగుతుంది. నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ జరుగుతుంది. ఈరాష్ట్రంలో 8 జిల్లాల్లో సిమిలర్ సమస్యను ఎదుర్కొంటున్న ప్రాంతాలలోని కుటుంబాలకు ఆ పథకం రూపకల్పన చేయబడ్డది. దాంట్లో కూడా సుమారుగా 271 కోట్ల రూపాయలు అందుతుంది. 2,89,691 మెట్రిక్ టన్నులు ఫుడ్ గ్రైన్సు క్రింద అందుతున్నాయి. ఈరాష్ట్రంలో సి ఆర్ఎఫ్ నిధి ఉంటుంది. కెలామిటీస్ రిలీఫ్ ఫండ్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలసి ఏర్పాటు చేసుకున్న నిథి . రాష్ట్ర ప్రభుత్వం ఒక వంతు, కేంద్ర ప్రభుత్వం రెండు వంతులు సమకూరుస్తాయి. ఆ మొత్తం అంతా ఇప్పటికే ఖర్చు చేయడం జరిగింది. రాష్ట్రంలో వచ్చినటువంటి పరిస్థితులను ఎదుర్కోడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా అవసరాన్ని తీర్చగల్గుతుంది. ఇప్పుడు నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం దగ్గర రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు చేస్తుంది. ఆ సందర్భంలో కూడా నష్టాన్ని అంతా కూడా కేంద్ర ప్రభుత్వం సమకూర్చదు . రాష్ట్రాలకు కేవలం ఇన్‌పుట్సు రూపంలోను తాత్కాలికంగా ఎక్స్‌గ్రేషియా రూపంలో అందించడం జరుగుతుంది. అవి సమర్ధవంతంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది ఎంతయినా దానికి సంబంధం లేకుండా అవసరాలు అన్నిటిని సమర్ధవంతంగా తీర్చగల్గుతుంది. మీకు తెలుసు గడిచిన 10 సంవత్సరాలలో ఎప్పుడు లేని విపత్తులు రాష్ట్రానికి వచ్చాయి. ప్రతి విపత్తు సందర్భంలో కేంద్ర ప్రభుత్వం స్పందిస్తునే వున్నది. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన మేరకు కాకుండా ఎంత ఇచ్చినా మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ అనేక కార్యక్రమలు చేపట్టడం జరిగింది. సునామి వచ్చింది, గడిచిన కాలంలో ఎప్పుడు లేని విధంగా సునామి గురించి కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత అందితే కొంత జోడించి రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది. ఏ విపత్తు వచ్చినా కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా ఇవ్వకపోయినా ఇక్కడ అవసరాలు తీర్చడంలో ప్రజలను ఆదుకోవడంలో సంబంధించిన వర్గాలను ఆదుకోవడంలో సమర్ధవంతంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేసింది. మీకు తెలుసు శాసన సభలో ఆ విషయం చర్చకు రాలేదు అంటే ఎంత ఎఫెక్టివ్‌గా ఈప్రభుత్వం దానిని మేనేజ్ చేసిందో మీరు అర్ధం చేసుకోవచ్చు. ప్రతిపక్షాలు ప్రాధాన్యతగల అంశాన్ని చర్చించే శాసన సభలో ఆ సమస్య చర్చించ లేదు. ఇన్ని వర్షాలు, వరదలు వచ్చాయి, తరువాత కూడా ఎంత ఎఫెక్టివ్‌గా ప్రభుత్వం చేసిందో మీకు అర్ధం అవుతుంది. అందుచేత కేంద్ర ప్రభుత్వం ఎంత ఇచ్చింది, ఏమి ఇచ్చింది, అటువంటి విషయాలు అప్రస్తుతమని మనవిచేస్తున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, మనం ఖర్చు పెడుతున్నాము, మేము డబ్బులు ఇస్తున్నాము అనేటటువంటిది ఇది ఒక అంశం . కాని మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసినటువంటి న్యాయమైన నిధులు వస్తున్నాయా, లేదా అన్నది ప్రధానమైన అంశం . నేను రెండు విషయాలు చెబుతున్నాను. కరువుకు 1200 కోట్ల రూపాయలు అడిగితే 40 కోట్ల రూపాయలు ఇచ్చారు. అంటే మూడు శాతం ఇచ్చారు. మీరు 800 పైచిలుకు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. అనేకమంది రాష్ట్రం నుంచి వలస పోతున్నారు, అటువంటి పరిస్థితులలో మీరు 3 శాతం తీసుకొచ్చారు. మీరు 22.50 మెట్రిక్ టన్నుల బియ్యం అడిగితే 2 మెట్రిక్ టన్నులు ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు 2400 కోట్ల రూపాయలు మొదటసారి వచ్చినప్పుడు సహాయం అడిగాము, రెండవసారి 500 కోట్ల రూపాయలు అడిగాము, అంతా కలిపితే 229 కోట్ల రూపాయలు ఇచ్చారు. మొత్తం 3 వేల కోట్ల రూపాయలు అడిగితే 229 కోట్ల రూపాయలు వచ్చింది. మొదట విడత కరువు వచ్చినప్పుడు 2.20 మెట్రిక్ టన్నులు బియ్యం ఇచ్చారు. రెండవసారి 1274 వేల మెట్రిక్ టన్నులు బియ్యం కావాలని అడిగితే లక్షా 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం ఇచ్చారు. అదే విధంగా ప్రధాన మంత్రి మన రాష్ట్రానికి వచ్చినప్పుడు, చనిపోయిన వాళ్లకి ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు. మొత్తం మొదటి ఫేజ్‌లో 117 మంది చనిపోయారు, రెండవ ఫేజ్‌లో 86 మంది చనిపోయారు. ఇంతవరకు ఎక్స్‌గ్రేషియో ఎంతమందికి వచ్చింది? కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసినటువంటి విషయాన్ని చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నేను నోట్‌లో చెప్పిన విషయాలే ప్రస్తావన చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అప్పుడప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మెమొరాండం ద్వారా ఎంత మొత్తం కోరింది అన్నది వారు చదివారు. ఎంతెంత ఎమౌంట్ రిలీజ్ అయినది, ఎన్ని ఆహార గింజలు ఇచ్చారో వారికి తెలుసు. ఇకపోతే ప్రధానమంత్రి ప్రకటించిన ఎక్స్‌గ్రేషియో కూడా ఎంతమందికి రాష్ట్ర ప్రభుత్వం కోరింది అన్నారు. విపత్తులలో చనిపోయిన అందరికి ప్రధానమంత్రి ప్రకటించిన సహాయ నిధి నుంచి డబ్బు అందింది అందరికి డిస్‌బర్సు చేయడం కూడా జరిగింది.

ఉ.10.40

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నేను పొలిటికల్‌గా మాట్లాడటంలేదు. మంత్రిగారి సమాధానం అసంపూర్తిగా ఉన్నది. మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంనుండి నిధులు రాబట్టడంలో అసమర్థత చూపిస్తున్నదా? నిర్లక్ష్యం చూపిస్తున్నదా? కేంద్రాన్ని అడగాలంటే భయపడుతున్నారా? మన రాష్ట్రానికి అందవలసిన నిధులు రాబట్టడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారు? మన ఎమ్.పి., ఎమ్.ఎల్.ఎ.లు ఏమి చేస్తున్నారు? ఏమైనా విపత్తులు సంభవించినప్పుడు రాష్ట్రానికి న్యాయంగా రావలసిన నిధులు తప్పనిసరిగా రాబట్టాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: రాష్ట్ర ప్రభుత్వం తరపున జరగవలసినవి అన్నీ సవ్యంగానే జరుగుతున్నాయి. కేంద్రప్రభుత్వం కూడా సముచితమైన రీతిలో స్పందించటం జరిగింది. రూరల్ డెవలప్‌మెంట్ మినిస్టర్ దీని విషయమై మాట్లాడటం జరిగింది. వచ్చే సంవత్సరం మరొక 5 జిల్లాలను తీసుకోవటానికి వారు అంగీకరించారు. ఈ విషయంలో కేంద్రప్రభుత్వంతో మాట్లాడాము, సబ్ కమిటి సభ్యులతో మాట్లాడాము. ప్రధానమంత్రిని కూడా కలవటం జరిగింది. రాష్ట్రప్రభుత్వ వైఫల్యం లేదు. నేను చెప్పాల్సిన అవసరం లేదు, రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాలు చూస్తే మీకే అర్థమౌతుంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ప్రక్క రాష్ట్రాలవారు ఎంత తీసుకుంటున్నారు? కర్ణాటకకు రూ.100 కోట్లు వచ్చింది. మనకు ఎందుకు రావటంలేదు? అధ్యక్షా, నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: మీరు అడిగినవాటికి మినిస్టర్‌గారు రిప్లై చెప్పారు. Now Question No.4242, Minister for Revenue.

## కాకినాడ డీప్ వాటర్ పోర్టులో లాగుడు పడవలు, బోట్ల కాంట్రాక్టు

ప్రశ్న నెం.100 (4242)

సర్వశ్రీ టి. గోపాలకృష్ణ (పెద్దాపురం), ఎస్. ఉదయభాను (జగ్గయపేట), బి. కృష్ణార్జునచౌదరి (ఆలమూరు), టి. నరసింహం (జగ్గంపేట) – గౌరవనీయులైన రోడ్లు, భవనాలు, ఓడరేవులశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) కాకినాడ డీప్ వాటర్ పోర్ట్‌లో టగ్‌లు, పడవలకు సంబంధించి కాంట్రాక్టు విధానాన్ని అనుసరిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ కాంట్రాక్ట్ వివరాలేవి?

ఇ) కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ మొత్తాన్ని క్రమబద్ధంగా ప్రభుత్వానికి చెల్లిస్తున్నారా?

**రోడ్లు, భవనాలు, ఓడరేవులశాఖామంత్రి తరపున రెవెన్యూశాఖామంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) అవునండీ.

ఆ) టెర్మినల్ నిర్వహణ అమలు, మేనేజ్‌మెంట్‌లకు సంబంధించి మెస్సర్స్ కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్ అధీకృతదారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనుండి అనుమతి పొందింది.

ఇ) మెస్సర్స్ కె.ఎస్.పి.ఎల్. మరియు మెస్సర్ ఓషన్ స్పార్కిల్ లిమిటెడ్ (కాంట్రాక్టర్) హైదరాబాద్ మధ్య ఒప్పందం ఉంది. ఇందులో ప్రభుత్వానికి ప్రమేయం లేదు. అందించిన సర్వీసుల నిమిత్తం కాంట్రాక్టర్‌కు మెస్సర్స్ కె.ఎస్.పి.ఎల్. ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుంది.

శ్రీ తోట గోపాలకృష్ణ: అధ్యక్షా, ప్రశ్న వేసే ముందు నేను మీద్వారా సి.ఎమ్.గారిని ఒక చిన్న విషయం అడగాలని అనుకుంటున్నాను. సి.ఎమ్.గారు వినాలి. అదేమంటే మేము ఎన్నికల్లో ప్రజలముందుకు వెళ్లినప్పుడు ఎన్నికల్లో గెలిస్తే రైతులకు కరెంట్ ఫ్రీగా ఇస్తామన్నాము. అప్పుడు అపోజిషన్‌వారు షాక్ కొడుతుందేమో అన్నారు. జలయజ్ఞం చేస్తామంటే అందులో మునిగిపోతారేమో అన్నారు. మూడవ విషయం ఏమన్నామంటే కౌన్సిల్ తీసుకువస్తామన్నాము. మెడికో లీగల్ కేసు పెడతారని అన్నారు. ఇచ్చిన ప్రామిస్‌లు మూడింటినీ నెరవేర్చినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను.

ఇక అసలు విషయానికి వస్తాను. 1996వ సంవత్సరంలో రెండు టగ్స్, ఒక పైలట్ లాంచ్ గవర్నమెంట్‌వారు కాకినాడు సీ పోర్ట్ కోసం కొనుగోలు చేయటం జరిగింది. మార్చి 31, 1999 నాడు కాకినాడ సీ పోర్ట్ వారితో కాంట్రాక్ట్ బేసిస్‌మీద వెళ్లటం జరిగింది. ఆవిధంగా వెళ్లినప్పుడు 1-4-1999 నాడు వాటికి అవి హేండోవర్ చేయబోతే ఆనాడు కాకినాడ సీ పోర్ట్‌వారు ఆ రెండు టగ్స్, పైలట్ షిప్ తమకు అవసరం లేదని చెప్పారు. అప్పుడు గవర్నమెంట్‌వారు ఎట్టి పరిస్థితుల్లో వాటిని తీసుకోవాలని చెప్పిన తరువాత వారు ఒక కాంట్రాక్ట్‌కు వచ్చారు. ఆ కాంట్రాక్ట్ ప్రకారం ప్రతి నెలా వారు డబ్బు చెల్లించవలసి ఉంటుంది, లీజు ఇవ్వాలి. లీజు కట్టటంలో జాప్యం జరిగితే ఇంట్రెస్ట్ కూడా కట్టాలని చెప్పారు. వారు అది చేశారా? నయాపైసా కూడా కట్టలేదు.

2004 ఫిబ్రవరిలో ఆడిట్‌వారు ఈ విషయంపై తప్పుపట్టారు. ఇన్ని కోట్ల రూపాయలను వదిలేయటానికి కారణం ఏమిటని అడిగారు. ఆ సందర్భంగా కొంత డబ్బు కట్టారు. సుమారు రూ.60 కోట్లవరకు కట్టవలసి ఉండగా రూ.25 కోట్ల వరకు మాత్రమే కట్టారు. మిగిలిన డబ్బు ఏమైనదో తెలియదు. మినిస్టర్‌గారు మాట్లాడుతూ మెస్సర్ ఓషన్ స్పార్కిల్ లిమిటెడ్‌తో డీలింగ్‌కు వెళ్లటం జరిగిందన్నారు. గవర్నమెంట్ కె.ఎస్.పి.ఎల్.తో కాంట్రాక్ట్ కుదుర్చుకోవటం జరిగిందిగాని ఓషన్ స్పార్కిల్ లిమిటెడ్‌తో కాదు. వారు మధ్యలో ఎందుకు వచ్చారు? ఎందుకు వచ్చారో నాకు తెలియదు. ఈ ఓషన్ స్పార్కిల్ లిమిటెడ్ ఎవరిది? రెండువ ప్రశ్నలో కాంట్రాక్ట్ వివరాలు ఏమిటని ప్రశ్నిస్తే చెప్పలేదు. మూడవ ప్రశ్నలో కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ మొత్తాన్ని క్రమబద్ధంగా ప్రభుత్వానికి చెల్లిస్తున్నారా అన్నదానికీ సరైన సమాధానం చెప్పలేదు. ఈవిధంగా జరిగితే డబ్బు ఎక్కడకు పోతుందో మీరు ఒక్కసారి ఆలోచించండి. మరొక్క విషయం ఏమంటేనండీ ఈనాడు తోట గోపాలకృష్ణ కొడుకు విషయమైతే ఎమ్.ఎల్.ఎ.గారి అబ్బాయి చేశారని అంటున్నారు. కాని ఈ ఓషన్ స్పార్కిల్ లిమిటెడ్ వెనుక ఏ మాజీ మినిస్టర్‌గారి కొడుకు ఉన్నారో మాకు చెప్పాలి. ఆ విషయం మినిస్టర్‌గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ అగ్రిమెంట్ ఒకసారి వారికి హేండోవర్ చేసిన తరువాత మేనేజ్‌మెంట్‌లో ఎక్కడా రాష్ట్రప్రభుత్వానికి సంబంధం లేదు. టగ్స్, బోట్స్‌ను వారు వేరే ఆర్గనైజేషన్‌కు కాంట్రాక్ట్‌కు ఇచ్చారా, లేదా అనే విషయం మనకు సంబంధం లేదు. ఒరిజినల్ అగ్రిమెంట్ ప్రకారం అప్పచెప్పే ముందు ఎక్విప్‌మెంట్ చూస్తే 3 టగ్స్, 1 క్రూయిజ్, 2 ట్రైన్స్, 3 లాంచర్స్ ఉండేవి. వీటి కాస్ట్ దాదాపు రూ.22.42 లక్షలుగా ఎస్టిమేట్ చేశారు. దానిని కె.ఎస్.పి.ఎల్. వారు చెల్లించారు. అయితే ఒరిజినల్ దాంట్లో ఉన్నటువంటి డేట్‌కు చెల్లించలేదనేది ఉంది. 7.2 కండిషన్ ప్రకారం 2% వడ్డీ కూడా వసూలుచేయాలని ఉన్నది. అయితే అప్పుడు ఉన్న కాంట్రాక్టర్ ఈ కాంట్రాక్ట్‌ను మాడిఫై చేయమంటూ కొన్ని కన్‌సెషన్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వంవద్దకు రావటం

జరిగింది. అప్పుడు మీరు కూడా ఉన్నారు. అప్పుడు పెద్ద గొడవ కూడా జరిగింది. ఆనాడు అపోజిషన్‌లో ఉన్న మేము పెద్దయెత్తున యాజిటేట్ చేశాము. 2002లో జి.ఓ.72 ఇస్తూ ఆనాటి ప్రభుత్వం రివైజ్డ్ అగ్రిమెంట్ ఎంటరై మరికొన్ని కన్‌సెషన్స్ ఎలౌ చేయటం జరిగింది. ఆ ప్రకారం వారు కన్‌సెషన్స్ పొందారు. రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం జరిగింది. ఆనాటి ప్రభుత్వం మాడిఫైడ్ అగ్రిమెంట్ చేసి కన్‌సెషన్స్ ఇవ్వటానికి అంగీకరించింది. అందువల్ల రాష్ట్రప్రభుత్వం నష్టపోవటం జరిగిందని ఆనాడే చెప్పాము. ఇప్పటికిప్పుడు దానిని తిరగతోడటానికి సాధ్యపడదు. ఇంతకంటే ప్రభుత్వం చేయగలిగింది ఏమీలేదని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ తోట గోపాలకృష్ణ: కేన్సిల్ చేయమని చెప్పటంలేదు. మనకు రావలసిన డబ్బు కనీసం ఇప్పుడైనా వసూలుచేయవలసిన బాధ్యత మనపైన ఉన్నది. ముందు ఇచ్చిన దానికి సంబంధం లేదు. ఈనాడైనా ఆ డబ్బు రాబట్టవలసిన బాధ్యత మనపైన ఉన్నదా, లేదా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఆ మాడిఫైడ్ అగ్రిమెంట్ ప్రకారం అప్ టు డేట్ ఎమౌంట్ పే చేసే కార్యక్రమం జరుగుతోంది.

శ్రీ తోట గోపాలకృష్ణ: అధ్యక్షా, మనం కాంట్రాక్ట్ బేసిస్ మీద ఇది వారికి ఇచ్చాముగాని టోటల్‌గా out rightగా మనం ఇవ్వలేదు. ఆనాడు కాంట్రాక్టర్ ఏమన్నారంటే లీజుకు తీసుకుని ఇంట్రెస్ట్ పే చేస్తామని అన్నారు. ఆ డబ్బు అయినా రావాలి కదా? రూ.60 కోట్లకుగాను రూ.25 కోట్లవరకు కట్టారు. మిగిలిన రూ.35 కోట్లు ఏమైపోయింది? ఎక్కడకు పోయింది?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, కాంట్రాక్ట్ ప్రకారం ఆ ఎక్విప్‌మెంట్‌ను వేల్యూను ఎస్టిమేట్ చేశారు. దానిని రూ.22.46 కోట్లగా ఎస్టిమేట్ చేశారనే విషయం వ్రాశారు. ఇది కట్టవలసిన టైమ్‌లో కట్టకుండా సబ్‌సీక్వెంట్‌గా రాష్ట్రప్రభుత్వానికి ఒక దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ కన్‌సెషన్స్ సరిపోవని, మరికొన్ని ఎలౌ చేయమని అడిగారు. 2002లో రాష్ట్ర ప్రభుత్వం ఈ కంపెనీకి మరికొన్ని కన్‌సెషన్స్ ఇవ్వటం జరిగింది. దానిమేరకు ఇంట్రెస్ట్‌ను వేవ్ చేయటం జరిగింది. చెల్లించవలసిన రూ.26 కోట్లు ఇంట్రెస్ట్ లేకుండా చెల్లించే కార్యక్రమం జరిగింది. ఈ ఎక్విప్‌మెంట్‌ను వేల్యూ చేయటంలో కండిషన్స్ ప్రకారం వేల్యూ చేసినట్లుగా ఉన్నది. ఇప్పుడు చెల్లించవలసిన మొత్తం కూడా ప్రాంప్ట్‌గా చెల్లిస్తున్నట్లు కన్పిస్తోంది. ఎక్కడైనా డ్యూస్ ఉన్నట్లయితే ఈ కరెంట్ ఇయర్‌లో అదంతా వసూలుచేస్తాము.

శ్రీ తోట గోపాలకృష్ణ: అధ్యక్షా, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌ద్వారా రూ.300 కోట్లు అప్పు తీసుకురావటం జరిగింది. ఈ డబ్బును మన ప్రభుత్వం కట్టాలా లేక సీ పోర్ట్స్‌వారు కట్టాలా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌నుండి డబ్బు తీసుకున్నాము. అది మనమే కట్టాలి. మనం ఎంటరయ్యాము కాబట్టి ఆ డబ్బు మనమే కట్టాలి. అయితే రాష్ట్ర ప్రభుత్వం దీని విషయంలో చాలా నష్టపడుతుందనేది చెప్పాము.

ఉ.10.50

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## రాష్ట్రంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో నిధుల దుర్వినియోగం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.100-ఎ(4353-ఎం)

Smt. V.Sunitha Laxma Reddy (Narsapur), Sri G. Chinna Reddy (Wanaparthy), Smt. G. Kutuhalamma, Sri R. Suryaprakasa Rao (Rajahmundry) and Sri N. Manohar (Tenali) - Will the Hon'ble Minister for Rural Development be pleased to state:

a) Whether it has been brought to the notice of the Government that crores of rupees have been misappropriated by the officials in construction of individual toilets in the state?
b) The number of individual toilets that have been constructed by the Government in the State and the modalities adopted in this regard; and
c) If so, the action taken by the Government in this regard?

**MINISTER FOR RURAL DEVELOPMENT (SRI D. SRINIVAS):**

a) No sir.
b) So far 30.47 lakh I.S.Ls., have been constructed in the state. The prescribed sharing pattern by Government of India is:

| | |
|---|---|
| G.O.I. | Rs.175/- |
| State Govt. | Rs.125/- |
| Beneficiary | Rs.125/- |
| Total | Rs. 625/- |

However, the State Government is providing additional amount so that the I.S.Ls., can be constructed in complete shape. This additional amount is given in terms of cash and rice.
c) Does not arise.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలోని మహిళలుటాయ్‌లెట్స్ లేక బయటికి వెళ్లడం సమాజానికి తలవంపు అనే వుద్దేశంతో ఈ ఇండివిడ్యువల్ శానిటరీ లెట్రిన్స్ శాంక్షన్ చేయడం జరిగింది ఇది ఒక మంచి ప్రోగ్రామ్. దేశంలోని అన్ని రాష్ట్రాలలో కూడా ఈ పథకం అమలు విషయంలో మన రాష్ట్రం ఆదర్శవంతంగా నిలిచికేంద్రం యొక్క ప్రశంసలను కూడా పొందడం జరిగింది కాని ఈ ఇండివడ్యువల్ శానిటరీ లెట్రిన్స్ నిర్మాణం విషయంలో కూడా అవినీతి, అక్రమాలు, కుంభకోణం జరగడం చాలా సిగ్గుచేటైన విషయం. ఏదైనా అవినీతి జరిగితే అవినీతి కంపు కొడుతోంది అంటారు. కాని ఈ ఇండివిడ్యువల్ శానిటరీ లెట్రిన్స్ నిర్మాణం విషయంలో మాత్రం కంపుకు కూడా అవినీతి కొట్టించిన ఘనత మాత్రం తెలుగుదేశం పార్టీ వారిదే అని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కాని మంత్రి గారి సమాధానంలోమాత్రం ఎటువంటి కుంభకోణాలు, అక్రమాలు జరగలేదని చెప్పడం జరిగింది. కాని ఈ ఐ ఎస్ ఎల్ నిర్మాణం విషయంలో గతంలో చాలా అవినీతి, అక్రమాలు జరిగాయి. ఈ పథకం క్రింద పనికి ఆహారం బియ్యాన్ని టై అప్ చేసుకొని కొంత డబ్బు, కొంత బియ్యం ఇవ్వడం జరిగింది. కాని గ్రామాల్లో మాత్రం కొంతమందికి డబ్బు ఇస్తే బియ్యం ఇవ్వలేదు. మరి కొంతమందికి బియ్యం ఇస్తే డబ్బు ఇవ్వలేదు. మేము గ్రామాల్లోని మహిళలకు ఈ పథకం క్రింద లెట్రిన్స్ కట్టించుకొమ్మని ఎంకరేజ్ చేయడం జరిగింది కాబట్టి మామాటలు నమ్మి ఈ పథకం క్రింద ఇండివిడ్యువల్ టాయ్‌లెట్స్ కట్టించుకున్న వాళ్లకు చాలా మందికి ఇంకా బిల్లులు చెల్లించని పరిస్థితి వుంది. మేము ప్రజల దగ్గరకు వెళ్లినప్పుడు వాళ్లంతా ఇంకా చెల్లించని బిల్లుల కోసం మమ్మల్ని నిలదీసే పరిస్థితి ఏర్పడింది.

కొన్ని గ్రామాలలో అయితే కొన్ని ఇళ్లు మాత్రమే వుండగా అంతకంటే ఎక్కువ సంఖ్యలో మరుగుదొడ్లను నిర్మించినట్లు దొంగ రికార్డులు సృష్టించి ప్రభుత్వాన్ని మోసాలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. మంత్రి గారు ఇప్పటివరకూ 30 లక్షల 47

వేల ఐ.ఎస్.ఎల్స్ నిర్మించడం జరిగిందని చెప్పారు. వాస్తవంగా  మన గవర్నమెంటు వచ్చిన తరువాత  కొన్ని జిల్లాలలో అంటే మా మెదక్ జిలాలో ఈ లెట్రిన్స్  నిర్మాణం విషయంలో జరిగిన అవకతవకల గురించి  జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళితే ఆయన ం ఎంక్వయిరీ చేయించడం జరిగింది. ఆ సందర్భంగా  పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేయడం జరిగింది. సర్పంచ్‌లకు నోటీసులు కూడా ఇవ్వడం జరిగింది.  వారి నుండి డబ్బులు కూడా రికవరీ చేసి  లెట్రిన్స్ కట్టిన వారికిబిల్లుల క్రింద  ఆ డబ్బులు చెల్లించడం జరిగింది.  కాబట్టి దీనిపైన సమగ్రమైన ఎంక్వయిరీ చేయించి  అవకతవకలు చేసిన వారి నుంచి  ఆ డబ్బును రికవరీ చేయించి ఇంకా  బిల్లులు చెల్లించని వారి  బిల్లులు చెల్లించడానికి ఆ డబ్బును వినియోగించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.  ఈ లెట్రిన్స్ నిర్మాణంలో జరిగిన అక్రమాల గురించి  మహబూబ్‌నగర్ జిల్లా బిజినేపల్లి మండలం కారుకొండ గ్రామంలో  వంద టన్నుల బియ్యాన్ని  అమ్ముకున్నట్లు,  అదే విధంగా  మొత్తం 350 ఇళ్లు ఉండగా  500 పైన మరుగుదొడ్లు నిర్మించినట్లు నారాయణ రెడ్డి అనే వ్యక్తి  కంప్లెయింట్ చేసి ఎంక్వయిరీ చేయించాలని కోరి నట్లు  పేపర్‌లలో వచ్చింది.  కంప్లెయింట్ చేసినందువల్ల  ఆ  నారాయణరెడ్డి అనే వ్యక్తి మీద తెలుగుదేశం పార్టీ వారు  ఇబ్బందులు సృష్టిస్తున్నారు. టి.డి.పి వారి నుండి ఆయనకు రక్షణ లేకుండా పోతున్నది. ఇలాంటి విషయాలన్నింటిలో తగిన చర్య తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నాదెండ్ల మనోహర్:  అధ్యక్షా,  గ్రామాలలో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల అపరిశుభ్రత వ్యాపించి ప్రజలు అనేక రోగాల బారిన పడే పరిస్థితి వుంది.   ప్రభుత్వం లెక్కల మేరకు  వెయ్యి మంది ప్రజలలో సుమారు 74 మంది ఇలాంటి రోగాల వలన మరణిస్తున్నారు.  మరుగుదొడ్లను గ్రామాలలో నిర్మించి ప్రజలు  రోగాల బారిన పడకుండా చేయాలనే ఉద్దేశ్యంతో తీసుకొచ్చిన పథకం ఇది.  మంత్రి గారేమో  ఈ  పథకం క్రింద గతంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని అన్నారు. లాస్ట్ ఇయర్ మార్చి వరకు 22 లక్షల మరుగుదొడ్లు కడతామనిటార్గెట్‌గా నిర్ణయించి వాటిని కట్టడానికి గత ప్రభుత్వం వాగ్దానం చేసింది. లాస్టియర్ వరకు ఎన్ని కట్టారు?   అందులో యాక్చువల్‌గా సానిటేషన్ కోసం ఎన్ని యూజ్ చేస్తున్నారు? ఈ విషయానికి సంబంధించి మంత్రి గారి వద్ద ఏమైనా లెక్కలున్నాయా?  ఎందుకంటే, నాకు తెలిసిన సమాచారం ప్రకారం వీటిని చాలావరకు ఇండివిడ్యువల్  టాయిలెట్స్‌గా కట్టినట్లు రికార్డులలో చూపించినప్పటికీ వాటిని కేవలం గోడౌన్స్‌గాను లేక ఎక్స్‌ట్రా రూమ్స్‌గా వాడుతున్నారు. దీని గురించి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా.జి. చిన్నారెడ్డి:  అధ్యక్షా,  గౌరవమంత్రివర్యులు ఇచ్చిన సమాధానం చాలా సత్యదూరంగా ఉంది.  గౌరవనీయ మంత్రివర్యులు డి.శ్రీనివాస్ గారి నుండి ఈ రకమైన సమాధానాన్ని నేను ఎప్పుడూ ఎక్స్‌పెక్ట్ చెయ్యలేదు.  అధ్యక్షా,  ఈ రాష్ట్రంలో ప్రభుత్వం నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్ల సంఖ్య ఎంత అంటే,  రాష్ట్రంలో ఇప్పటి వరకూ ముప్పై లక్షల  నలభై ఏడు వేల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందని గౌరవ మంత్రివర్యులు తెలియజెయ్యడం జరిగింది. అయితే, నాకున్న సమాచారం మేరకు ఈ రాష్ట్రంలో  ఒక కోటి ముప్పై లక్షల ఇళ్లు ఉంటే,  ఇప్పటి వరకూ యాభై అయిదు లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టడం జరిగింది. దానితోబాటు  కేవలం  2004-05 సంవత్సరానికే  దాదాపుగా  39 లక్షల  మరుగుదొడ్లు కట్టాలనే లక్ష్యం పెట్టుకుంటే దాదాపుగా 2004 నవంబర్ వరకే ఇరవై లక్షలు పూర్తి అయ్యాయి. 2005 మార్చి వరకు మిగతా 19 లక్షలు పూర్తి చేస్తామనే మాటను ఆ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన సెక్రటరీ గారు  ప్రకటించడం జరిగింది.  తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను. 2004-05లో ఏవైతే మిగిలిన 20 లక్షల  మరుగుదొడ్లలో  2005 మార్చి వరకు అన్ని పూర్తయ్యాయా లేక ఇంకా పెండింగ్‌లో ఉన్నాయా? పెండింగ్‌లో ఉంటే ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? 2005-06 మార్చి నాటికి లక్ష్యం ఎంత?  ఇందులో ఎన్ని ఇళ్లు మనం పూర్తి చేయవలసి ఉంది?  అందులో ఎన్ని మరుగుదొడ్లు కట్టవలసి ఉంది?  2004-05 సంవత్సరానికి ఉండే లక్ష్యంలో విజయనగరం, కృష్ణా,గుంటూరు, నిజామాబాద్, ఖమ్మం  జిల్లాలలో  నవంబర్ వరకే టార్గెట్ అచీవ్ అయ్యారు.  మిగిలిన జిల్లాలలో ఇంకా పూర్తి కాలేదు?  మంత్రి గారి స్వంత జిల్లా అయిన నిజామాబాద్‌లో టార్గెట్ అచీవ్ అయ్యారు కాబట్టి  మిగిలిన అన్ని జిల్లాలలో కూడా  అచీవ్ అయ్యారని మంత్రి గారు భావిస్తున్నారేమో?  కాబట్టి ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో చెప్పాలని మంత్రి

గారిని కోరుతున్నాను. అదేవిధంగా పెండింగ్‌లో వున్న వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలని కూడా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

ఉ.11.00

అందులో ప్రధానమైన విషయమేమంటే, ఈ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు. ఇది ఎంతో శోచనీయం . మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి కొంత డబ్బు, కొంత బియ్యం ఇవ్వడం జరుగుతోంది. ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి రెండున్నర క్వింటాళ్ల బియ్యం ఇస్తున్నాం . కాని ఈ వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టకుండా బియ్యాన్ని పెద్ద ఎత్తున కాజేస్తున్నారనే విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఒక చిన్న ఉదాహరణ – మహబూబ్‌నగర్ జిల్లాలో బిజినేపల్లి అనే మండలంలో 16 గ్రామాలలో మొత్తం 2977 మరుగుదొడ్లు మంజూరు చేయడం జరిగింది. ఒక్కొక్క దానికి రెండున్నర క్వింటాళ్ల బియ్యం ప్రకారం లెక్కేసుకున్నా, 2977 మరుగుదొడ్లకు అవసరమయ్యే బియ్యం 7444.50 క్వింటాళ్లు అవుతుంది. 7444.50 క్వింటాళ్ల బియ్యం అవసరమయ్యే చోట అక్కడ ఉండే అధికారులు 26923.97 క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. అవసరమున్న దానికంటె ఎంత బియ్యం ఎక్సెస్ పంపిణీ జరిగిందంటే, 19479.47 క్వింటాళ్ల బియ్యం అంటే దాదాపు 20వేల క్వింటాళ్ల బియ్యం అదనంగా పంపిణీ చేయడం జరిగింది. ఇది కేవలం మనకుండే టార్గెట్ 2977 అనుకుంటేనే. ఈ 2977 లో కూడా సావు వంతు కూడా నిర్మాణం జరగలేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈవిధంగా ఎక్సెస్ ఇచ్చిన 20వేల క్వింటాళ్ల బియ్యం ఖరీదు రూ. 2కోట్లు . రూ. 2కోట్ల విలువైన బియ్యాన్ని అదనంగా అధికారులు ఇవ్వడం జరిగింది. కేవలం ఒక్క మండలంలోనే రూ. 2కోట్ల విలువైన బియ్యం దుర్వినియోగమైతే ఎలాంటి అవినీతి లేదని మంత్రిగారు చెప్పడం చాలా శోచనీయం .

సార్, గతంలో పనికి ఆహార పథకం క్రింద మన రాష్ట్రానికి దాదాపు రూ. 3వేల కోట్ల విలువైన బియ్యం మన రాష్ట్రానికి వచ్చింది. ఏవిధంగా పనులు జరిగాయి, ఏవిధంగా మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందనే విషయంపై Overseas Development Institute ఇచ్చిన రిపోర్టులో చాలా క్లియర్‌గా చెప్పారు. As per Overseas Development report " 60% of the rice had been misused by the ruling party legislators, leaders and ministers. " Public acquisitions against specific politicians, for example a ★★*

(INTERRUPTIONS)

MR. SPEAKER: Let the Minister reply. Before that I want to make it clear that allegations made against any Member without a notice will not be entertained and will be expunged.

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా కీలకమైన అనుబంధ ప్రశ్నలు అడగడం జరిగింది. ప్రధానంగా నేనేదైతే 30.47 లక్షలఐఎస్ఎల్స్ నిర్మాణం జరిగిందని చెప్పానో అవి బిపిఎల్ ఫ్యామిలీస్‌కు సబ్సిడీతో నిర్మించబడిన ఐఎస్ఎల్స్ . సొంతంగా గాని, అదనంగా చేసుకున్నవి ఈ డిపార్టుమెంటుకు సంబంధించనవి కావు. గౌరవ సభ్యులు మనోహర్‌గారు యుటిలైజేషన్ గురించి అడిగారు. ఇది వాస్తవమైన మాట ఎందుకంటే దీన్ని చాలా యాంబీషియస్ ప్రోగ్రాముగా మొదలు పెట్టడం జరిగింది. వాస్తవంగా గవర్నమెంటు ఆఫ్ ఇండియా పేట్రన్ ప్రకారం దీని కాస్ట్ రూ. 625లు . గవర్నమెంటు ఆఫ్ ఇండియా షేర్ రూ. 375లు, స్టేటు గవర్నమెంటు షేర్ రూ. 125లుంటే దాన్ని రూ. 375లు చేసి, బెనిఫీషియరీ కంట్రిబ్యూషన్ రూ. 125లుంటే దాన్ని రూ. 300 లకు పెంచి, సుమారు రెండున్నర క్వింటాళ్ల బియ్యం అంటే రూ. 2వేల విలువైన బియ్యం ఇచ్చి ఒక్కొక్క ఐఎస్ఎల్ కు రూ. 3050 ల ఖరీదయ్యే రకంగా కన్‌స్ట్రక్ట్ చేయడం జరిగింది. యుటిలైజేషన్ కు సంబంధించి అవగాహన చేసుకుంటున్నారు . వాస్తవంగా చాలా చోట్ల వీటిని ఆల్టర్‌నేట్‌గానే ఉపయోగిస్తున్నారే తప్ప వాటిని ఖచ్చితంగా వాడాలనే భావనతో మాత్రం ఉపయోగించడం

---

* Expunged as ordered by the Chair.

లేదు. అనేక చోట్ల ఈ మధ్య కాలంలో సానిటేషన ప్రోగ్రాము ద్వారా ప్రజల్లో అవేర్‌నెస్ పెంచే కార్యక్రమాలు జరుగుతున్నాయి. Open defecation లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు ఒక చక్కటి నిర్ణయం తీసుకున్నారు. బహిరంగ ప్రాంతాలలోకి పోకుండా చేయాలనే ఉద్దేశ్యంతో, ఇందిరమ్మ హౌసింగ్ తోబాటు "Every family should have its own I.S.Ls... అనే నిర్ణయం తీసుకుని వీటి నిర్మాణం చేపట్టడం జరిగింది. ఆరోగ్యం దృష్ట్యా ప్రతి కుటుంబానికి ఇది చాలా అవసరమని భావించి ప్రభుత్వం ఈవిధమైన చర్యలు తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, నా నుంచి ఈ రకమైన జవాబు ఎక్స్‌పెక్ట్ చేయలేదన్నారు. మాదగ్గర వున్న ఫిగర్స్, ఫ్యాక్ట్స్ ను బట్టి ఆన్సర్ చేస్తాం గాని సొంతంగా జవాబు ఇచ్చేదేమీ ఉండదు. ఇంతకు ముందు కొంతమంది గౌరవ సభ్యులు న్యూస్ పేపర్స్‌లో వచ్చిన ఫిర్యాదులను చదివి వినిపించారు. చిన్నారెడ్డి గారు కూడా మీద్వారా కొన్ని విషయాలను మాదృష్టికి తీసుకొచ్చారు. ఎక్కడైనా స్పెసిఫిక్ గా కంప్లెయింట్స్ ఉంటే ఖచ్చితంగా వాటి మీద ఎంక్వైరీ చేయించడానికి సిద్ధంగా ఉన్నాం . ఎందుకంటే బేసిక్‌గా దీన్ని ప్రధాన కార్యక్రమంగా ప్రభుత్వం భావిస్తోంది. ఈరోజు రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం జల యజ్ఞానికి ఎంత ప్రాధాన్యతను ఇస్తోందో "Every family should have its own I.S.Ls. అన్న దానికి కూడా అంతే ప్రాధాన్యతను ఇచ్చి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. దీంట్లో ఎలాంటి అవకతవకలు జరగడానికి వీలులేదు. స్పెసిఫిక్‌గా ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లు మాదృష్టికి తీసుకొస్తే తప్పకుండా ఎంక్వైరీ చేసి తగు చర్యలు తీసుకుంటామని ఈ హౌస్‌లో ఉన్న సభ్యులందరికీ కూడా మనవి చేస్తున్నాను. దయచేసి ఈకార్యక్రమంలో మీరందరూ కూడా ఇంట్రస్ట్ తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించి,ఈ రాష్ట్రంలో ఎక్కడా open defecationలేకుండా మనంఒక కమిట్‌మెంటుతో ముందుకు సాగవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూలు) : సార్, నేను గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నపుడు మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఈ వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవశ్యకతను గుర్తించి ఒక్కొక్క ఐఎస్ఎల్ కు రెండున్నర క్వింటాళ్ల బియ్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి , వారిచ్చే రూ. 375 లు సరిపోదు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ. 375 లు ఇవ్వాలని చెప్పి ఎద్ద ఎత్తున ఆకార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మనకొచ్చేదే రెండున్నర క్వింటాళ్ల బియ్యం, 375 + 375 = రూ. 750 లు ఇస్తున్నాం , మరొకరి సూపర్‌విజన్ ఎందుకని వీటి నిర్మాణానికి సంబంధించిన పూర్తి అధికారాలు ఆనాడు సర్పంచులకే ఇచ్చాం . తమకు వచ్చే నిధులోంచే ఈ రూ. 375 లను సర్పంచులు ఇవ్వాలి. అందుకోసమే ఆరోజు పూర్తి అధికారాలు సర్పంచులకు ఇచ్చాం . ఆమేరకు ఒక జీ.ఓ. కూడా ఇష్యూ చేయడం జరిగింది. మంత్రిగారు ఆ జీ.ఓ. ను ఒకసారి చదివి వినిపిస్తే సరిపోతుంది.

అధ్యక్షా, గౌరవ సభ్యురాలు సునీత గారు కారుకొండ గ్రామం గురించి మాట్లాడారు. కారుకొండ గ్రామం నా నియోజకవర్గంలో ఉంది. అక్కడ అవినీతి జరిగింది నిజమే. బిజినేపల్లి మండలంలో కూడా చాలా పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. నేను ఎంఆర్‌ఓకు చెప్పి దాన్ని ఎంక్వైరీ చేయించాను. కోరుకొండలో 300 ఐఎస్ఎల్స్ శాంక్షనైతే 40-50 మాత్రమే కట్టి పెద్ద ఎత్తున బియ్యం కుంభకోణం చేశారు . ఒకసారి మంత్రిగారిని అడుగుతున్నాను, ఈ ప్రభుత్వం రాక ముందు ఆ గ్రామంలో ఎంత బియ్యం ఖర్చు అయింది, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్కడుండే సర్పంచ్ ఎంత అవినీతి చేశాడనే దాని మీద కూడా ఎంక్వైరీ చేయమని కోరుతున్నాను. రాష్ట్రంలో ఎక్కడ అవినీతి జరిగినా దాన్ని ఎవ్వరూ క్షమించనవసరం లేదు. ఒక్క బిజినేపల్లిలోనే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా కూడా దీని మీద ఎంక్వైరీ చేయించండి, చర్యలు తీసుకోండి.

MR. SPEAKER : You wanted an enquiry, O.k. that is enough. This is Question Hour.
ఉ 11.10

శ్రీ జి. మురళీరామకృష్ణ (చింతలపూడి) : అధ్యక్షా, నేను జిల్లాపరిషత్‌లో జడ్‌పిటిసి గా, ఫ్లోర్‌లీడర్‌గా ఉన్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఫుడ్ ఫర్ వర్క్ క్రింద రైస్ ప్రోగ్రాము ఏదైతే ఇచ్చారో దాంట్లోంచి రూ. 2900 ల స్కీము పెట్టి గ్రామాలలో పేదరికంలోఉన్న వారు బయటకు వెళ్లకుండా ఐఎస్‌ఎల్స్ ను ఇవ్వడం జరిగింది. కాని అప్పుడు అధికారంలో ఉన్న పార్టీ గ్రామాలలో సర్పంచులకు అధికారాలు ఇచ్చామని చెబుతూ, అక్కడ ఉన్న సర్పంచులకేగాకుండా డిపిఓ లకు కూడా పెత్తనం ఇచ్చి ఈ ఐఎస్ఎల్స్ ను శాంక్షన్ చేశారు. హౌసింగ్ స్కీముకు సంబంధించి ఐఏవై లో గాని, ఆర్‌పిహెచ్‌ఎస్‌లో గాని అందులో ఉన్న ఐఎస్ ఎల్స్ కు కూడా ఈ డబ్బు డ్రా చేశారు, ప్రతి చౌక దుకాణంలో కూడా రైస్ డ్రా చేసి వుంది. సర్పంచులు చెక్కులు డ్రా చేశారే తప్ప ఎక్కడా కూడా ఐఎస్ఎల్స్ లేవు. మా చింతపూడి నియోజకవర్గంలో స్పెషల్ డ్రైవ్ పెట్టించి జిల్లాలో ఉన్న ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్, ఇతర అధికారులను పెట్టి కట్టించినా ఇంకా మిగిలిపోయాయి. వీటన్నింటికీ కూడా సరైన ఎకౌంట్సు ఎక్కడా లేవు. మేము శాసనసభ్యులమైన తర్వాత ఐఎస్ఎల్స్ కట్టిస్తే వాటికి ఇప్పటి వరకు రైస్ రాని పరిస్థితి వుంది. అక్కడ రైస్ వేరే వాళ్లు వాడేశారు, వాస్తవంగా ఐఎస్ఎల్స్ కట్టిన వాళ్లు ఖాళీగా వున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఇచ్చిన ఐఎస్ఎల్స్‌లో అక్కడ యాభై శాతం ఐఎస్ఎస్ లేవు. వీటన్నింటి మీద సమగ్రమైన ఎంక్వైరీ చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు : అధ్యక్షా, మరుగుదొడ్ల సమస్య మనం చూస్తే, 100 కి 74 వంది చనిపోయినట్లుగా గత ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టంగా వుంది. ఇలాంటి పరిస్థితుల్లో మా రాజమండ్రి పార్లమెంటు సభ్యులు మొత్తం రూ. 2కోట్ల నిధులు ఈ వ్యక్తిగత మరుగుదొడ్లకు ఇవ్వడం జరిగింది. ఇన్ని కోట్ల రూపాయలు దీనికి ప్రత్యేకించి ఇవ్వడం జరిగిందంటే దాని ఇంపార్టెన్స్‌ను మనం అర్థం చేసుకోవాలి. పనికి ఆహార పథకం క్రింద ఇచ్చిన బియ్యం విషయంలో కుంభకోణం జరిగిందని మాజీ మంత్రివర్యులు నాగం జనార్థన్‌రెడ్డిగారు స్వయంగా ఒప్పుకున్నారు. ఇలాంటి నేరాలు చేసిన వారి మీద తప్పకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. ఇది చిన్న విషయం కాదు సార్. రూ. 810 కోట్లకు సంబంధించిన విషయం . అందులో బలహీన వర్గాల వారికి, చిన్న చిన్న వాళ్లకు మరుగుదొడ్లు కట్టించే పథకంలో కూడా కుంభకోణం జరిగిందంటే తప్పనిసరిగా హౌస్ కమిటీ వేసి పూర్తి స్థాయిలో విచారణ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, చాలా సంతోషంగా వుంది. ఈరోజు సభ్యులందరూ కూడా ఈ అంశం మీద శ్రద్ధ చూపిస్తూ చాలా అంశాలను లేవనెత్తారు. చాలా అవకతవకలు జరిగాయని అంటున్నారు. ప్రభుత్వం చెబుతున్నది కేవలం పేపర్లమీదే చూపిస్తున్నారు, ఎక్కడా నిర్మాణం జరగలేదనిఅంటున్నారు. మేము ప్రభుత్వం తరపున ఇమ్మీడియేటుగా కలెక్టర్స్‌కు ఆదేశాలు ఇస్తాం . మండల వారీగా, గ్రామాల వారీగా రికార్డుల ప్రకారం ఎన్నైతే నిర్మాణం జరిగాయో దానికి సంబంధించిన రిపోర్టును ఒక టైము పెట్టుకుని సంబంధిత శాసనసభ్యులకు అందించాలని చెబుతాం . శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు ఆ రిపోర్టును వెరిఫై చేసి ఎక్కడెక్కడ అవకతవకలు జరిగాయో వాటిని మా దృష్టికి తీసుకొస్తే , దాన్ని బట్టి ఒక ఆఫీసర్ స్థాయిలో జరుగుతుందా, లేక హౌస్ కమిటీ వేయాలా, లేక what sort of Committee వేయాలనే విషయంపై ప్రభుత్వం తరపున ఖచ్చితంగా నిర్ణయం తీసుకుంటాం . ఎందుకంటే, ప్రభుత్వం ఈ కార్యక్రమానికి ఇస్తున్న ప్రాధాన్యత అంతాఇంతా కాదు. ఇప్పుడు కన్‌స్ట్రక్షన్స్ అవుతున్నాయి, గత ప్రభుత్వంలో కూడా దీనికి చాలా ప్రాధాన్యత ఇచ్చారు. లోపం ఎక్కడ జరిగిందంటే, కేవలం శాంక్షన్ చేయడం కాదు దాని యుటిలిటీని ఒక కండిషన్‌గా పెట్టి యుటిలైజేషన్ జరిగే విధంగా చూసి వుంటే probably మంచి కార్యక్రమం జరిగివుండేది. Now, the priority of this government is that ISLs should be utilized. మేము ఖచ్చితంగా ప్రతి శాసనసభ్యునికి ఈ డీటెయిల్స్ అందే విధంగా ఏర్పాటు చేస్తాం, వాటిని స్టడీ చేసి, ఏమైనా ఫిర్యాదులుంటే వాటిని మాకు సబ్‌మిట్ చేస్తే వాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, సంతోషం ఇంతమంది గౌరవ సభ్యులందరూ మాట్లాడిన తర్వాత అవకతవకలు జరిగాయని గౌరవ మంత్రివర్యులు ఒప్పుకుంటున్నారు. ★★ * ఈ కారుకొండ గ్రామంలో, ముఖ్యంగా బిజినేపల్లి మండలంలో ............

MR. SPEAKER: I have already made it clear. Any allegation without notice will not be entertained from any side.

డా.జి. చిన్నారెడ్డి : కేవలం ఈ వ్యక్తిగత మరుగుదొడ్లే గాకుండా పనికి ఆహార పథకంలో కూడా పెద్ద ఎత్తున అవకతవకలు చోటు చేసుకున్నాయి. నాగర్‌కర్నూలు నియోజకవర్గం, పెద్దకొత్తపల్లి మండలంలో గల మరికల్ గ్రామంలో సిమెంటు రోడ్డు వేయడానికి పది లక్షల రూపాయల విలువ గల బియ్యం మంజూరైతే, ఒక్క ఇంచు సిమెంటు రోడ్డు కూడా వేయకుండానే పది లక్షల రూపాయల బియ్యాన్ని ఎత్తుకపోవడం జరిగింది మనవి చేస్తున్నాను. దానిపై సమగ్రమైన దర్యాప్తుకు మీరు ఆర్డర్ వేయండి. వ్యక్తిగత మరుగుదొడ్ల విషయంలో బిజినేపల్లి మండలంలో రూ. 2కోట్ల విలువైన బియ్యాన్ని కేవలం తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే అక్రమంగా తరలించడం జరిగింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : ( మైకు లేకుండా ) Sir, he has taken my name. నాకు మైకు ఇవ్వండి, నేను కూడా సమాధానం చెబుతాను.

( ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు డా.ఎన్.జనార్ధన్ రెడ్డి ఆవేశంగా మాట్లాడుతూ గౌరవ సభాపతి వైపు రావడానికి ప్రయత్నించారు. )

MR. SPEAKER : You can't gesticulate like that. Mr. Janardhan Reddy - you can't gesticulate like that. What did I say? I have made it very clear that any allegation without notice will not be entertained. కరప్షన్ జరిగిందని మీరు ఒప్పుకున్నారు, ఆయన మాట్లాడుతూ కూడా జరిగిందన్నారు. మీ పేరు తీసుకున్నప్పుడూ కూడా చెప్పాను. నోటీసు లేకుండా ఏ మెంబర్ పేరు కూడా తీసుకోవద్దని చెప్పాను.

(INTERRUPTIONS)

You said that corruption did take place. You have agreed. Then you have made a mention.

(INTERRUPTIONS)

You can't make such a gesticulation to the Chair. You have to learn a lot of ethics.

(INTERRUPTIONS)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, శాసనసభా కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు ఎప్పుడైనా వేడెక్కడం, ఎవరైనా కొంచెం తీవ్రంగా మాట్లాడడం పరిపాటే. కాని ఛైర్‌పై ఆ రకమైన ఉద్రిక్తతో వెళ్లడం గాని , ఒకసారి కాదు తరచూ వెళ్లడం, ఆ భాష గాని సవ్యమైనది కాదు. జనార్ధన్‌రెడ్డిగారు డాక్టర్, శాసనసభ్యునిగా, మంత్రిగా కూడా పని చేశారు. అన్నీ ఉన్నాయి కాని ఆవేశం మోతాదుకు మించి వుంది, ఆ ఆవేశాన్ని కొంచెం కంట్రోలు చేసుకుంటే బాగుంటుంది.

ఉ.11.20

---

* Expunged as ordered by the Chair

స్పీకర్ గారు నేమ్ చేసి తీవ్రంగా ఒక మాట చెప్పిన తరువాత కూడా మీరు తిరిగి అదే రకమైన ధోరణి అవలంబించడం మీకు, సభకు గౌరవం కాదు. దయచేసి కొంచెం ఉగ్ర తత్వాన్ని తగ్గించుకొని , చెయిర్ పట్ల మీకున్న గౌరవం వ్యక్తం చేసిన తరువాత సభా కార్యక్రమాలు నడుపుకుందాము. సవ్యంగా వ్యవహరించండని నేను కూడా కోరుతున్నాను.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, చెయిర్ అంటే మాకు అత్యంత గౌరవం వుంది. నా ప్రశ్న పూర్తి కాకుండానే మధ్యలో మైక్ కట్ అయింది. చిన్నారెడ్డిగారు అప్పుడే మాట్లాడారు. అయినా మరలా వారికి మైక్ యిచ్చారు. ఈరోజు వారు మాట్లాడింది ఏ ప్రశ్న మీద సర్? ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ బియ్యం రోడ్డు పనులకు మళ్లించే అంశానికి సంబంధించి మాట్లాడుతూ మధ్యలో నా పేరు తీసుకొని బిజినేపల్లిలో జరిగిన అవినీతికి సంబంధించి నా పేరు తెచ్చారు. చిన్నారెడ్డి గారికి మనవి చేస్తున్నాను. కారుకొండ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ వాడు కాదా? అది చెప్పే పరిస్థితి కూడా నాకు లేదా? ఆయన యిప్పుడేదో బియ్యానికి సంబంధించి రు. 10 లక్షలు అంటున్నారు. అప్పటి అపోజిషన్‌లీడర్ అక్కడికి తీసుకుపోయారు. అదే ఊరిలో నాకు బ్రహ్మాండమైన మెజారిటీ యిచ్చారు. ఆల్‌రెడీ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌కి సంబంధించి ఎంక్వయిరీ వేశాము. నేను బాధపడుతున్నాను. చేతులు జోడించి నమస్కారం చేస్తూ వేడుకుంటున్నాను. తమరు అందరినీ సమంగా చూడండి. అందరికీ సమాన అవకాశాలు కల్పించండి. నేను ప్రశ్న వేస్తే నిన్న మధ్యలో చిన్నారెడ్డికి అవకాశం యిచ్చారు. నన్ను కించపరుస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: మీరు పూర్తిగా యిస్యూను డైవర్ట్ చేస్తున్నారు. You have to listen to me. You are trying to divert the whole issue. This is not proper.

(INTERRUPTIONS)

షార్ట్ నోటీస్ క్వశ్చన్‌లో వారి పేరు వుంది.

డాక్టర్‌యన్. జనార్దన రెడ్డి: నిన్న వారి పేరు లేకుండానే అవకాశం యిచ్చారు.

MR. SPEAKER: You can't get into argument.

నేను ఏమి చెప్పాను? వారి పేరు అయిన తరువాత his name is listed. మీ పేరు లేదు, అయినా అవకాశం యిచ్చాను. మీరు మాట్లాడుతూ అవినీతి జరిగిందని You have agreed. While the Member was speaking you have also mentioned that.

(INTERRUPTIONS)

వారి పేరు తీసుకున్నారు కాబట్టి I said - you give a notice. And without notice you can't take name and so I have set the records straight. ఇది అయిన తరువాత why were you ask the reason for it. The Chair has itself come to your rescue. నోటీసు లేకుండా ఈ విధంగా చేయకూడదని చెప్పాను. Is this the way? That is not good. మీరు యింకొకటి ఏమి అన్నారంటే because you said so many things, record has to be straightened today. మాకు అవకాశం రావడంలేదని అన్నారు. Each and every debate whatever is taking place in the house, ఏ సబ్జెక్ట్ మీద ఏ పార్టీ వారు ఎంతసేపు మాట్లాడారో వివరంగా వుంది. ప్రతి డిబేట్ తరువాత I am trying to enlighten to the House how much to each political party in spite of their proportionate strength opportunity has been given. మీరు పూర్తిగా మీ స్ట్రెంగ్త్‌ను బట్టి అవకాశం తీసుకోవడం అనేది కాకుండా more opportunity is being given to your party. వారి వారి వ్యూస్ హౌస్‌లో ఎక్స్‌ప్రెస్ కావాలనే వుద్దేశంతో. టోటల్ టైమ్‌లో majority of time given to you and your party..

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం .

మిస్టర్ స్పీకర్: మీరు ఏమి అడగాలనుకున్నా , సభ దృష్టికి తీసుకురావాలన్నా there are certain practices and norms. అందుకొరకు I am only trying to advise you. There are certain practices, norms, and ethics have to be followed. This House has to set an example for others to follow.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా,

Mr. Speaker: You expressed yourself. నేను చెప్పిన దాని మీద మీ అభిప్రాయం వ్యక్తం చేసి మీ సీట్లో కూర్చోండి.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, రికార్డులు పరిశీలించండి. చిన్నారెడ్డి ఏమి అన్నారంటే ★★*నా పేరు వారు ఎత్తినప్పుడు నాకు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ యిచ్చే అవకాశం యివ్వాలి. రూల్ 289 క్రింద నాకు ఆ హక్కు వుంది. మీరు మా హక్కులను కాపాడాలి. 26 మందే కాంగ్రెస్ సభ్యులు వున్నప్పటికీ అప్పుడున్న స్పీకర్స్ వారికి ఆ అవకాశం యిచ్చారు.

మిస్టర్ స్పీకర్: అందుకే మీకు సమయం యిస్తున్నాను. You have to ...

(INTERRUPTIONS)

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యొక్క కార్యక్రమాన్ని పవిత్ర కార్యక్రమంగా భావిస్తూ వుంది. దీన్ని అవకతవకలకు , మరొక రకంగా డబ్బు చేసుకోవడానికి అనే కార్యక్రమంగా కాకుండా, అందుకు ఏమాత్రం స్కోప్ యివ్వకూడదనే వుద్దేశంతో వున్నాము. గతంలో ఏమి జరిగిందనే డిటెయిల్స్‌లోకి నేను పోదలచుకోలేదు. అప్పుడైనా, యిప్పుడైనా ఏ ప్రభుత్వం అయినా ప్రజలకు సంబంధించిన కార్యక్రమాల్లో అవకతవకలు జరగకుండా ,సక్రమంగా జరగాలనే కోరుతున్నాము. ఇన్ని ఆరోపణలు వస్తూ వున్నప్పుడు , నేను వారికి సమాచారం చెప్పాను. దాన్ని బట్టి కంప్లయింట్ చేయమనండి. ఆల్‌రెడీ ఈ హౌస్‌లో యిర్రెగ్యులారిటీస్ అండ్ మిస్‌అప్రాప్రియేషన్ ఇన్ యింప్లిమెంటేషన్ ఆఫ్ వీకర్ సెక్షన్స్ హౌసింగ్ ప్రోగ్రామ్, దీనికి సంబంధించి సీనియర్ ఐఎయస్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ వేశారు. let them refer to the concerned officer and he will look into it. టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ పెట్టి అదే ఆఫీసర్ పరిశీలించాలని మీరు ఆదేశాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER: SNQ 4356-H (100-B) is postponed at the request of the Member.

The House is adjourned for ten minutes for Tea.

(The House then adjourned at 11.27 AM)

* Expunged as orderedby the Chair

*(టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం **11.43** గంటలకు ప్రారంభమైనది)*
*(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)*

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్ సర్. జీరో అవర్ తీసుకోండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- జీరో అవర్ కావాలి సర్.

మిస్టర్ స్పీకర్:- Not today . We have already Calling Attention. మీదే 304 ఉంది. జనార్ధన్ రెడ్డి గారూ. ఈ రోజు రూల్ 74 లు ఉన్నాయి. Now we will go into Rule 74.

## ప్రభుత్వ బిల్లు

## 2005, ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ, క్రమబద్ధీకరణ) (సవరణ )బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI DHARMANA PRASADA RAO: Mr.Speaker, Sir, deputising the Hon'ble Minister for Finance & Legislative Affairs, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Bill, 2005".

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Bill, 2005".

(Pause)

The Motion was carried and the Bill was introduced.

## సభా సమయము

Now, we are taking up the Rule 74. Statement by the Minister for Forest.

(అన్ని కాంగ్రెసేతర పార్టీ శాసన సభ్యులు జీరో అవర్ కావాలంటూ డిమాండ్ చేయసాగారు)

It is already 11.45 a.m. Not today. Let us please go for Rule 74. ఈ రోజు మళ్లీ 304 రావాలి. Every day we are trying to make-up the Zero Hour. కొన్ని రోజులలో ఇటువంటి ఏదైతే అల్లరి ఎక్కువ వస్తుందో ఇలాంటివి వస్తుంటాయి. 11.45 గంటలయింది. ఇప్పుడు జీరో అవర్ ఏమిటి?

(అంతరాయం)

శ్రీ చాడా వెంకట రెడ్డి:- సభను ఇలాగే జరుపుతారా?

మిస్టర్ స్పీకర్:- ఔనండీ. జీరో అవర్‌ది నేను చెప్పాను. ఇప్పుడు పావు తక్కువ 12 గంటలయింది. There were many instances wherein we did not have the Zero Hour. ప్రతి ఒక్క దానికీ ఇన్‌సిస్ట్ చేస్తే ఎట్లా? మార్నింగ్ అడ్జర్న్‌మెంట్ మోషన్ అప్పుడు we have lost a lot of time. మధ్యలో మళ్లీ సమయం పోయింది. ఈ రూల్ 74 లు ఇమీడియట్‌గా కంప్లీట్ చేసి I will take up the other items for discussion.

(అంతరాయం)

We will take it up on Monday. If you go on insist like this, I cannot run the House. I request you to please resume your seats.

## 74వ నియమము క్రింద అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల అంశం
## చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం, కాశిపెంట్ల గ్రామంలో హెరిటేజ్‌ఫుడ్స్ కాలుష్యం వల్ల జరిగిన మరణాల గురించి

డా. ఎస్. విజయరామ రాజు:- అధ్యక్షా, చిత్తూరు జిల్లా, చంద్రగిరి మండలం, కాశిపెంట్ల గ్రామం (దిగువ కాశిపెంట్ల, ఎగువ కాశిపెంట్ల) లోని త్రాగునీటి బావులు కలుషితం కావడం మూలంగా కాశిపెంట్ల గ్రామంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. అనేకమంది అస్వస్థతకు లోనయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఎపిపిసిబి) 1.12.2005 తేదీన సేకరించిన ఎగువ కాశిపెంట్ల, దిగువ కాశిపెంట్ల గ్రామాలలోని భూగర్భ జలాల శాంపిళ్ల విశ్లేషణ నివేదిక బట్టి ఆ నీరు కలుషితమయిందని తెలియవచ్చింది.

మెస్సర్స్ హరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ అనేక సందర్భాలలో, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అనుమతించిన పరిమాణానికి మించి పాలను ప్రాసెస్ చేస్తున్నది. యూనిట్ ఉత్పత్తి చేస్తున్న వ్యర్థ పదార్థాలన్నిటిని శుద్ధి చేయడానికి వ్యర్థ పదార్థాల శుద్ధి ప్లాంటు (ఇటిపి)కు తగినంత సామర్థ్యం లేదు. పరిశ్రమ, తన వ్యర్థ పదార్థాలను శుద్ధి చేయకుండా వ్యర్థ పదార్థాల ప్లాంటును బైపాస్ చేయడానికి ఏర్పాట్లను కలిగి ఉంది. పాక్షికంగా శుద్ధి చేసిన వ్యర్థ పదార్థాలను భూముల సాగునీటి సౌకర్యాలకు ఉపయోగిస్తున్నది. భూమి ఇసుక స్వభావాన్ని కలిగివున్నందున, వ్యర్థ పదార్థాలు భూగర్భంలోకి ఇంకిపోవచ్చు. పూర్తిగా శుద్ధి చేసిన వ్యర్థ పదార్థాలను సమర్థవంతంగా ఆన్ ల్యాండ్ అప్లికేషను కోసం పరిశ్రమకు మరింత భూమి అవసరమని అభిప్రాయపడడమయింది.

2004, సెప్టెంబరు ముందు, పరిశ్రమ, తన వ్యర్థ పదార్థాలను ఆన్ లైన్డ్ పాండ్స్ లోనికి విడుదల చేస్తూ ఉండేది. అయితే, 2004 సెప్టెంబరులో పరిశ్రమ ఇతర అటాచ్‌మెంట్లతోబాటు యు.ఎ.ఎస్.బి రియాక్టర్లు, లైన్డ్ ఎరియేషను ట్యాంకులు వంటి వాటితో తమ వ్యర్థ పదార్థాలను శుద్ధి చేసే వ్యవస్థను మెరుగుపరిచింది.

పై పరిస్థితులలో, సదరు బావుల్లోనికి వ్యర్థ పదార్థాలు ఇంకి, నీరు కలుషితం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన విశ్లేషణ నివేదికలు ఎపిపిసిబి వద్ద లభ్యంగా ఉన్నాయి. అయితే ఎపిపిసిబి వద్ద లభ్యంగా ఉన్న సమాచారాన్ని అనుసరించి, ఈ మరణాలను కలుషితం వల్ల జరిగినాయని చెప్పడానికి వీలు లేదు.

MR.SPEAKER: It is very very clear. If any specific questions are there, whose names are listed in the list will be called for to seek the clarifications.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు):- అధ్యక్షా,

(టిడిపి సభ్యుల నుంచి ఈయనకు పని లేదు అన్న మాటలు)

మనుషులను చంపేసి మాకు పని లేదు అంటే ఎట్లా? మంత్రి గారు ఇచ్చిన స్టేట్మెంట్ లో మొట్టమొదట three persons have died and several others fallen ill in the village of Kasipentla, Chandragiri Mandal, Chittoor district reportedly due to contamination in the drinking water wells of Kasipentla Village (Diguva Kasipentla and Eguva Kasipentla) అని ఉంది సర్. దీనిలో 2, 3 అంశాలు ఖచ్చితంగా చెప్పవలసిన అవసరం ఉంది. ఇది 16.16.2004 రోజున అక్కడ ఉన్న పబ్లిక్ అంతా హెరిటేజ్ సంస్థ వారికి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఆ రిప్రజెంటేషన్‌లో బావులు అన్నీ కలుషిత నీళ్లు వస్తున్నాయి తాగేదానికి పనికి రాకుండా పోతున్నాయి అని చెప్పడం జరిగింది.

ఉ. 1150

అధ్యక్షా, అక్కడి సర్పంచ్ కూడా తెలుగుదేశం పార్టీ వ్యక్తే . సర్పంచ్, అక్కడున్న పంచాయత్ సెక్రటరీ హెరిటేజ్ వారికి నోటీసులు పంపించారు. ఆ నోటీసులకు సమాధానం లేదు. ఈ నోటీస్ యిచ్చిన తేదీ 27.04.05. హెరిటేజ్ కాలుష్యం కారణంగానే ముగ్గురు చనిపోయినట్లుగా న్యూస్‌పేపర్స్‌లో క్లియర్‌గా రావడం జరిగింది.

( ఇంటరప్షన్స్ )

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

( శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు )

చైర్మన్: అనవసరమైన భాష ఉపయోగించి ఒకరి మీద ఒకరు ఆరోరణలు చేసుకోవడం ఎందుకు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, రూల్ 74 క్లియర్‌గా వుంది. మంత్రిగారి స్టేట్మెంట్ తరువాత ఇఫ్ యట్ ఆల్ స్పీకర్ పర్మిషన్ యిస్తే ఏవయినా ఒకటి రెండు క్లారిఫికేషన్స్ తప్ప , ఓన్లీ వన్ క్లారిఫికేషన్ అని క్లియర్‌గా వుంది. ఒకవేళ మీరు వారికి అవకాశం యిచ్చి డిబేట్ చేస్తే మేము సిద్ధంగా వున్నాము. మీరు డిస్కషన్ పెట్టండి. దీన్ని పర్సనల్‌గా తీసుకొని ఏమీ లేని దాన్ని యిష్యూ చేద్దామని ప్రయత్నం చేస్తున్నారు. మాకు అవకాశం యివ్వండి, దీనిపైన మేము మాట్లాడతాము. ఎంత సమయం అయినా వారికి కేటాయించండి. అంత సమయం మాకు కూడా యివ్వాలని స్పీకర్ గారిని కోరుతున్నాము. ఒక డైరీ ఫార్మ్ అది, కెమికల్ ఫ్యాక్టరీ కాదు . కెమికల్ ఫ్యాక్టరీస్ పొల్యూషన్ వల్ల , యిండస్ట్రియల్ పొల్యూషన్ వల్ల ఎంతోమంది చనిపోతున్నారు. మీరు వారికి ఎంత సమయం యిచ్చినా మాకు అభ్యంతరం లేదు. మాకు కూడా సఫిషియంట్ టైమ్ యివ్వండి. ఇది మాపై వ్యక్తిగతంగా బురదజల్లే కార్యక్రమం . ఈనాడు మేము అపోజిషన్‌లో వున్నామని మా గొంతులు నొక్కాలనే వుద్దేశంతో యిక్కడ ఈ సమస్యలు తెస్తున్నారు. మాకు కూడా సఫిషియంట్ టైమ్ కేటాయించాలని తమకు రిమైండ్ చేస్తున్నాను.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, ‘ ఆంధ్రజ్యోతి’ పేపర్‌ను కోట్ చేస్తున్నాను. వేరే పేపర్ కోట్ చేయడం లేదు.

డా. యన్. జనార్దన రెడ్డి: అధ్యక్షా, రూల్ 74 ఒకసారి చదవమనండి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: ఆంధ్రజ్యోతి హెడింగ్ చూడండి. ఎందుకు భుజాలు తడుముకుంటారు? దయచేసి కూర్చోండి. ‘‘ చంద్రబాబునాయుడు గారు మావాడు. మా భూములు యిస్తే ఏదో మేలు చేస్తాడు అనే వుద్దేశంతో యిస్తే మా

బ్రతుకే పోయింది. భూములు ఎప్పుడో పోయాయి. ఇప్పుడు ఇళ్లు కూడా వొదిలి బెంగుళూరుకు పోతాము'' అని ఆ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు సర్. '' జన్మభూమి, ప్రజాపథం సందర్భంగా అక్కడికి వెళ్లే అధికారులు బిస్లరీ నీరు త్రాగుతున్నారు. మేము పదేపదే రిప్రజంట్ చేశాము. ఈ కలుషితమైన నీరు త్రాగితే మా ప్రాణాలు పోతాయి అని మేము పదేపదే రిప్రజెంట్ చేసినా ఏమీ జరగలేదు'' అని ఆ గ్రామస్థులు చెప్పడం జరిగింది. అంతే కాకుండా చంద్రబాబు నాయుడు గారికి వారు స్వయంగా రిప్రజెంట్ చేశారు.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

చైర్మన్: నేను చెప్పేది వినండి. ఏదయినా ఆరోపణ చేయాలంటే ముందుగా నోటీస్ యివ్వాలి. ఆయన నోటీస్ యిచ్చారు.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

చైర్మన్: నేను చెప్పేది విన్న తరువాత మీరు మాట్లాడండి. నోటీస్ యిచ్చారు కాబట్టి ఆయనకు హక్కు వుంది. చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తెచ్చామన్నారే తప్ప ఆయన ఏమీ చేయలేదని అనలేదు.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. I would like to quote Rule 74(1) of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.

"A member may with the previous permission of the Speaker call the attention of the Minister to any matter of urgent public importance and the Minister may make a brief Statement thereon:

Provided that no member shall be allowed to make a speech while calling the attention of the Minister to any matter of urgent public importance.

(2) There shall be no debate on such statement at the time it is made but each member in whose name the item stands in the list of business may with the permission of the Speaker ask a question:

Provided that names of not more than five members shall be shown in the list of business."

వారు చెప్పేది డిబేట్‌కు దారి తీస్తోంది. ఒక ప్రశ్న మాత్రమే అడగగలరు తప్ప న్యూస్ పేపర్ చదివే అవకాశం ఎక్కడ వుంది రూల్ 74 ప్రకారం ? ఒకసారి మీరు రూల్ 74 చదివి చూడండి. లేదా డిస్కషన్‌కు ఎలా చేయండి, మేము సిద్ధంగా వున్నాము. లేదా వారిని వేరే విధంగా రమ్మనండి. రాష్ట్రంలోని అన్ని డైరీలు, అన్ని ఫ్యాక్టరీల పొల్యూషన్ గురించి చర్చించుదాము. రెండు గంటల డిస్కషన్ పెట్టండి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: పదే పదే అక్కడి ప్రజలు రిప్రజెంట్ చేసి చంద్రబాబునాయుడు గారికి స్వయంగా చెప్పినట్లు పేపర్‌లో వుంది.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

డాక్టర్ యన్. జనార్దన రెడ్డి: అధ్యక్షా, రూలింగ్ యివ్వండి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: పేపర్ కటింగ్ తమ ద్వారా చంద్రబాబు నాయుడు గారికి పంపుతున్నాను అధ్యక్షా.

( ఇంటరప్షన్స్ )

చైర్మన్: ఆయన యింకా మొదలుపెట్టకుండానే మీరు గొడవ చేస్తే ఎలా? కూర్చోండి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: జన్మభూమి, ప్రజాపథం సందర్భంగా ఆ గ్రామ ప్రజలు పదేపదే చంద్రబాబునాయుడు గారికి చెప్పినా, ఆ గ్రామ సర్పంచ్‌కి నోటీస్ యిచ్చినా ఏమీ యాక్షన్ తీసుకోలేదు కాబట్టి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఏమి చేస్తోంది?

( ఇంటరప్షన్స్ )

చైర్మన్: ఆయనను మాట్లాడనీయ వద్దా? మీకు ఓపిక వుండాలి. ఒక ఎలిగేషన్ వచ్చింది. దానిమీద ఆయన మాట్లాడుతున్నారు.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: నేను సబ్జెక్ట్ గురించే మాట్లాడుతున్నాను. డీవియేట్ కావడం లేదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, మీరు ఒకసారి రూల్ 74 clause 2 చూడండి.

74. (2) "There shall be no debate on such statement at the time it is made but each member in whose name the item stands in the list of business may with the permission of the Speaker ask a question:

Provided that names of not more than five members shall be shown in the list of business. "

మంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్ తరువాత సంబంధిత సభ్యుడు ఒక్క ప్రశ్న అడగడానికి మాత్రమే స్పీకర్ ఎలౌ చేయాలని క్లియర్‌గా రూల్ 74లో వుంది. కానీ ఆ సభ్యుడు డిబేట్ మొదలుపెట్టారు. డిబేట్ ఎలౌ చేసినట్లయితే ఏ రూల్ క్రింద ఎలౌ చేస్తున్నారనేది క్లియర్‌గా చెప్పండి. పర్సనల్ ఎలిగేషన్స్‌కి సంబంధించి రూల్ 281 క్రింద నోటీస్ యిచ్చి వుండవచ్చు.

చైర్మన్: మీరు క్లారిఫికేషన్ కోసం యిన్నిసార్లు మాట్లాడితే ఆయన క్వశ్చన్ గురించి రెండు నిముషాలు మాట్లాడవద్దా? ఈ హౌస్‌లో గంటసేపు క్వశ్చన్ అవర్ అంటే గంటసేపే జరగాలి. రెండు గంటలు ఒక ప్రశ్నకు తీసుకుంటారు. ఇప్పుడు ఒకటే ప్రశ్న అనడం న్యాయమా?

( ఇంటరప్షన్స్ )

మ 12.00

SRI D. SRIDHAR BABU (Manthani) : Speaker Sir, from the Rules of Practice and Procedure of Parliament by Kaul and Shakdher, I would like to quote Page 493.

"Generally a Calling Attention matter should not be taken more than ½ hour each and in exceptionally important cases, not more than 30 - 45 minutes. A Member calling attention may take ten minutes and other Members can take 2- 5 minutes each. "

ఈ రోజు మీరు కాలింగ్ అటెన్షన్ ఇచ్చిన మా ఛీఫ్ విప్ గారు, he has a right. It is a procedure. దీనికి ఎందుకు భయపడుతున్నారు?

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నేను ఇటువైపు, అటువైపు అని వీటి కోసం వెళ్లను కానీ ఒక విషయం మనవి చేస్తాను. ఈ రోజు శుక్రవారం. నాన్ అఫిషియల్ బిజినెస్ ఉంది. అది ప్రతిసారి పోతూనే ఉంది. అది కాలుష్యం అయిన దానికి కిరణ్ కుమార్ రెడ్డి గారి చేతిలో ప్రభుత్వం ఉంది. వారు ఖచ్చితంగా ప్రాసిక్యూట్ చేసుకోవచ్చు. నేను కాదనను. ఎక్కడెక్కడ ఉన్నా అవన్నీ చేయాలి. కానీ నాన్ అఫిషియల్ బిజినెస్ పోయిన వారం పోయింది. ఈ వారం పోయింది. మీరు రూల్స్ చెబుతున్నారు. కౌల్ అండ్ షక్దర్ చెబుతున్నారు. ఇది ఎట్లా న్యాయం? తమరు ఉన్నారు పొద్దున. మొత్తం ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి అంటే ఒక్క నిముషం అవకాశం ఇవ్వలేదు. అంత కంటే ఏముంది?

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ):- శ్రీధర్ బాబు మాట్లాడుతూ పేజ్ 493 రిఫర్ చేశారు. I would request him to refer to Page No. 492 of Practice and Procedure of Parliament by Kaul and Shakdher which is as follows. It says two items.

"There cannot be any Debate on a Statement at the time it is made by the Minister. Coming to the next para ... only one clarificatory question can be asked on Calling Attention Statement by each Member whose name appears in the List of Business. If the question so asked is disallowed, the Member cannot normally ask another question."

I am requesting my friend to ask only one question and not to start a Debate. It is upto the Chair to give a Ruling. సర్ మేము అడిగేది మీరు రూలింగ్ ఇచ్చిన తరువాత దాని మీద చర్చా కార్యక్రమం పెడతారా? రూలింగ్ ఇచ్చిన తరువాత ప్రశ్నలతో ముగిస్తారా? రూలింగ్ ఇవ్వండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- చర్చ జరిగితే వారికే కొంచెం మేలు.

(అంతరాయం)

చైర్మన్:- కొద్దిగా ఆగండి. ఈ లిస్ట్‌లో ఎవరు ఉన్నారో వారు మాత్రమే మాట్లాడాలి. వేరే వారికి అవకాశం లేదు.

(అంతరాయం)

మీరు 10 నిముషాల లోపల ముగించండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, నా మొట్టమొదటి ప్రశ్న – మాకు ఏమీ సంబంధం లేదు అంటే ముగ్గురు చనిపోయారు సర్ అక్కడ. చనిపోయిన వారిలో ఒకరు ఎస్.టి., ఒకరు ఎస్.సి., ఇంకో వ్యక్తి ---

(అంతరాయం)

చైర్మన్:- వారిని ఏమీ మాట్లాడనివ్వకపోతే ఎట్లా?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- మహేశ్వర నాయుడుకు సంబంధించిన బంధువులు హెరిటేజ్ ఫ్యాక్టరీ పైకి ధర్నాకు వస్తే తెలుగు దేశం నాయకులు

(అంతరాయం)

శంకర రెడ్డి గారు, దొరబాబు గారు వారు కాలుష్యంతో చనిపోకపోతే మూడు లక్షల రూపాయలు కాంపెన్సేషన్ ఇస్తామని ఎందుకు పోయారు? హెరిటేజ్ నీళ్లు తాగి వారు చనిపోకపోయి ఉంటే మూడు లక్షల రూపాయలు కాంపెన్సేషన్ ఇస్తామని ఎందుకు పోయారు? ఆ గ్రామాలలో చనిపోయిన వారికి అందరికీ మూడు లక్షల రూపాయల చొప్పున ఇచ్చారా? ఈ ప్రశ్నకు సూటిగా సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

(అంతరాయం)

ఎ.పి.పొల్యూషన్ కంట్రోలు బోర్డు----

**(ఎలా ఎలా చేస్తారు అంటూ తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు తమ తమ సీట్లు వదిలి ముందుకు వచ్చారు)**

చైర్మన్:- నేను చెప్పేది వినండి. తరువాత మీరు మాట్లాడవచ్చు. మీ అభ్యంతరం ఏమిటి చెప్పండి?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- స్పీకర్ సర్, రూల్ 74 లో వారు నోటీసు ఇచ్చిన సంగతి మేము రూల్స్ పదే పదే తమరికి కోట్ చేశాము.

చైర్మన్:- చెప్పారు కదా. దానిని డిబేట్ క్రింద పెడితే ఎలా? నేను ఎలా చేయను. దానిలో ఐదు మంది పేర్లు ఉన్నాయి. ఆ ఐదుగురినే ఎలా చేస్తాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మీరు రాసి ఇవ్వండి.. ఏమి చెప్పమంటారో. అదే చెబుతాము. అపోజిషన్ ఎట్లా పని చేయాలో చెప్పండి. వారు వ్యక్తిగతంగా విమర్శలు చేసుకుంటూ పోతూ, ఒక నాన్ ఇష్యూని ఇష్యూ క్రింద ఇట్లా జరిగిపోయింది అని ఏదో చెప్పేసి, ఇక్కడ ప్రాజెక్ట్ చేస్తుంటే మాకు కనీసం మాట్లాడే హక్కు ఇవ్వకుండా ఎవరికి వారు మాట్లాడుతుంటే మీరే డిసైడ్ చేసుకుంటాము అంటే ఎలా సర్? ఏ విధంగా చేసేది? As per Rules అయినా దీనిని తీసుకోండి. లేకపోతే వారికి డిబేట్‌కు ఎలా చేస్తున్నారా? మాకు కూడా అవకాశం ఇవ్వండి.

చైర్మన్:- ఇది డిబేట్ కాదు. మీకు అవకాశం ఉంది కదా, మాట్లాడడానికి.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- వారు ఏదైనా చేసుకోవచ్చు. లేనిపోని విషయాలను తీసుకువచ్చి ప్రస్తావన చేస్తే ఇది వాస్తవం కాదని చెప్పే పరిస్థితి లేకపోతే ఎలా?

చైర్మన్:- ఏమీ లేని దానిలో మీరు తీసుకు వచ్చి గంటలు గంటలు లాగవచ్చు.

(అంతరాయం)

(శ్రీ డి. నరేంద్ర కుమార్ నుంచి సిగ్గుపడాలి అన్న మాటలు)

చైర్మన్:- నరేంద్ర గారూ నేను వార్నింగ్ ఇస్తున్నాను. మీరు ఇటువంటి సిగ్గుపడాలి అంటూ మాటలు మాట్లాడితే నేను చాలా సివియర్‌గా యాక్షన్ తీసుకోవలసి వస్తుంది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు):- ఏమి యాక్షన్ తీసుకుంటారో తీసుకోండి. మీ ఇష్టం.

(ఏమి యాక్షన్ తీసుకుంటారో తీసుకోండి అంటూ తెలుగు దేశం పార్టీకి చెందిన కొంతమంది శాసన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు చేరి డిమాండ్ చేయసాగారు)
ఎం.12.10

మీరు ఒక్కళ్లే ఇలా మాట్లాడితే హౌసు నడవదండి. ఒక పద్ధతి ప్రకారం పోవాలి. దేనికి ఇక్కడ కూర్చున్నాను? సిగ్గు లేదా అంటే తప్పు కాదా? నరేంద్రా, నీకు ఇంకా ఫ్యూచర్ ఉంది. ఇట్లా తొందరపాటు వద్దు. చదివేది వినండి, A clarificatory question asked by members should not be shown as to convert the calling attention into debate. Generally, the calling attention matter should take not more than half-an-hour and in exceptionally important cases not moreo than 30-45 minutes. The Member calling attention can take ten minutes and other Members two to five minutes. నేను ఏం మాట్లాడుతున్నానో వినండి. only one clarificatory question can be asked on a calling attention or statement by each member whose name appears. మీరు కూర్చోండి . కూర్చున్నాక చెబుతాను. మీరు కూర్చుంటే చెబుతాను. రూలింగ్ ఇవ్వమంటే ఇచ్చేస్తారా అండీ?

(స్పీకరు పోడియం వద్దకు వెళ్లిన గౌ.సభ్యులు అక్కడనే కూర్చున్నారు.)

దీని ప్రకారం 10 నిముషాలు ఆయనకు, రెండు మూడు నిమిషాలు వాళ్లకు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, హౌసుని ఆర్డరులో పెట్టండి. నేను అవాస్తవాలు మాట్లాడలేదు. ముగ్గురి నిండు ప్రాణాలు తీసుకున్నారు. నీటి కాలుష్యం వల్ల అని రిపోర్టులోఉంది. ఎ.పి. పొల్యూషను కంట్రోల్ టాస్క్ ఫోర్సు రిపోర్టులో ముగ్గురు ప్రాణాలు నీటి కాలుష్యం వల్ల పోయాయని ఉంది. ప్రాణాలు తీసుకున్నదీ వాళ్లే. చర్చకు రాకుండా చేసేదీ వాళ్లే.

( పోడియం వద్ద కూర్చున్న గౌ. సభ్యులు ‘ we want justice ' అంటూ నినాదాలు ఇవ్వసాగేరు)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ప్రతిపక్ష నాయకులతో నా అపీల్ ఏమిటంటే, ఈ విధంగా సభని జరగనివ్వకపోవడం సబబు కాదు. ఏదైనా ఒక ప్రతిష్టంభన వచ్చినపుడు రెండు వైపుల నుంచి సలహాలు ఇచ్చి, సహకరించి సభను సజావుగా నడిపించవలసిన అవకాశాలు దండిగా ఉన్నాయి. ఇప్పుడు కూడా ఉన్నాయి. గౌరవ ప్రతిపక్షనాయకులను కోరుతున్నాను. దయచేసి మీ వాళ్లను వెనక్కు పిలవండి. ప్రతిపక్షనాయకుడికి సంబంధించిన డెయిరీ విషయం చర్చ జరుగుతోంది కాబట్టి ఆ చర్చకు వారే ప్రేరేపించి అడ్డుతగులుతున్నారని స్పష్టంగా అర్థం అవుతోంది. ఇది సరైనది కాదు. నేను అపీల్ చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు దయచేసి, వాళ్ల సభ్యులను వెనక్కి పిలవాలి. సంప్రదాయాలు ఉన్నాయి. రూల్సు రెగ్యులేషన్సు మనకు ఉన్నాయి. ఛెయిర్ నుంచి ఒక డైరెక్షను వస్తే దానిని తిరస్కరించి, మీ చుట్టూ చేరి, ఈ రకంగా ప్రవర్తించడం సోదర శాసన సభ్యులకు బాగా లేదు. సభను కించపరుస్తున్నారు. ఏమాత్రం వివేకం ఉన్నా, ప్రతిపక్ష నాయకులు వాళ్లను వెనక్కు పిలవాలి. కాలింగ్ అటెన్షన్‌లో ఏ విధంగా నడపాలో మీరు రూలింగు ఇవ్వండి. అంతే కాని ఈ విధంగా వచ్చి ముగ్గురు ప్రాణాలు తీసుకున్న సందర్భాన్ని హౌసులో మాట్లాడకూడదు అనడం ఎంతవరకూ న్యాయం? ఎవరిని రక్షించడానికి? గుమ్మడికాయ దొంగల్లా ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు? మీ నాయకుడు ముగ్గురు ప్రాణాలు బలి కావడానికి కారకుడు కాబట్టి అతనిని రక్షించడానికా? ఇందుకా మీరు శాసన సభకు వచ్చేది?

ఛైర్మన్ : సభను 10 నిముషాల కొరకు వాయిదా వేస్తున్నాను.

( సభ 12.17 గంటలకు  10 నిముషాల కొరకు వాయిదా వేయబడింది.)

( సమావేశం తిరిగి 12 . 25 లకు ప్రారంభమయింది )
( గౌరవ శాసనసభాపతి అధ్యక్షస్థానంలో  ఉన్నారు )

MR. SPEAKER: Yes.  We are on Rule 74.  74 మధ్యలో  వున్నాము . The Minister has given statement.

Dr. N. Janardhana Reddy: Sir, Point of order.

MR. SPEAKER: What is the Point of Order? What is the rule you are quoting?

డా ఎన్ . జనార్ధన రెడ్డి ః పాయింటాఫ్ ఆర్డర్ సార్ . మనం రూల్ 74 లో వున్నాము . You see Rule 74 (1): " A member may with the previous permission of the Speaker call the attention of the Minister to any matter of urgent public importance and the Minister may make a brief statement thereon; provided that no member shall be allowed to make a speech while calling the attention of the Minister to any matter of urgent public importance." Rule 74 (2): "There shall be no debate on such statement at the time it is made but each member in whose name the item stands in the list of business may with the permission of the Speaker ask a question: Provided that names of not more than five members shall be shown in the list of business." Rule 74 (3): "Not more than two such matters shall be raised at the same siting unless the Speaker otherwise directs." క్లియర్‌గా వుంది . మాకేమీ అభ్యంతరం లేదు . మీరు రూలింగ్ ఇవ్వండి . మేము వెనక్కు పోవడంలేదు . You also see Page 492 of Kaul & Shakdhar. "Only one clarificatory question can be asked on a calling attention statement by each member whose names appear in the list of business. If the question asked is disallowed the member cannot normally ask another question. రూల్ 74 పట్టుకుని మా మీద బురద చల్లి వారు మమ్మల్ని మాట్లాడకూడదు అని చెప్పడం మంచిది కాదు . డిస్కషన్‌లో చూస్తున్నారు . You please convert into discussion. You allow it, Sir. Please allow us also to speak.

MR. SPEAKER: Yes. You have enlightened the House about Rule 74. You have also quoted Kaul & Shakdhar, which is normal parliamentary practice. The question before the House is that Rule 74 is being taken up. Under Rule 74 the Minister has made statement and the Member whose name is listed he will seek clarifications on the statement made by the Minister. While seeking clarification if the Member wants to allege against any other Member then he is entitled to give explanation provided he gives notice under Rule 282 and if he makes allegation against whom it is made then that particular Member has definitely right to reply to that. So, the matter is very clear. On which Member's name it is listed he may be asked to seek clarification.

(Interruptions)

What is the confusion in this?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః స్పీకర్ సర్, తమరికి మేము రూల్స్ కోట్ చేయవలసిన అవసరం లేదు . మా యొక్క సమస్య తమరు అర్థం చేసుకోవాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను . ఒకటి . పొల్యూషన్‌కు సంబంధించి హెరిటేజ్‌కు పొల్యూషన్ అని నోటీసు ఇచ్చారు . తమరు 74 లో ఎడ్మిట్ చేస్తున్నారు . మీరు వ్యక్తిగతమైన సమస్యలు, విమర్శలు చేసి మా లీడర్‌కు, మా పార్టీని అదే రకంగా దీంటో సమస్య లేనిదానిని సృష్టించి చెప్పే ప్రయత్నం వాళ్లు చేస్తుంటారు . అలాంటప్పుడు వారు 74 లో స్టేట్‌మెంట్ ఇచ్చి అక్కడ ఉన్న సభ్యులతో మాట్లాడించి క్లోజ్ చేయడం ధర్మం కాదు .

మ.12.30

ఎందుకంటే వారు కావాలని చేస్తున్న సమస్య కాబట్టి దీని మీద మాట్లాడడానికి మా క్కూడా ఒక ఆపర్ట్యునిటీ ఇవ్వాలి. నేను తమని రిక్వస్ట్ చేసేది, దీనిని ఒక షార్ట్ డిస్కషన్ గానో, హాఫ్ యాన్ అవర్ డిస్కషన్ గానో పెట్టి మాకందరికీ అవకాశం ఇవ్వండి. మాకు కూడా మీరు అవకాశం ఇవ్వాలి కదా. వారు గ్రామ పంచాయతీ అంటున్నారు, పేపర్లున్నాయని అంటున్నారు. మా దగ్గర కూడా పేపర్లు వున్నాయి. అసలు ఇస్యూ కాని దానిని ఒక ఇస్యూ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. పర్సనల్‌గా మా మీద అటాక్ చేయాలి, దెబ్బ తీయాలి, మా గొంతులు నొక్కాలని ప్రయత్నిస్తున్నారు. అందుకనే ఈ ఇస్యూను రెయిజ్ చేస్తున్నారు.

MR.SPEAKER: We will stick to rules of procedure. As you rightly said the Minister has already made a statement on that under rule 74. So, the members whose names are listed will seek clarification pertaining to that statement.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఇంత వరకూ నేను ఎటువంటి ఎలిగేషనూ చేయలేదు. ఆంధ్ర జ్యోతి పేపర్లో వచ్చింది, అక్కడ కొంతమంది వ్యక్తులు చనిపోయినట్లు. వారికి సంబంధించిన ప్రజల రియాక్షన్‌ను చదవమని చెప్పి తమ ద్వారా చంద్రబాబు నాయుడు గారికి పంపించాను. ఇంత వరకూ నేను ఏ విధమైన ఎలిగేషనూ చేయలేదు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఇప్పుడు ఎలిగేషన్ చేస్తాను, సర్, లెట్ దెమ్ బి రెడీ. సర్, మంత్రి గారి సమాధానంలో చెప్పారు, .....

MR.SPEAKER: Now the matter is very clear. He is seeking clarification on the statement. If he is making any allegations against any member with proper notice, definitely the member against whom he is making allegations, will have an opportunity. This is all well within the ambit of our rules. If you want to add something more, Devender Goud Garu, we are going through certain procedure, and the rules are very clear and the procedure is clearly specified in Kaul and Shakdher. Now if any Member goes beyond this, the Chair will ensure that he does not go. That is No.1. No.2 is if any allegations are made with proper notice, the member against whom allegations are made, would have an opportunity to reply to them. If you feel that as a political party you also like to express your views, unfortunately rule 74 does not provide for that.

SRI T.DEVENDER GOUD: That is what I am trying to bring it to your notice.

MR.SPEAKER: You are trying to seek my intervention to give you an opportunity. Let us be very clear. You want an opportunity to be given to you.

SRI T.DEVENDER GOUD: Speaker Sir, that is what I am trying to bring to your notice. తమ చెయిర్ మీద మాకు అపారమైన రెస్పెక్ట్ వుంది. నేను ఒకటే రిక్వెస్ట్ చేసేది. వారు కావాలని, లేని సమస్యలను తీసుకొచ్చి లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మీద ఆరోపణలు చేస్తూ, రూల్ 74 క్రింద లేవనెత్తారు. తమరు రూల్ 74 క్రింద అలౌ చేసారు. అసలు ఇటువంటి సబ్జెక్ట్‌ను రూల్ 74 క్రింద అలౌ చేసి వుండాల్సింది కాదు. ఇది నా పర్సనల్ ఒపీనియన్. I firmly believe in it. It is not a subject to be given under rule 74. రూల్ 74 క్రింద చర్చ పెట్టేసేసి, నోటీసు ఇచ్చిన వారే మాట్లాడాలి, మిగిలిన వారు మాట్లాడకూడదంటే ఎట్లా సర్ ? తమరు రూల్ 304 క్రింద షార్ట్ డిస్కషన్ పెట్టి వుంటే మేమందరమూ సంతోషించే వారం. ఎందుకంటే మేము కూడా చెప్పుకోడానికి అవకాశం వుండేది because you must also understand the issue.

MR.SPEAKER: I have already understood. Now you have to listen. Let us not deviate from the main point. I understand your expression on this. You made your point very clear. You think that this is a subject, which is debatable where you should have an opportunity. That is your view before this House. But the point here is it has been admitted under rule 74. Now statement has been given. Very clearly it pertains to the question. The member is advised to limit himself seeking clarifications only on the statement. But during the course of it if allegations come...yes, it is a practice that allegations are coming through proper notice and members are entitled to allege under proper rules and notice. Now if the Member has given a notice under a specific rule and made allegations, the member against whom allegations are made will be given an opportunity to reply. Now we cannot deviate from this practice. If you feel you will have to express your opinion... మీరు కూడా మీ అభిప్రాయాలను ఈ సబ్జెక్ట్ మీద తెలపాలని అనుకున్నపుడు, if there is something more to add, you will also have your options. You utilise them. Under different rule you can come. That will also be taken up. Now we will limit this.

(Interruptions from T.D.P.)

No more technicalities.

SRI P.KESAV: Submission to the Chair, Sir. Kindly see page 492 of Kaul and Shakdher. The member was going at length. So we wanted to bring it to the notice of the Chair. My request to the Chair is that the Chair always has a right to club the names. It can be taken. We will give it in a form of SNQ. You can club the names.

MR.SPEAKER: I have already made it very clear. Rule 74 limits to only five members. మీరు మీ పార్టీ అభిప్రాయాన్ని తెలపాలనుకుంటే, you come under different rule. We will examine that.

SRI P.KESAV: We come under SNQ.

MR.SPEAKER: If you want to add anything more, you will be given an opportunity. You come under a different rule.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : సర్, ఇందులో రెండు విషయాలున్నాయి. ఒకరు ఎస్.టి.కి చెందిన వారు, ఒకరు ఎస్.సి.కి చెందిన వారు, మరొకరు ఒ.సి.కి చెందిన వారు చనిపోవడం జరిగింది. ఒకరు వారి హెరిటేజ్ సంస్థలో పనిచేసే వ్యక్తి. ఆయన బంధువులు ఫ్యాక్టరీ ముందు ధర్నా చేయడానికి వెళితే, అక్కడ వున్న తెలుగుదేశం నాయకులు శంకర రెడ్డి గారు, దొరబాబు గారు నెగోషియేట్ చేసి, రు.3 లక్షల కంపెన్సేషన్ ఇస్తామని చెప్పడం జరిగింది.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : సర్, ఇది ఎం.ఆర్.ఒ. రిపోర్టులో వుంది, సి.ఐ. రిపోర్టులో వుంది, పేపర్లో వుంది, కలెక్టర్ రిపోర్ట్‌లో వుంది. ఏమిటి సార్, ఇదంతా ?

డా. ఎన్. జనార్ధన రెడ్డి : సార్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. కిరణ్ కుమార్ రెడ్డి గారు ఇక్కడ సభలో లేని వ్యక్తుల పేర్లను తీసుకొచ్చి, వారు నెగోషియేట్ చేస్తున్నారు, డబ్బులు ఇచ్చారని చెబుతున్నారు. వారు వచ్చి ఇక్కడ చెప్పుకోడానికి అవకాశం వుందా ? లేదు కదా. అందుకని వాటిని ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : సర్, మీ ద్వారా కావాలంటే ఈ రిపోర్టులను వారికి పంపిస్తాను. ఎం.ఆర్.ఒ. రిపోర్టు పంపిస్తాను, సి.ఐ. రిపోర్టు పంపిస్తాను, పేపర్లలో వచ్చింది కూడా వారికి పంపిస్తాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : వారందరూ మీ వాళ్లే కదా.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు మిత్రులందరూ పోడియం దగ్గరకు వచ్చారు. ' వుయ్ వాంట్ జస్టిస్ ' అని స్లోగన్స్ ఇచ్చారు. ఆ ఎస్.సి., ఎస్.టి. సోదరులకు జస్టిస్ చేయాలనే వారిని కోరుతున్నాను. చంద్రబాబు నాయుడు గారికి సంబంధం వుందని ఇప్పటి వరకూ నేను చెప్పనేలేదు. దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు సంబంధం వుందని ఆయనే చెప్పారు. ఇంత వరకూ నేను ఎటువంటి ఎలిగేషనూ చేయలేదు. కేవలం పేపర్‌లో చదివింది పంపించాను అంతే.

ఎ.పి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు టాస్క్ ఫోర్స్ ఒక రిపోర్టు ఇచ్చింది. మినిస్టర్ గారి స్టేట్మెంట్‌లో దీని గురించి ఒక్కటి కూడా వ్రాయ లేదు.

ఆ నీరు కలుషితమైంది, కాబట్టి అక్కడ ముగ్గురు చనిపోయారని చాలా క్లియర్‌గా ఇవ్వడం జరిగింది. నేను అన్నీ కాదు కాని, కేవలం నాలుగైదు పాయింట్లు మాత్రమే చదువుతాను. "Violations by M/s Heritage Foods. The industry is processing milk foods exceeding the quantity mentioned in CFD and CFO applications." వీరికి కెపాసిటీ వుండేది 1.5 లక్షల లీటర్లకు. కాని ప్రతి నెలా 1.90 లక్షల లీటర్లు, 1.80 లక్షల లీటర్లు, 2 లక్షల లీటర్లు ఒక్క రోజులో ప్రాసెస్ చేస్తున్నారు. ఇది రిపోర్టులో వుంది. వారికి ఇచ్చిన పర్మిషన్ కంటే చాలా ఎక్కువ ప్రాసెస్ చేస్తున్నారు. వీరికి వున్న ఎఫ్లుయంట్ ప్లాంట్ 350 ఎం.3, అంటే, రోజుకు 3.5 లక్షల లీటర్ల పాలను ట్రీట్ చేయడానికి కెపాసిటీ వుంది.

మ.12.40

5 లక్షలది వేస్తు పోతోంది. The second point is that the industry is not meeting the BOD discharge standards. BOD, i.e., biological oxygen demand 10 mg per litre ఉండాలి. ఇక్కడ రిపోర్టులో 194 ఎమ్.జి. అంటే డబుల్ ఉంది. సి.ఓ.డి. chemical oxygen demand 250 mg per litre ఉండాలి. 404 mg per liter ఉండాలి. అంటే వంద శాతం స్టాండర్డ్ ఎఫెక్ట్ కంటే కలుషితం డబుల్ ఉంది. Third point is the industry provided multiple bio-pass arrangement to avoid routing of the entire effluent through E.T.P. as routing of entire effluent through UAFP will adversely impact its performance. 1996లో ఫ్యాక్టరీ స్టార్ట్ చేసినప్పుడు ముఖ్యమంత్రిగా మీరు ఉన్నారు. 2004వరకు for construction of new E.T.P. the industry was having only lined tanks with three oxidated ponds without bottom lining. అంటే, నీరు కలక్ట్ చేసే పాండ్ బాటమ్ లైనింగ్ లేకుండా పూర్తిగా లోపలికి పోయి 8 సంవత్సరాల కాలం భూమి కలుషితమైంది. ముఖ్యమంత్రిగా మీరు ఉన్నప్పుడు ఏ రోజు కూడా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు వెళ్లి చెక్ చేసిన పాపాన పోలేదు. అందువల్ల ఈ కలుషితం వచ్చింది. The industry needs fifty acres of land.

(Interruptions)

The industry needs fifty acres of land for effective disposal of 5 lakh litres of waste. 5, 6 ఎకరాల వారు ఈ కలుషితం వాడుతున్నారు. అంటే టోటల్ ఏరియాలో కంటామినేషన్ వస్తుంది. ఈ టాస్క్ ఫోర్సు రిపోర్టు క్లియర్‌గా ఉంది. అక్కడ ముగ్గురు వ్యక్తులు చనిపోయారని రిపోర్టులో క్లియర్‌గా రావడం జరిగింది. ఈ టాస్క్‌ఫోర్సు రిపోర్టుని అనుసరించి ఎన్ని రోజుల్లో ఆ ఫ్యాక్టరీ నుండి కలుషితమైన నీటిని వదలకుండా చేస్తారు. ముఖ్యంగా గ్రామస్థులు ముగ్గురు చనిపోయారు. దాదాపు 40 మంది జ్వరాల బారిన పడ్డారు. ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్, హెరిటేజ్ సంస్థ ఖర్చుతో ఉన్న చుట్టు ప్రక్కల గ్రామస్థులకు చేర్చేంత వరకు త్రాగు, సాగు నీరు రెండు కలుషితమైపోయాయని అక్కడి ప్రజలు చెపుతున్నారు. ఈ రిపోర్టు ప్రకారం, ఎప్పటి వరకు ఆ ఫ్యాక్టరీని ఈ కార్యక్రమాలు తీసుకోవాల్సిందిగా ఆదేశిస్తారు. మూడు వారాల్లో ఆ సంస్థ యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చేయాలి. ప్రాసిక్యూట్ చేయడమే కాకుండా నెగ్లిజన్స్ క్రింద ముగ్గురు ప్రాణాలు కోల్పోయిన దానికి ప్రాసిక్యూట్ చేసి రెక్టిఫై చేసే వరకు ఆ ఫ్యాక్టరీని సీజ్ చేయాలి. ఒక బలమున్న వ్యక్తి 5, 6 వందల మందిని ప్రోగు చేసుకొని వారిపైకి వెళితే వారికి మూడు లక్షల రూపాయల కాంపెన్సేషన్ ఇచ్చారు. మూడు లక్షల రూపాయలు తక్కువ. 5 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను. చనిపోయిన ఎస్.సి. ఎస్.టి. వారు దిక్కు లేని వారని వారికి ఒక్క రూపాయి కుడా కాంపెన్సేషన్ ఇవ్వలేదు. వారికి కూడా ఖచ్చితంగా ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇటువంటి చర్యలు ఏమి జరిగానా ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుంది. అంతవరకు ఈ ఫ్యాక్టరీని మూసివేయాలని కోరుతున్నాను. కేసులు పెట్టారో లేదో నాకు తెలియదు. దాని కంటే దురదృష్టకరమైన విషయం ఏమంటే, ఆ ఫ్యాక్టరీలో 110మంది పర్మినెంట్ ఎంప్లాయిస్ ఉన్నారు, 150 మంది టెంపరరీ ఉద్యోగులు ఉన్నారు అని నేను చదివాను. బిలో మినిమం వేజస్ ఇచ్చి కార్యకలాపాలు జరుపుకొంటున్నారు. లేబర్

డిపార్ట్‌మెంట్‌కి, పి.ఎఫ్. డిపార్ట్‌మెంట్‌కి వెంటనే చెప్పి, చెక్ చేసి అందర్ని పర్మనెంట్ చేసి, సక్రమంగా జీతాలు ఇప్పించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది.

చంద్రబాబునాయుడు మా జిల్లాకు సంబంధించిన వ్యక్తి. మొన్న మునిసిపల్ ఎలక్షన్స్‌లో ఆయన సైడ్‌గా వచ్చారు. మా మహిళా శాసనసభ్యురాలిపైన ఆయన మాట్లాడిన మాటలు ఒక్క సెంటెన్స్‌లో చెప్పి ముగిస్తాను. మా ప్రభుత్వంలో పలమనేరు ఇన్‌ఛార్జీగా ఉన్న శాసనసభ్యురాలు, శ్రీమతి గల్లా అరుణ కుమారి గారు, మా ప్రభుత్వంలో చాలా పనులు చేసుకొన్నారు. తెలుగుదేశం పార్టీ కన్ను తెరిస్తే, మీ వ్యాపారాలు మూసేస్తాం అని చంద్రబాబునాయుడు చెప్పారు. ఖబర్దార్ అవసరమైతే నేను ఇక్కడే తిష్టవేసి ముసేయిస్తాను అన్నారుట. ఇది మీకు మంచిదా. 1989వ సంవత్సరంలో గల్లా అరుణకుమారి గారు చంద్రగిరి నుండి ఎన్నికల్లో నిలబడితే, మీరు పారిపోయి కుప్పంలో నిలబడ్డారు. ఒక ఆడ కూతురుపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం మంచిదా అని ప్రశ్నిస్తూ, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీమతి జి. అరుణకుమారి (చంద్రగిరి) :– అధ్యక్షా, దురదృష్ట సంఘటన 29వ తేదీన నా నియోజకవర్గంలోని చంద్రగిరి మండలంలో జరిగింది.. అంతకు ముందు ప్రజా పథంలో నేను వెళ్లినప్పుడు ఈ హెరిటేజ్ ఫ్యాక్టరీ నా నియోజకవర్గంలోని 'కాసిపెంట్ల' అనే రూరల్ ఏరియాలో పెట్టడం జరిగింది. ఈ పరిశ్రమ వచ్చినందుకు తొలుత రైతులు చాలా సంతోషించారు. పాల ఉత్పత్తికి సంబంధించింది కాబట్టి మహిళలు, రైతులు అందరు బాగుపడతారని, వారి జీవన ప్రమాణాలు మెరుగౌతాయని సంతోషించారు. వారంతా కలసి ఫ్యాక్టరీ వల్ల మేలు జరుగుతుందన్న ఉద్దేశ్యంతో, వారి భూములను ఇచ్చి సహాయం అదించడం జరిగింది. ఫ్యాక్టరీ వచ్చింది. బాగానే జరుగుతుందని నేనూ అనుకొన్నాను. ప్రజాపథం కార్యక్రమంలో ఆ ప్రాంతం వెళ్లినప్పుడు అక్కడి ప్రజలు రంగు నీటితో ఉన్న సీసాలను తీసుకు వచ్చి హెరిటేజ్ పాల ఫ్యాక్టరీ వల్ల కలుగుతున్న కాలుష్యం వల్ల నీరు రంగుమారుతోందని, దీని విషయంలో తగు చర్యలుగైకొనాలని కోరారు. ఈ నీటిని త్రాగడం వల్ల మా ఆరోగ్యాలు పాడవుతున్నాయని, అనారోగ్యంతో బాధ పడుతున్న పిల్లలను చూపించడం జరిగింది. ఆ రోజున కూడా నేను ఏ విధమైన ఆరోపణలు చేయలేదు. ఈ రోజు మాట్లాడుతున్నానంటే, చంద్రబాబునాయుడు గారిపైన నాకేదో ద్వేషము, విరోధము ఉండి కాదు. అక్కడ ఉన్న రైతుల వాణి, మహిళల వాణి వినిపించడానికే ఈనాడు మాట్లాడుతున్నాను. ఆ రోజు మహిళలు వచ్చి మా బ్రతుకులు బాగు పడతాయని, మాకు ఉన్న పొలాలను ఇచ్చి ఈ ఫ్యాక్టరీకి సహకరించాము. ఈ రోజు కనీసం మా ఆరోగ్యానికే భద్రత లేకుండా పోయింది దీనిపై తగు చర్యలు తీసుకోవాలని నన్ను అడిగినప్పుడు, మీరంతా ఒకరికొకరు కావాల్సిన వారు బంధువులు, సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పాను. నేను రెచ్చగొట్టే వ్యవహార మేమీ చేయలేదు.
మ. 12.50

కాకపోతే అక్కడికి వెళ్లిన అధికారులందరు దీనిని దృష్టిలో ఉంచుకున్నారు. అధికారులకు ఈ విధంగా దాని కొరకు సరిపోయే విధంగా సూచనలు ఇవ్వడం జరిగింది. తర్వాత నేను ఏదైనా మాట్లాడితే వారు అనే వారు ప్రజలు చూస్తున్నారు, ప్రజలు చూస్తున్నారు అని. మరి ఈ రోజు న్యాయం చేయమని అడుగుతూ ఉంటే , ఈ రోజు ఆ గ్రామ ప్రజలు చూస్తున్నారు. మీరు అడిగిన దానికి పౌరుషం ఉంటే వారు మిమ్మల్ని అక్కడ అడుగు కూడా పెట్టనీయరు. ఇప్పుడు వారు నన్ను చెప్పనీయకుండా అడ్డుకుంటున్నారు.

ఆ రోజు 28 వ తేదీన వర్షాలు బాగా పడి అక్కడ కాల్వలు, చెరువులు తెగిపోయే పరిస్థితి ఉంది. కాశి పెంటలో దురాక్రమణలో ఉండే ల్యాండులో కాలువలు త్రవ్వించినట్లయితే నీరు బాగా పడుతుందని ఎమ్ఆర్ఓను అడిగినప్పుడు వెంటనే

పోలీసు ప్రొటెక్షను తీసుకుని, కాల్వలు తవ్వించండి అని చెపితే వారు కాలువలు తవ్వేరు. ఆ నీళ్లు చూడటానికి ఇంకా అవసరమైన పనులు చేస్తే కొన్ని చెరువులు నిండుతాయని, నేను ఆ రోజు అక్కడకు వెళ్లడం జరిగింది. అక్కడ ఉన్న ఎస్సి ఎస్టిలు రైతులు, మహిళలు అందరు వచ్చారు. తెలుగుదేశం మా గురించి పట్టించుకోవడం లేదు. అయినా కూడా మీరు ఎమ్మెల్యే. మీరు తప్పకుండా దీనిని గురించి చర్యలు తీసుకోండి అని ఈ కలుషితమైన నీటి వలన మేము చాలా అవస్థలకు గురి అవుతున్నామని వారు ఆ రోజు చెప్పడం జరిగింది. అధికారులకు సూచనలు ఇచ్చాను. అయితే మళ్లీ 29వ తేదీ నాటికి ముగ్గురు చనిపోయారు. 29 మంది అస్వస్థతకు గురయ్యారు అని చెబితే మండలాధికారులను, వైద్యాధికారులను అందరనూ రప్పించి, నేను ఆ గ్రామానికి పోవడం జరిగింది. 29 మంది అస్వస్థతకు గురైతే 108 మంది వైద్య బృందాల సహాయంతో అక్కడకు వెళ్లి, వారికి సెలైన్లు ఇవ్వడం జరిగింది. చనిపోయిన ఇద్దరిలో ఒకరు దళిత మహిళ. 30వ తేదీన మునిస్వామినాయుడు అనే ఫ్యాక్టరీ వర్కరు చనిపోవడం జరిగింది. కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పినట్లు ఓ.సి. అని చెప్పి, తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ వచ్చి మాట్లాడేరు. రూ.3 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని ఆ ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రామిస్‌లు చేశారు. ఈ విషయం న్యూస్ పేపర్లలో కూడా వచ్చింది. కాని కనీసం ఎస్సి, ఎస్టిలకు ఒకరికి కూడా ఎటువంటి సహాయం చెయ్యలేదు. ఎస్సి, ఎస్టిలు ఒక మీటింగు పెట్టుకుని ఎమ్మెల్యే గారు ఓ.సి. కాబట్టి డబ్బులు వారికే ఇచ్చారని, ఎస్సి, ఎస్టి లకు డబ్బులు ఇవ్వకపోయినా ఆమె మెదలకుండా ఊరుకున్నారని నాపైన కూడా ఆరోపణ న్యూస్ పేపర్లో స్టేట్‌మెంటు వచ్చింది.

(ప్రతి పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

వారు అడిగిన వాటన్నింటికీ నేను సమాధానాలు చెబుతున్నాను అధ్యక్షా. మేనేజ్‌మెంటు వచ్చి ఆ రోజు నాతో మాట్లాడటం జరిగింది. మేనేజ్‌మెంటు వారికి ఒక లేఖ ఇవ్వడం జరిగింది. ఇక్కడి పరిస్థితులు చాలా వివరంగా అందులో రాయడం జరిగింది. దీనిమీద స్పందించాలని మేనేజ్‌మెంటుకు లేఖ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా అక్కడ జరుగుతున్నది. వాళ్లేదో అరుస్తున్నారు. పర్సనల్‌గా ఏదో క్రిటిసిజం చేస్తున్నారంటున్నారు. మునిసిపాలిటీ ఎలక్షన్సుకు, ఫ్యాక్టరీకి ఏమి సంబంధం? మాజీ ముఖ్యమంత్రి, ఒక పార్టీ లీడరు మునిసిపల్ ఎలక్షన్సు సందర్భంగా పలమనేరుకు వచ్చి, మాట్లాడుతూ ఇక్కడ ఒక శాసన సభ్యురాలు చాలా ఉత్సాహ పడుతున్నారు. మేము గవర్నమెంటులో ఉంటే ఈ ఫ్యాక్టరీ మూత వెయ్యడానికి ఒక్క క్షణం పట్టేది కాదు. మేము కళ్లు తెరిస్తే మీ వ్యాపారం మూత పడుతుంది, ఖబడ్దార్ అని అన్నారు. ఒక పార్టీ నాయకుడు నన్ను ఆ విధంగా అన్నారు. పలమనేరు మునిసిపల్ ఎలక్షన్సుకు నాకు ఏమిటి సంబంధం? అంత దూరం నుంచి వ్యాన్ కట్టుకు వచ్చి, ప్రతి గ్రామానికి, వాడ వాడకు తిరిగి వారు మునిసిపల్ ఎలక్షన్సులో ప్రచారం చేశారు. వారి పార్టీ కోసం చేశారు. నాకు మా పార్టీ ఆదేశించింది. మా పార్టీ లీడరు ఆదేశించారు కాబట్టి నేను అక్కడకు వెళ్లాను. దానిలో తప్పు ఏమైనా ఉందా? దానికి దీనికి ఏం సంబంధం ఉంది?

వీరు త్రీమెన్ కమిటీ, ఫైవ్ మెన్ కమిటీ వేసి, ప్రతి మునిసిపాలిటీకి పంపించడం జరిగింది. నేను అధిష్టాన వర్గం ఆదేశించిన మేరకు వెడితే, నన్ను ఈ ఫ్యాక్టరీ మూత వేయండి అని అనడంలో అర్థం ఉందా? ఈ విధంగా పర్సనల్ ఎలిగేషన్సు, క్రిటిసిజం ఎందుకు వచ్చిందో నాకు తెలియడం లేదు. కేవలం మా ఫ్యాక్టరీ మీద ఈ విధంగా మాట్లాడటం మంచిది కాదు. నేను చెప్పేది ఒకటే. ఇప్పుడు ఎస్సి, ఎస్టి లు అందరికీ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. వారికి ఏ విధంగా డబ్బులు ఇచ్చారో అదే విధంగా ఎస్సి, ఎస్టిలకు డబ్బులు ఇవ్వాలి. తర్వాత ఇక్కడ సర్పంచి, మేనేజ్‌మెంటుకు పంచాయతీ సెక్రటరీ లెటరు రాశారు. కలుషితమైన నీరుంది. 11 గ్రామాలలో నీరు కలుషితమైపోతున్నదని, దానిని గురించి చర్యలు తీసుకోవాలని, అందరూ మేనేజ్‌మెంటుకు చెప్పడం జరిగింది. ఆయన ఇచ్చిన రిప్లయి చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. వాళ్లు అన్నారు, మీ గ్రామాలలో ఉండే ఊరకుక్కలు అన్నీ వచ్చి, మా ఫ్యాక్టరీలో పడి మమ్మల్ని ఎంబరాస్ చేస్తున్నాయి, కాబట్టి ముందు మీరు ఆ కుక్కలను చంపించండి, అని వాళ్లు ఆ లెటరులో ఇచ్చారు. అయినా గ్రామస్థులు అందరూ డబ్బులు వేసుకుని, పర్మిషను తీసుకుని అక్కడ

ఉన్న కుక్కలను పట్టించడం జరిగింది. అక్కడ కాలుష్యం ఉంటేనే కదా కుక్కలు వెడతాయి? లేకపోతే ఎందుకు వెడతాయి? కాబట్టి నేను చెప్పేది ఏమిటంటే ..

( అంతరాయం)

వాళ్లొకటే అరుస్తున్నారు. ఎందుకు అరుస్తున్నారో నాకు తెలియదు. నేను ఎప్పుడూ కూడా వివాదాల జోలికి పోలేదు. 20 సంవత్సరాల నుంచి పొలిటికల్‌గా ఉన్నాను. ఒక్కనాడు కూడా ఎవరినీ విమర్శించడం జరగలేదు. ఆనాడు, ఆ రోజు చంద్రబాబు నాయుడు నన్ను విమర్శించడం నిజంగా క్షమించరాని విషయం. ఎందుకంటే, ఒక మహిళగా రాజకీయ పార్టీ ఆదేశిస్తే నేను పలమనేరు వెడితే, వారు వచ్చి నన్ను బెదిరించడం బాగా లేదు. అదే విధంగా ఇప్పుడు కూడా నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు.

కాబట్టి నేను చెప్పేది, ఈ రోజు పరిశ్రమలు ప్రజల ప్రాణాలు కాపాడటం కోసం ఉండాలి. కాని ప్రజలు ప్రాణాలు తియ్యడానికి కాదు. నేను చెప్పేదేమిటంటే, ఇప్పటికి అయినా గాని, వాళ్లు వాస్తవాలు తెలుసుకోవాలి. మినిస్టరు గారు స్టేట్‌మెంటు ఇచ్చారు. పొల్యూషను కంట్రోల్ బోర్డు ప్రత్యేకమైన ...

( అంతరాయం)

అధ్యక్షా, జనార్ధనరెడ్డి గారిని కూర్చోమనండి. ఆ రోజు కూడా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో కూడా వెళ్లాను. బావులలో నీరంతా కలుషితమైపోయింది. బావులు సీజ్ చేయడం జరిగింది. ఆ విషయం వాస్తవం అవునా కాదా? ఈ అరిచే వాళ్లందరినీ ఆ విషయాన్ని తెలుసుకోవలసిందిగా కోరుతున్నాను. కాబట్టి నేను చెప్పేది, మంత్రి గారు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అక్కడ ఉన్న రైతులు, మహిళలు, పిల్లలను కాపాడటం కోసం పొల్యూషను కంట్రోల్ చేసి, కలుషితమైన నీరు లేకుండా అక్కడి వారికి మంచి నీటి సదుపాయం కల్పించాలని ఎస్‌సి, ఎస్‌టి వారికి తగిన విధంగా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుకుంటున్నాను.

**మ.1.00**

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఆల్ ఫ్లోర్ లీడర్సు ఉన్నారు, అసెంబ్లీ ఇది, లైవ్ వున్నది. ఈ రోజు జరిగిన విధానం మనం ఒకసారి ఆలోచిద్దాము. జీరో అవర్ మీరు క్యాన్సిల్ చేశారు, దేనికి క్యాన్సిల్ చేశారో ఎవ్వరికి తెలియదు. మాకు అయితే చాలా స్పష్టంగా తెలుసు. మేము ఒక ఎజండా మీకు పంపించాము. కాబట్టి జీరో అవర్లో రైజ్ చేస్తామని కావాలని మీరు క్యాన్సిల్ చేశారు. ఈ రోజు ఇక్కడ జరిగింది చూస్తే మీరు కాల్ అటెన్షన్ ఇది రైజ్ చేయించారు. అంటే పర్మిషన్ ఇచ్చారు. మీరు పర్మిషన్ ఇచ్చిన తరువాత

(అంతరాయం)

ఐయామ్ సారీ, నేను చాలా స్పష్టంగా చెప్పాను. మీరు కాల్ అటెన్షన్ ఎలా చేశారు. ఇది కాల్ అటెన్షన్ క్రింద చేసినప్పుడు ఈ ప్రక్క సభ్యులను మిమ్ములను అడిగారు, ఒక పార్టీ లీడర్‌పైన ఎలిగేషన్ పెట్టినప్పుడు మాకు చెప్పుకొనే అవకాశం ఇవ్వమని మిమ్ములను రిక్వెస్టుచేశాము. ప్రజాస్వామ్యంలో మీకు అధికారం వున్నది. మీరు కావలంటే ఇది 74ని షార్టు డిస్‌కషన్‌గా కన్‌వర్టు చేయవచ్చు, ఇంకొకటి చేయవచ్చు కాని ఎప్పుడు లేని విధంగా ఉపన్యాసాలు అన్నీ చెప్పారు. ఈ విషయం కాకుండా ఎన్నికల విషయం కూడా మాట్లాడితే మీరు ఎలా చేశారు. అన్నీ ఎలా చేసిన తరువాత మా సభ్యులకు కూడా, ఒక లీడర్ పైన వచ్చిన ఎలిగేషన్‌పైన్ క్లారిఫికేషన్ చెప్పుకొనే అవకాశం కూడా మీరు ఇవ్వకపోతే, మీరుచెప్పండి, ఏవిధంగా చేయమంటారో చెప్పండి.

ఈ హౌస్‌లో దాని ప్రకారం పోదాము. అందరికి సమాన హక్కులు ఉన్నాయని అందరం కూడా వారి వారి అభిప్రాయాలు నిర్బయంగా చెప్పుకొనే అవకాశం వున్నది అని నేను అనుకుంటున్నాను. ఆ విధంగా కాకుండా ఒక ప్రక్క సభ్యులు మాత్రం వాళ్ల ఇష్ట ప్రకారం బురదచల్లి , లేకపోతే ఆరోపణలు చేసి, చెప్పుకొనే అవకాశం ఉన్నది. ఇంకో ప్రక్క ఉన్న సభ్యులకు లేకపోతే మీరు ఆలోచించి చెప్పండి ఏది కావాలంటే, మీరు ఏమి మాట్లాడవద్దు అండీ, మీరు కూర్చోండి అపోజిషన్ లీడర్‌గా మీరు

మాట్లాడడానికి వీలులేదు అంటే నేను గమ్మున కూర్చొంటాను, బాధలేదు. ఈ ప్రక్క పదే పదే మా డిప్యూటి లీడర్ మిమ్ములను అడిగారు, మాకు కూడా అవకాశం ఇవ్వండి మేము కూడా చెప్పుకోవాలంటే , మీరు నోటీస్ ఇవ్వండి అని మీరు అడిగారు ,ఇస్తామన్నారు. ఆ నోటీసు కూడా మీకు పంపించారు. మేము పూర్తిగా సహకరిస్తున్నాము. మీరు ఒకసారి ఆలోచించండి ,ఎక్కడ జరగదు ఇది, ఎదురు దాడి, ప్రతి రోజు బురదచల్లే కార్యక్రమం, ప్రతి రోజు ఏమిలేని దానిని ఇస్యూ చేసి బురదచల్లుతావుంది. అసలు ఇస్యూ కూడా చర్చికి రానీయకుండా చేసే పరిస్థితి వస్తుంది. మీరు ఆలోచించి ఏ విధంగా సభను కండక్టు చేస్తారో మీరు చేయండి. మమ్ములను చెప్పమంటే చెబుతాము. వద్దు అంటే ఫర్వాలేదు. ప్రజలందరూ చూస్తున్నారు. వాళ్లే నిర్ణయిస్తారు.

మిస్టర్ స్పీకర్: మీరు రైజ్ చేసిన ఇస్యూస్ రెండు ఉన్నాయి ఒకటి సభ రూల్సు ఆఫ్ ప్రొసీజర్ ప్రకారంగా నడవాలనా లేదా ఎలిగేషన్ వచ్చినప్పుడు ఇస్యూ మీద అందరికి అవకాశం ఇవ్వాలని, నడవాలనేది మీరు లేవనెత్తారు. The matter is very clear. మొదట నుంచి కూడా ఎడ్జెర్నమెంటు మోషన్ వచ్చినప్పుడు.. that is being disallowed and was allowed to raise under different forms. Various options are there. అంటే రూలు 74 వుంది, రూలు 304 వుంది, లేకుండారూలు 51 వుంది. దీంటో లేవనెత్తిన ఇస్యూ వుయికెన్ టేకెన్అప్. ఈ రోజు Rule-74 came. రూలు 74 క్రింద ఈ రోజు రూల్ 74 క్రింద రెండు ఇస్యూస్ లిస్టు అయి ఉన్నాయి. Under Rule-74, only the Members whose names have appeared on the list are entitled to seek clarifications. So, Sri N. Kiran Kumar Reddy started seeking clarifications at 12-34. Under the rule, he is entitled to speak for 10 minutes. But he finished it earlier. Smt. Galla Aruna Garu started seeking clarifications at 12-48 PM and the same was ended at 1-03 PM. While seeking clarifications certain allegations were made. Such of the persons on whom such allegations have been made are definitely entitled to seek further clarifications or can utilize the provision of right to reply. So, the issue is very clear. An allegation has been made against the Leader of the Opposition. So, he got every right to reply. He can utilize that. So, the issue is very simple. The allegations have been made against the Leader of the Opposition and he has got every right to reply.

Secondly, ఈ రూల్ ప్రకారంగా సబ్జెక్టు నడుస్తుందా? లేదా అనే మాట మీరు లేవనెతారు. The discussion on this issue was started at 12-35 PM and the House wanted to complete the discussion at 1-05 PM. But we are unable to do that. Now, we are almost at the fag end of the discussion and the Minister is ready to present his reply for the same. But, ఈ ఇస్యూని తీసుకొని కాదు. మనకు నిన్న కాని మొన్న కాని ఆవేదనకు ఎందుకు ఎక్స్‌ప్రెస్ అవుతుంది ఇక్కడ. Members are telling that... సమయం రావడం లేదు ఒక ఇస్యూతో క్లోజ్ అయిపోతుంది, మీరు స్ట్రిక్టుగా ఉండండి, మీరు రూలు ప్రకారం నడిపీయండీ, మీరు కూడా సూచనలు ఇచ్చారు. నేను 74 స్టార్టు అయినప్పుడే చెప్పాను... we should finish the same within half-an-hour. But, if you feel that the Leader of the Opposition is entitled to speak, he can do so. In my opinion, the matter is very limited. The matter should not be politicized. The matter related to a certain company and its management. Good or bad some responsible leader owns it. Therefore, he has got the right to reply. But. let us not politicize the issue. Let us not waste the time of the House.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, నేను ఎలిగేషన్ చేయలేదు. పేపర్లో వచ్చిన హెడ్‌లైన్సు వరకు చదివి అదే చదవాలని పంపించాను. నేను ఒక్క ఎలిగేషన్ కూడా చేయలేదు. ఆంధ్రజ్యోతి పేపర్లో వచ్చింది నేను చదివి వారికి పంపించాను, నేను ఎలిగేషన్ ఒక్కటి కూడా చేయలేదు.

మిస్టర్ స్పీకర్: The matter is purely subjective. It is with regard to pollution. But, ఈసభలో ఈ చర్చ ఎట్లా ఎట్లా జరిగిందో, ఈ రాజకీయ పార్టీ ఆ రాజకీయ పార్టీని అనడం, ఆ రాజకీయ పార్టీ ఈ రాజకీయ పార్టీని అనడం, unfortunately, it has taken that direction.

SRI P KESAV : Sir, I am on a Point of Submission.

MR. SPEAKER : What is your Point of Submission ? Under which Rule are you going to raise the same?

SRI P. KESAV : Sir, I am referring to page-123 of Kaul and Shakdhar.

MR. SPEAKER : Today lot of rules have come up. Hereafter, we will only stick to the rules. It makes the Speaker's job much easier. Tell me about the rule.

SRI P KESAV : Sir, I am referring to last paragraph of Page-123, wherein it was stated that " the principal duty of the Speaker is to regulate the proceedings of the House and to enable it to deliberate and decide on various matters coming before it. " Sir, the next thing is... " Considering the various notices or points raised before him, the Speaker should always bear this in mind that he should act in favour of giving an opportunity to the House to express itself."
ము.1.10

We are requesting the Chair to allow us to express our views. We are not asking anything more than that.

MR. SPEAKER: The matter before the Chair is very clear. The matter expressed from both the sides is very clear.

శ్రీ పి. కేశవ్: జరగవలసిన డ్యామేజ్ తమరు ఛైర్‌లో లేనప్పుడు జరిగిపోయింది. We cannot interpret. అందుకనే మేముఅడిగిందేమంటే మా అభిప్రాయాలను ఎక్స్‌ప్రెస్‌చేసే అవకాశం కూడా ఇవ్వండి. Kindly allow us to express. The Speaker has got extraordinary powers. The Government Chief Whip and Members of the ruling party have made some allegations against the leader of a political party. Kindly permit us. ఒక్క రూల్.74ను పట్టుకుని రెజిమెంటేషన్‌తో మనం పోకుండా ఆ స్ఫూర్తిని అర్థంచేసుకోవాలి. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము. మా బాధను ఎక్స్‌ప్రెస్ అవకాశం కూడా మీరు ఇవ్వాలి.

MR. SPEAKER: Your expression is very clear. If you want to speak more on this, you are entitled. You have already sent me notice and you will be allowed to speak.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, హౌస్‌లో ప్రజాస్వామ్య పార్టీలన్నీ వారి అభిప్రాయాలను వ్యక్తంచేసుకునే స్వేచ్ఛ ఉన్నది. నిన్న, మొన్నటినుండి ప్రొసీడింగ్స్ తీసుకోవటంలేదు. సభను సజావుగా నడుపుకుందామని, రూల్స్ ప్రకారం నడుపుకుందామని నిన్న, మొన్న కూడా అన్ని రాజకీయపక్షాలను అడిగారు. మేము పూర్తిగా సహకరిస్తామని నిన్న కూడా చెప్పాము. మేము ఏవిధంగా ప్రవర్తిస్తున్నామో, మీరు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో ఈనాడు రాష్ట్రంలోని ప్రజానీకం అంతా ఆలోచించుకోవాలి. ముఖ్యమంత్రిగారి కుమారుడి గన్‌మాన్ ఆత్మహత్యా ప్రయత్నం చేసుకున్నారని ఈనాడు అన్ని పేపర్లలో హెడ్‌లైన్స్‌లో వచ్చింది.

(OBJECTIONS FROM THE TREASURY BENCHES)

MR. SPEAKER: How do you justify it?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అందుకనే చెబుతున్నాము. ఈ హౌస్ ప్రొసీడింగ్స్‌గురించే మాట్లాడుతున్నాను. ఎందుకు వచ్చిందో చెబుతున్నాను. మేమందరం ఆశించాము. గవర్నమెంట్ సుమోటోగా ముందుకువచ్చి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి ఏమి జరిగిందో చెబుతారని మేమంతా అనుకున్నాము. ఒకవేళ చెప్పనప్పటికీ మా పార్టీ తరపున జీరో అవర్‌లో ఇష్యూ రెయిజ్‌చేస్తే,

గవర్నమెంట్ ఒక స్టేట్‌మెంట్ ఇస్తే కన్‌ఫ్యూజన్ అంతా పోతుంది కాబట్టి ఏమి ఇస్తారో చూద్దామని అనుకున్నాము. ఈ రోజు జీరో అవర్ కేన్సిల్ చేశారు.

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో స్టేట్‌మెంట్ ఇస్తారా? How can you expect a statement from the Government for zero hour mention? Please confine to the subject.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మేము డిమాండ్ చేయాలని అనుకున్నాము. అంటే మా అభిప్రాయం చెప్పకూడదా? మీరు జీరో అవర్ ఎందుకు కేన్సిల్ చేశారు? మేము పట్టుబడతాం. అధ్యక్షా, ఇది డెమొక్రసి, ఇది ప్రజాస్వామ్యం. మా సెంటిమెంట్స్ మీకు చెప్పటానికి అవకాశం ఉన్నదా, లేదా? ప్రజా సమస్యలు ఇక్కడ రెయిజ్ చేయటానికి అవకాశం ఉన్నదా, లేదా? మేము రెయిజ్ చేసిన తరువాత వారు స్టేట్‌మెంట్ ఇస్తారా, లేదా అనేది వేరే విషయం. మీరు జీరో అవర్ కేన్సిల్ చేశారు.

మిస్టర్ స్పీకర్: ఎందుకు కేన్సిల్ అయినది? You only tell me. మీరే చెప్పండి. ఏ కారణంతో కేన్సిల్ చేశానో మీరే చెప్పండి. You tell me as to why it was cancelled. What was the reason?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మా అభిప్రాయాలు మాకు ఉన్నాయి.

MR. SPEAKER: You have expressed your opinion but I have also to tell the House. జీరో అవర్ మీ ఒక్క పొలిటికల్ పార్టీదే కాదు. హౌస్‌లో అన్ని పొలిటికల్ పార్టీలు ఉంటాయి. దాదాపు 12 గంటలు అవుతోంది. 12 గంటలకు ఎక్కడైనా జీరో అవర్ టేకప్ చేస్తారా? In most of the occasions we have closed it by that time. ఈనాడు రూల్.74, రూల్.304 క్రింద డిస్కషన్స్ ఉన్నాయి. వాటిని టేకప్ చేయాలని చూశాము. This is not the issue now. The issue before the House is Rule-74.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మాకు ఉండే అవకాశాలు ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్, జీరో అవర్‌లు. ఈ సభద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవటానికి మాకు ఉండే అవకాశాలలో ముఖ్యమైనవి ఆ రెండు. మిగిలినదంతా రెగ్యులర్ బిజినెస్ ఉంటుంది. మా సెంటిమెంట్స్ కూడా మీరు రెస్పెక్ట్ చేస్తారని ఆశిస్తున్నాను. ఒక ఆపోజిషన్ లీడర్‌పైన ఈనాడు రూల్.74 క్రింద చర్చ వచ్చింది. మా కుటుంబం రన్‌చేసే కంపెనీపైన చర్చ వచ్చింది. ఇది క్రొత్త కాదు, మీకు తెలియకుండా ఉండే అవకాశం కూడా లేదు. 13 ఏళ్లనుండి కంపెని ఉన్నది. ఇదే హౌస్‌లో వారు ప్రతిసారి కావాలని బురదచల్లే కార్యక్రమం ఎప్పుడు చేయాలన్నా హెరిటేజ్ కంపెనీ పేరు తీసుకుని బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. మీకు తెలుసు. మేము బాధపడిందేమంటే ఇష్యూ మీ నోటీస్‌కు వచ్చిన తరువాత దానిని రూల్.74 క్రింద అడ్మిట్ చేయటం సబబా అని ఆలోచించుకుని ఉంటే ఈ రోజు ఈ సమస్య వచ్చేది కాదు. రూల్.74 క్రింద అడ్మిట్ చేసినప్పుడు రూల్ ప్రకారం కండక్ట్‌చేసి ఉంటే ఒకే సప్లిమెంటరి అడగటానికి వారికి అవకాశం ఉన్నది. స్పీచెస్ ఇవ్వటానికి, రాజకీయంగా మాట్లాడటానికి అవకాశం లేదు. అవన్నీ మీరు ఎలా చేశారు. మీరుగాని, మీకు ముందు ఉన్న స్పీకర్‌గాని ఎలా చేశారు. మాకేమి అనిపిస్తుంది? ఏమీ లేనిదే బురదచల్లే కార్యక్రమం, ఆరోపణలు చేసుకుంటూ పోతుంటే ఎంత బాధ కలుగుతుందో నా పొజిషన్‌లో ఉండి మీరొక్కసారి ఆలోచించండి. దీనికి నా బాధను, తీవ్రమైన నిరసనను వ్యక్తంచేస్తున్నాను. Coming to the subject మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మీరొకసారి దానిని చూడండి, " Given the circumstances there is a likelihood of seepage of effluents into the wells creating contamination for which analysis reports are available with the A.P. Pollution Control Board. However, as per the information available with the A.P. Pollution Control Board, it is not possible to link deaths with this contamination. " అంటే క్లియర్‌గా అవకాశాలు ఉన్నప్పటికీ, మావద్ద ఉన్న ఇన్ఫర్మేషన్ ప్రకారం దీనికి ఏమాత్రం ఇది లేదని మంత్రిగారు సమాధానం ఇచ్చారు. ఈ సమాధానం మీరు చూశారు.

రెండవ విషయం మీరు చూస్తే ముగ్గురు చనిపోయారని చెప్పారు. మునీశ్వరనాయుడు ఆ కంపెనీలో పనిచేసే వ్యక్తే. డాక్టర్స్ సర్టిఫికెట్ ఇచ్చారు. ప్రైవేట్ డాక్టర్స్ కాదు, గవర్నమెంట్ డాక్టర్స్ సర్టిఫికెట్ ఇచ్చారు. ఇతనికి కార్డియాక్ అరెస్ట్ వచ్చిందని చెప్పారు. యాక్యూట్ పల్మనరీ వచ్చిందని, హైపర్‌టెన్షన్ వచ్చిందని చెప్పారు. నాగమ్మకు 82 ఏళ్లు. ఓల్డ్ ఏజ్‌వలన చనిపోయారని, ట్రీట్‌మెంట్ నెగ్లెక్ట్ చేశారని చాలా స్పష్టంగా చెప్పారు. సుప్రతిక అనే ఆమె యాక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్‌వలన చనిపోయారని ఇచ్చారు. రుయా హాస్పటల్స్ డాక్టర్స్ సర్టిఫికెట్స్, పి.హెచ్.సి. సర్టిఫికెట్స్ చాలా స్పష్టంగా ఉన్నాయి. నేను మీకు పంపిస్తున్నాను. మీరు కూడా చూడవచ్చు. 5-7-2005 నాడు పొల్యూషన్‌బోర్డ్‌వారు ఒక లెటర్ పంపించారు. ప్రమోద్‌కుమార్‌రెడ్డిగారు ఒక లెటర్ పంపిస్తూ,

"Sub: Identification of your industry under cleaner production programme for adopting Cleaner production programme, waste minimization practices - Certain Information Called for - Reg.

During the inspection by the Board Officials, it was observed that your industry has adopted some of the equipments, cleaner production methods to reduce water consumption as well as for introduction of waste water management, reduction of pollution loads and energy conservation etc. Therefore, you are requested to submit details in the prescribed format, which is enclosed herewith so as to forward it to the Board Office for the Cleaner Technology Award and appreciation letter for your industry. " 5-7-2005 నాడు ఒక లెటర్ పంపిస్తూ బాగాచేశారని, క్లీనర్ ప్రొడక్షన్ ప్రోగ్రామ్ బాగుందని, ఎఫ్లుయెంట్స్ తగ్గించారని, వేస్ట్ మేనేజ్‌మెంట్ బాగా కంట్రోల్ చేశారని, చాలా బాగుందని, తాము అప్రీసియేషన్ ఇవ్వాలంటూ ఒక లెటర్ పంపించారు. సర్పంచ్ విషయం చెప్పారు. చాలా స్పష్టంగా వారు ఒక లెటర్ పంపిస్తే మేనేజ్‌మెంట్ కూడా వారికి ఒక లెటర్ పంపించటం జరిగింది. అందులో చాలా స్పష్టంగా చెబుతూ, "గ్రామస్తుల అభ్యర్థన మేమెప్పుడూ అలక్ష్యం చేయలేదు. మీరిచ్చిన ప్రతి సలహా మేము మా మేనేజ్‌మెంట్‌వారికి తెలియచేశాము. మీరిచ్చిన విజ్ఞాపనపత్రం కూడా మా మేనేజ్‌మెంట్‌కు తెలియచేశాము. గ్రామస్తులకు సంబంధించి మా సంస్థ ఎప్పటికీ మీకు సహకారం అందిస్తుంది. మీకు ఎప్పుడైనా ఏ డౌట్ ఉన్నప్పటికీ మీరు ఫ్యాక్టరీకి రండి. అన్ని విధాలుగా చూడండి. ఆవిధంగా చూసి మేము ఏమేమి చేస్తున్నామో మీరు వాచ్ చేయండి" అని చాలా స్పష్టంగా పంపించారు.

మూడవ విషయం ఏమంటే సర్పంచ్ మొన్న ఒక లెటర్ ప్రెస్‌కు రిలీజ్‌చేశారు. అక్కడ చనిపోయిన ముగ్గురు దీనివలన చనిపోలేదు, ఆరోగ్యాన్ని నెగ్లెక్ట్ చేయటం జరిగిందని వారి కుటుంబసభ్యులు చెప్పారు. ఆ విషయన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి. ఇది మిల్క్ ఇండస్ట్రీ. This is not a chemical industry. ఈనాడు నెల్లూరులో సుమారు 80,000 లీటర్లు ప్రాసెస్ చేస్తున్నారు. ఆ మిల్క్ ఇండస్ట్రీలో ఈవెన్ పొల్యూషన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కూడా లేదు. హైదరాబాద్‌లో స్టేట్ ఫెడరేషన్ ఫ్యాక్టరి ఉంది. విజయవాడ సెంటర్‌లో మిల్క్ ప్లాంట్ ఉన్నది. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ అదేవిధంగా నల్గొండ, రంగారెడ్డి యూనియన్ల ఫ్యాక్టరీలు ఎక్కడ ఉన్నాయి? అదేవిధంగా విశాఖపట్నం నడిబొడ్డులో మిల్క్ ప్లాంట్ ఉన్నది. గాజువాకనుండి పోతుంటే రోడ్డుపైన మీకు కన్పిస్తుంది.

మ.1.20

అధ్యక్షా, ఈరోజు వారు మాట్లాడుతూ ఆ ఫ్యాక్టరీ వలన కొన్ని వందల గ్రామాలలో పొల్యూషన్ ఉందని అన్నారు. అక్కడ ఫ్యాక్టరీకి ఎలాంటి పొల్యూషన్ లేకపోయినా పొల్యూషన్ ఉందని మాట్లాడుతున్నారు. అక్కడ ఆ ఫ్యాక్టరీలో పొల్యూషన్ రాకపోవడానికి కారణం అక్కడ పొల్యూషన్ లేకుండా ఫ్యాక్టరీ రన్ అవుతుందని అంటే అది బయోడీగ్రేడబుల్ ఇండస్ట్రీ. అంటే . ఆ ప్రొడక్ట్ ఆ మిల్క్ అనేది ఒకసారి వాటర్ భూమిలోకి వెళ్తే ఆటోమ్యాటిక్‌గా పొల్యూషన్ కంట్రోల్ అయ్యే పరిస్థితి ఉంది. అలాంటి పరిస్థితులు అక్కడున్నాయి. కాని..... దీనివల్లనే వచ్చాయని చెప్పడం సమంజసం కాదు. అక్కడ చాలా స్పష్టంగా

పొల్యూషన్‌కంట్రోల్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కూడా మూడు లక్షల యాభై వేలు పెట్టుకున్నారు. ఇప్పటివరకు మూడు లక్షలు కూడా క్రాస్ కాలేదు. మళ్లీ ఎక్స్‌ప్యాన్షన్‌కు పోతున్నారు. రేపు ఏమైనా ఎక్స్‌ప్యాన్షన్ చేస్తే కూడా సరిపోవాలనే ఉద్దేశ్యంతో నే అంత ఎక్కువ పెట్టుకున్నారు. నేను చెప్పినట్లు వాస్తవంగా వారి కుటుంబ సభ్యులు లెటర్స్ ఇచ్చారు. ఆ గ్రామంలో గ్రామపంచాయతీ కూడా ఒక లెటర్ ఇచ్చింది. గ్రామంలో కొంతమంది కలిసి గ్రామ సంరక్షణ కమిటీని పెట్టకొని వారు ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా హాస్పిటల్స్‌లో డాక్టర్స్ కూడా ముగ్గురి విషయంలో వారు ఎందుకు చనిపోయారనే విషయానికి సంబంధించి సర్టిఫికేట్స్ ఇచ్చారు. ఇదే కాకుండా ఈరోజు అక్కడ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏదైతే ఉందో దాని పక్కన ఒక బోర్ ఉంటే, ఆ బోర్ వాటర్ సాంపిల్ తీసుకొని నెస్లే వారు కర్డ్ తయారు చేయడం కోసం ముందుకొస్తే వాళ్లకు అవుట్‌సోర్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వారు అడిగితే గవర్నమెంట్ అఫ్ ఇండియా నుండి పర్మిషన్ కూడా తీసుకునే విధంగా మేము ఆ విధంగా రన్ చేసే పరిస్థితి వచ్చింది. అంటే ట్రీట్‌మెంట్ ప్లాన్ పక్కన ఉండే బోరును ఈరోజు ప్రజలు ఉపయోగించుకునే పద్ధతిలో ఉంటే ఏ విధంగా ఊరంతా ఈ వాటర్ వలన చనిపోయారని మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇందులోరాజకీయం తప్ప ఇంకొకటి కనబడడం లేదు. అదే మాదిరిగా ఈరోజు ఎన్విరాన్‌మెంటల్ అసోసియేషన్ నుండి కూడా ఎగ్జామినేషన్ చేసినట్లుగా సర్టిఫికెట్స్ కూడా ఉన్నాయి. ఈ యొక్క కంటామినేషన్ కాని పొల్యూషన్ కాని ఏ స్టాండర్డ్స్‌లో ఉన్నాయో చాలా క్లియర్‌గా వారు సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఆ విధంగా వారు క్లియర్‌గా మెయింటెయిన్ చేస్తున్నారు. ఆ విధంగా వారు మెయింటెయిన్ చేస్తూ ముందుకుపోతూ ఉంటే........ జిల్లాలో కూడా చాలా స్టేట్‌మెంట్స్ వచ్చాయి. మలిరెడ్డిపల్లిలో ఒకరి మృతి. ఈ విధంగా డయేరియా వచ్చి ఇదే సీజన్‌లో ఒకరు చనిపోయారు. సొరాండ్లవానిపల్లిలో మరొకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇది కాకుండా కురబలకోటలో అతిసార వ్యాధితో ఇద్దరి మహిళల మృతి . అధ్యక్షా, ఈ విధంగా అతిసార వ్యాధితో చనపోతే అవి ఈ ఫ్యాక్టరీ వల్ల వచ్చాయని చెబుతున్నారు. అధ్యక్షా, ఈ సీజన్‌లో ఇలాంటివి జరుగుతాయని వారు ఆలోచించాలి కదా! ఆ విధంగా అతిసారంతో చనిపోతే ఈరోజు చాలా స్పష్టంగా పొల్యూషన్ లెవల్స్ గాని ట్రీట్‌మెంట్ గాని ఆ ఫ్యాక్టరీలో ఎక్కడాలేని విధంగా జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటే ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు. అధ్యక్షా, నేను ఎప్పుడూ కూడా మీకు చెబుతూ ఉండేవాడిని. నా మీద కావాలని ఆరోపణలు చేస్తారు. ఎందుకంటే, నేను ఇప్పుడు అపోజిషన్ లీడర్‌గా ఉన్నాను కాబట్టి మీరు చాలా జాగ్రత్తగా ఉండాలని పదే పదే చెబుతూ ఉండేవాడిని. ఈరోజు ఈ విధంగా మాట్లాడడానికి వారికిఒకటే కారణం ఉంది. ఏవిధంగానైనా నాపైన కక్ష తీర్చుకోవాలని,ఈ విధంగా కక్షతీర్చుకోవాలని అనుకున్నప్పుడు నా నియోజకవర్గంలో పనులు కాకుండా చేయడం, వివిధ పనుల కోసం వచ్చిన గ్రాంట్స్ అన్నీ ఆపివేయడం చేస్తున్నారు. రెండవ ప్రక్కన హెరిటేజ్ కంపెనీ రన్ అవుతుంటే, దానికి రాజకీయాలను జోడించి మాట్లాడుతున్నారు. అక్కడ పొల్యూషన్‌కి సంబంధించి అన్ని ప్రాపర్‌గా సర్టిఫికేట్స్ కూడా ఇచ్చారు. అవన్నీకూడా తేవాలా అధ్యక్షా ఇక్కడికి? ఎన్నిసార్లు ఆ విషయాలు ఇక్కడికి తీసుకొచ్చారు? ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కి సంబంధించిన రిపోర్ట్స్ చూస్తే ఏవైతే ప్రాపర్‌గా చర్యలు తీసుకుంటున్నామో వాటిని గురించి కూడా పట్టించుకోకుండామాట్లాడుతున్నారు. నిన్న హౌస్ కమిటీ రిపోర్టు చూస్తే......ఏవైతే ప్రైవేట్ డెయిరీలుంటే అవి పదివేల లీటర్స్ కంటే ఎక్కువ ప్రొక్యూర్ చేయకూడదనే విధంగా పెట్టే పరిస్థితికి వచ్చారంటే......ఎందుకు చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎంతసేపున్నా చంద్రబాబునాయుడు గారిని పనిష్ చెయ్యాలి, కక్ష తీర్చుకోవాలి అనే ఏకైక ధ్యేయం తప్ప మరొక మాట కనబడడం లేదు. అధ్యక్షా, నేను ఎప్పుడూ కూడా ఎవరి మీదా వ్యక్తిగతంగా పోలేదు. చంద్రగిరి ఎం.ఎల్.ఏ గారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు నేను రూలింగ్‌లో ఉన్నాను. అంటే, మీ ఉద్దేశ్యం ప్రకారం రూలింగ్‌లో ఉన్నవారు అపోజిషన్‌కు పనులు చేయకూడదు. కాని, నేను రూలింగ్‌లో ఉన్నప్పుడు చంద్రగిరి ఎం.ఎల్.ఏ గారికి ఆ రోజు వారు ఒక ఫ్యాక్టరీ పెడుతున్నామంటే జిల్లాలో ఫ్యాక్టరీ రావాలని నేను చాలా స్పష్టంగా గవర్నమెంట్ ల్యాండ్ వీళ్లకి ఇచ్చాను. నేను వెళ్లి ఆ ఫ్యాక్టరీని ఇనాగురేట్ చేసాను. ఎందుకంటే, రాజకీయాలకు ఇండస్ట్రీస్‌కు, రాజకీయాలకు వ్యక్తిగతసమస్యలకు ఏమాత్రం పొంతన ఉండకూడదు. డిఫరెన్స్ రాకూడదు. మనం అలాంటివి చేయాకూడదు, వ్యక్తిగతంగా ఉండకూడదని నేను ఆలోచిస్తుంటే ఈ విధంగా మీ మంత్రి గారే స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత తిరిగి మా మీద బురద చల్లే కార్యక్రమాలు చేస్తున్నారంటే ఎంత దారుణంగా ఉన్నారో మీరే అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, చాలా క్లియర్‌గా ఈరోజు జిల్లాలో పెనుమూరు మండలం మలిరెడ్డి పల్లి గురించి నేను చెప్పాను. చిత్తూరులోని రేణుమాకులపల్లిలో సుబ్బ లక్ష్మి

చనిపోయారు. చౌడేపల్లి మండలం దాసయయ్యగారి పల్లిలో సురేంద్ర చనపోయారు. పెదమాణ్యం మండలం చిన్నయ్యగారి పల్లెలో కుమార నాయుడు చనపోయారు. కురబల కోటలో గంగులమ్మ చనిపోయింది. నిమ్మనపల్లిలో నర్సమ్మ చనిపోయింది. ఈ విధంగా అతిసారవ్యాధి వచ్చి కొంతమంది చనిపోతే అవన్నీమీకు కనబడడం లేదు. నేను అడుగుతున్నాను. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక ప్రాక్టీస్ పెట్టాను. రాష్ట్రంలో బోర్‌వెల్స్ కాని, ఓపెన్‌వెల్స్ కాని ఇంకా ఏవైతే డ్రింకింగ్‌వాటర్ సోర్సెస్ ఉన్నాయో వాటన్నింటినీ ఆరు నెలలకు ఒకసారి సాంపిల్స్ తీసుకొని ఎలాంటి పొల్యూషన్‌లేకుండా వాటిపై చర్యలు తీసుకున్నాము. ఎలాంటి కంటామినేషన్ లేకుండా ఉండే విధంగా చేసాము. ఈరోజు మీరు ఇటువంటిది చేయడం లేదు. నిన్న మొన్న వరకు పొల్యూషన్ ప్లాంట్ చాలా బాగుందని మెచ్చుకొని ఆల్ అఫ్ ఎ సడన్ ముఖ్యమంత్రి గారు ఇక్కడ నుండి ఫోన్లు చేయడం...... అందరినీవెళ్లమనడం .....ఇక్కడ నుండి మనుషులను పంపించడం ......లేనిపోని అవాస్తవాలు పెట్టి ఇలాంటివి చేయడం మంచిది కాదు. అధికారంలో ఉంటాము, పోతాము. ఏదైనా ఇండస్ట్రీ రన్ చేసుకున్నప్పుడు ఏదైనా తప్పు చేస్తే మీరు పనిష్ చేయండి. దానికి బాధ లేదు. ఈ రాష్ట్రంలో మీరు తప్ప ఎవరూ వ్యాపారాలు చేసుకోకూడదు. ఎవరూ బాగుపడకూడదు. ఇలా ఉంటే ఏమాత్రం సబబు కాదని తెలియజేసుకుంటున్నాను. ఇప్పటికైనా సరే మీరు ఏ తప్పైనా ఉంటే చర్య తీసుకోండి. అంతేకాని రాజకీయ కక్షతో మాత్రం మీరు ఏదో చెయ్యాలనుకుంటే అది సమంజసం కాదని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: సార్, నేను ఒక అలిగేషన్ కూడా చెయ్యలేదు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ టాస్క్‌ఫోర్స్ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం ముగ్గురు చనిపోయారనే విషయాన్ని చదివి వినిపించాను తప్ప నేను ఎలాంటి అలిగేషన్ చెయ్యలేదు. ఆంధ్రజ్యోతి పేపర్‌లో హెరిటేజ్ ఫ్యాక్టరీ నుండి నీరు కలుషితం కావడం వల్ల ముగ్గురు చనిపోయారని వచ్చింది. దానిని ఎంక్వయిరీ చేయించమని మంత్రి గారికి పంపించాను సార్. నేను మంత్రి గారిని కోరేదేమిటంటే, ఈ టాస్క్‌ఫోర్స్ ఇచ్చిన రిపోర్ట్ పై ఏమి చర్యలు తీసుకుంటారని అడుగుతున్నాను.

శ్రీమతి జి. అరుణకుమారి: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ చంద్రబాబు నాయుడు గారు నేను ఏదో రాజకీయమైన అలిగేషన్స్ చేస్తున్నాని చెబుతున్నారు. ఇందులో రాజకీయ అలిగేషన్స్ ఏమి లేవు. ఎన్నోసార్లు అక్కడి రైతులు, మహిళలు అందరూ కోరితే నేను అక్కడికి వెళ్లడం జరిగింది. వారి మేనేజ్‌మెంట్ కూడా ఆ రోజు వచ్చి కూర్చున్నారు. ఆ మేనేజ్‌మెంట్‌తోనే నేను మాట్లాడం జరిగింది. అక్కడున్న రైతులు, మహిళలు కూడా కోపోద్రిక్తులై ఎంతో రోషంతో, ఆవేశంతో ఊగిపోతుంటే నేను వారిని సమన్వయపరచడం జరిగింది. అది వాస్తవం అవునో కాదో వారిని, వారి మేనేజ్‌మెంట్‌ని అడిగిన తెలుసుకోమనండి. ఇది రాజకీయ కక్ష ఏమాత్రం కాదు. మా ఫ్యాక్టరీకి ఏదో ల్యాండ్ ఇచ్చామని అన్నారు. అప్పుడు వారి ప్రభుత్వం పరిశ్రమలు పెట్టండి, మేము ఉచితంగా ల్యాండ్ ఇస్తామని విదేశాలకు వెళ్లి కూడా అడిగి వచ్చారు. అలాంటి పరిస్థితులలో మేము ఫ్యాక్టరీ పెట్టుకుంటామంటే మాకు ల్యాండ్ ఇచ్చారు. ఆ ల్యాండ్ లీగల్‌గా ఇచ్చారా, ఇల్లీగల్‌గా ఇచ్చారా? అదేమి ఇల్లీగల్‌గా ఇచ్చింది కాదు కదా? మేము ఫ్యాక్టరీ పెట్టి ఎంతోమందికి ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ చేస్తున్నాము, ఎంతో డబ్బు టాక్స్ రూపంలో గవర్నమెంట్‌కు కడుతున్నాము. నేను ఏదో రాజకీయ కక్షతో మాట్లాడానని గౌరవ సభ్యులు చంద్రబాబు గారు అంటున్నారు. ఇదిగోండి అధ్యక్షా, పేపర్‌లలో వచ్చింది చూడండి. చంద్రబాబు తిట్ల పురాణం ...... గల్లా అరుణకు హెచ్చరిక..... ఇది రాజకీయ కక్ష కాదు. పేపర్‌లలో వచ్చింది. నేను ఏమాత్రం రాజకీయం చెయ్యలేదు. అక్కడ జరిగిన విషయాల గురించి పేపర్లలో వచ్చిన దాన్ని గురించి నేను వినిపించడం జరిగింది. దీనిని రాజకీయం అనుకుంటే నేను ఏమి చెయ్యలేను. అదీకాక అప్పుడు చనిపోయింది ముగ్గురు కాదు, ఇరవై తొమ్మిది మంది అస్వస్థతకు లోనైతే ఆ రోజు వాళ్లకు సెలైన్ బాటిల్స్ ఎక్కించడం జరిగింది, జిల్లాలో ఎవరెవరో చనిపోతే వారందరూ మా ఫ్యాక్టరీ వల్లనే చనిపోతున్నారని ఈ సభలో మేము మాట్లాడుతున్నట్లు అంటున్నారు.కాని, ఆయన వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. ఈరోజు ఆ గ్రామంలోని రైతులు, ప్రజలు తమ జీవితాలను ఫణంగా పెట్టుకొని పనిచేస్తుంటే

ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఆ గ్రామానికి  చిన్న ఉపకారం కూడా చెయ్యలేదు. అలాంటి వారు  మమ్మల్ని గురించి ఈ విధంగా మాట్లాడడం సబబు కాదు.

మ 1.30

ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నపుడు  ఆ గ్రామానికి చిన్న ఉపకారం కూడా చేయలేదు.   కాంగ్రెస్ వాళ్లని అంటున్నారు, తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ లే  అక్కడిపోయి కమిటీ వేసి ఆ గ్రామంలో మాట్లాడమని చెప్పండి, వాస్తవాలు  తెలుస్తాయి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR. SPEAKER: No more on this.  Please take your seats.  Let the Minister reply now.

DR. N. JANARDHAN REDDY: Are you satisfied?

శ్రీ ఎస్. విజయరామరాజు ః  I request Nagam Janardhan reddy garu to please keep quiet.   I want to clarify one thing to the House. మెజర్స్ హెరిటేజ్ ఫుడ్స్ నుంచి కాలుష్యం జరిగిందని మాట్లాడారు.   వాస్తవంగా నాకు ఈరోజు వరకు కూడా, గౌరవ ప్రతిపక్షనాయకులు నారా చంద్రబాబు నాయుడుగారు చెప్పే వరకు కూడా హెరిటేజ్ ఫుడ్ ప్రొడక్ట్స్ సంస్థ వారిదేనన్న విషయం నాకు తెలియదు.   కాని ఒక విషయం సవినయంగా మనవి చేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ ః  మినిష్టర్ ఫర్ ఫారెస్ట్స్ నిజానికి చాలా జాగ్రత్తగా ఫారెస్టులను కాపాడుతున్నట్లు చెప్పారు.  Really, you are taking good care of the forests.   You don't know what is happening around.

శ్రీ ఎస్. విజయరామరాజు ః అధ్యక్షా, నారా చంద్రబాబు నాయుడుగారుగాని, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు కాని వ్వండి,  ఒక ముఖ్యమంత్రిగా ఉండి, బాధ్యత గల పదవిలో వుండి ఏదైనా అభియోగం వచ్చినపుడు దాని మీద స్పందించవలసి వుంటుంది.   ముఖ్యంగా the matter is very serious. ఎందుకంటే అక్కడ ముగ్గురు చనిపోయారు.  ఒకరు షెడ్యూల్డ్ ట్రైబ్సుకు చెందిన వ్యక్తి, ఒకరు షెడ్యూల్డ్ క్యాస్ట్స్ కు చెందిన వారు, మరొకరు  అక్కడ పని చేస్తున్న ఉద్యోగి.   ఆ ముగ్గురు చనిపోయిన తర్వాత మాతాలూకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏదైతే ఉందో దానికి సంబంధించి అక్కడ వుండే ప్రతినిధి 1.12.2005 నాడు అక్కడికి వెళ్లి   they have collected some samples and analysed them. ఎనలైజ్ చేసిన తర్వాత, అక్కడ  ఏదైతే water effluent treatment plant వుందో  అది ట్రీట్‌మెంట్ చేసిన నీటిలో , actually Biological Oxygen Demand - BOD అన్నది  ఒక లీటరు నీటిలో 100 మిల్లీ గ్రాముల కంటె తక్కువగా వుండాలి, అయితే BOD 194 మిల్లీ గ్రాములుంది.  అదే విధంగా  Chemical Oxygen Demand-COD ఒక లీటరు నీటిలో 250 మిల్లీ గ్రాములు ఉండాల్సి వుంటే, అది 404 మిల్లీగ్రాములు ఉన్నట్లు నిర్ధారించారు.    This is the analysis given by the Technical Analyst.  దీని వల్ల ఖచ్చితంగా నీరు కలుషితమైపోయిందని రూఢి అయింది.

SIR P. KISHAV: He is mis-leading the House Sir.

SRI S. VIJAYARAMA RAJU: If I am mis-leading the House, appropriate action may be taken against me. Let him give a notice. హౌస్‌ను మిస్‌లీడ్ చేయవలసిన అవసరం నాకు లేదు. Mr. Payavula Keshav I am very senior to you. కాశిపెంట్ల గ్రామంలో ఉన్న గ్రామస్తులు కలుషితమైన నీటిని తాగడం వల్ల డయోరియా బారిన పడి ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. అనేక మంది రోగాల బారిన పడ్డారు. చనిపోయిన వ్యక్తుల డెడ్ బాడీస్ పోస్ట్‌మార్టమ్‌కు వెళ్లాయి. ఎలా చనిపోయారన్నది పోస్టుమార్టమ్ రిపోర్టులో Doctors will indicate as they are medico legal cases. ఉన్నటువంటి ఫిర్యాదు మేరకు ఒకటవ తారీఖున శాంపిల్స్ కలెక్ట్ చేశాం , డిసెంబరు 8 వ తారీఖున ఇక్కడ వుండే ఎస్.ఇ . గాకుండా విజయవాడలో ఉండే ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్, headed by Task Force, కు పంపించి అతని ద్వారా దర్యాప్తు జరిగింది. వారు ఇచ్చిన రిపోర్టును హైదారాబాదులో ఉన్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు హెడ్ ఆఫీసులో రిసీవ్ చేసుకోవడం జరిగింది. వారు ఇచ్చిన రిపోర్టును బట్టి నీరు కలుషితమైపోయిందని చెప్పారు. The Committee will be meeting on 19.12.2005 headed by Principal Secreary, one NGO, one Professor from JNTU and one Representative from the Commissionerate of Industries. వారు కూర్చుని పొల్యూషన్‌కు సంబంధించి ఏమి యాక్షన్ తీసుకోవాలో నిర్ణయిస్తారు. అక్కడుండే వారి వాద, ప్రతివాదనలు విన్న తర్వాత కమిటీ will certainly take action against the concerned.

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly on Monday:

(1) N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2005; and

(2) The Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Bill, 2005.

The amendments to the Bills will be received upto 10.30 AM on Monday, the 19th December, 2005.

The House is adjourned to meet again at 08.30 AM on Monday, the 19th December, 2005.

(The House then adjourned at 01.37 PM)